RNI No.TELTEL/2005/16755

# ప్రజాబలం

PRAJABALAM Telugu Daily తెలుగు దినపత్రిక

Website: prajabalam.in

Cell: 9292104449 / 9848384973
SRAVANTHI Enterprises
OFFSET PRINTERS

We undertake
Printing of
Daily News Papers

హైదరాబాద్ 16 అక్టోబర్ 2025 గురువారం పేజీలు:12 వెల రూ.2.00 సంపుటి:21 సంచిక:115

# రెవెన్యూలో విప్లవాత్మక సంస్కరణలు

## మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

హైదరాబాద్ :–ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆలోచనలకు అనుగుణంగా రాష్ట్రంలో భూ సమస్యల పరిష్కారం కోసం రెవెన్యూ వ్యవస్థలో విప్లవాత్మకమైన సంస్కరణలను చేపట్టామని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు.

బుధవారం నాడు డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ సచివాలయంలో డిప్యూటీ కలెక్టర్ ల నుంచి స్పెషల్ గ్రేడ్ డిప్యూటీ కలెక్టర్‌లుగా పదోన్నతి పొందిన 13 మంది అధికారులు మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ని కలిసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ తెలంగాణ ప్రజల ఆశలు , ఆకాంక్షలకు అనుగుణంగా తమ ప్రభుత్వం చేపట్టిన సంస్కరణలు క్షేత్రస్థాయిలో పకడ్బందీగా అమలు చేయాలని అప్పుడే ప్రభుత్వ లక్ష్యం నెరవేరుతుందని అన్నారు. సాదాబైనామాల దరఖాస్తుల పరిష్కారానికి భూభారతి చట్టంలో స్పష్టమైన నిబంధనలను రూపొందించడం



జరిగిందని దీనికి అనుగుణంగా సాదాబైనామా దరఖాస్తులను వీలైనంత త్వరితగతిన పరిష్కరించాలని సూచించారు.

గత ప్రభుత్వంలో సాదా బైనామాలకు సంబంధించి దరఖాస్తులను స్వీకరించారుకానీ 2020 ఆర్వోఆర్ చట్టంలో పరిష్కారం చూపించలేదని ఫలితంగా 9.26 లక్షల దరఖాస్తులు పరిష్కారం కాకుండా పోయాయని ఆవేదన వ్యక్తం చేశారు. దీనిపై కొంత మంది హై కోర్టును ఆశ్రయించగా స్టే విధించిందని దీనిపై ఇటీవల కోర్టు స్టేను తొలగించడం జరిగిందన్నారు.

తమ ప్రభుత్వం ఉద్యోగులతో స్నేహపూర్వకంగా ఉంటుందని రెవెన్యూ విభాగంలో వీలైనంతవరకూ అన్ని కేడర్లలో పదోన్నతులు కల్పించడం జరిగిందన్నారు. పదోన్నతులు పొందినవారు ప్రజలతో మమేకమై రెట్టించిన ఉత్సాహంతో పనిచేయాలని సూచించారు.

# ధాన్యం దిగుబడిలో రికార్డు సాధించిన తెలంగాణ మంత్రి ఉత్తమ్



ధాన్యం దిగుబడిలో తెలంగాణ ఆల్ టైం రికార్డ్ సాధించినట్లు రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్.కుమార్ రెడ్డి తెలిపారు. బుధవారం డాక్టర్ బి.ఆర్.అంబెద్కర్ సచివాలయం నుండి వానాకాలం ధాన్యం కొనుగోళ్ల పై వ్యవసాయ శాఖామంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణా రావు, వ్యవసాయ శాఖ కార్యదర్శి రఘునందన్ రావు, పౌర సరఫరఫరాల శాఖా కమిషనర్ స్టీఫెన్ రవీంద్ర తదితరులతో కలిసిజిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ భారతదేశంలోనే ఈ వానాకాలంలో అత్యధికంగా 148.03 లక్షల మెట్రిక్ టన్నుల దిగుబడి వచ్చే అవకాశం ఉందని తెలిపారు. ధాన్యం కొనుగోలులోనూ సరికొత్త రికార్డ్ సాధించిందని,అధిక దిగుబడి, అధిక కొనుగోళ్ల నేపద్యంలో అధికార యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలన్నారు. ధాన్యం కొనుగోలులో గత అనుభవాలను దృష్టిలో పెట్టుకోవాలని ఎలాంటి ఇబ్బందులు రాకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు.క్షేత్ర స్థాయిలో అధికారులు అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. కొనుగోలు కేంద్రాల వద్ద రైతులకు కనీస సౌకార్యాలు కలిపించాలన్నారు.కొనుగోలు చేసిన ధాన్యాన్ని తరలించేందుకు ఏర్పాటు చేసుకున్న రవాణా వసతి పై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. రైతులు ఎక్కడ కుడా నిరీక్షించకుండా చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. మౌలిక సదుపాయాల కల్పన అంశంలో అత్యవసరం అనుకుంటే అదనపు ఖర్చులకు వెనకాడ వద్దని పేర్కొన్నారు. ధాన్యం కొనుగోలు వివరాలను ఎప్పటికప్పుడు సత్వరమే నమోదు చేయాలని తెలిపారు. నమోదు అయిన కొనుగోళ్లకు 48 గంటలలో చెల్లింపులు చేస్తామని అన్నారు. వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరావు మాట్లాడుతూధాన్యం కొనుగోళ్లలో వ మిల్లర్లతో సమన్వయం చేసుకోవాలని సూచించారు.మద్దతు ధరతో పాటు బోనస్ చెల్లింపులకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని తెలిపారు. త్వరితగతిన ధాన్యం కొనుగోళ్లలో తెలంగాణ అగ్రభాగంలో ఉందని స్పష్టం చేశారు.ఇది రైతుపక్ష పాత ప్రభుత్వమని, రైతులకు ఎక్కడ కుడా అసౌకర్యం కలుగ కుండా ఆయా జిల్లాల కలెక్టర్లు, పౌర సరఫరఆ శాఖాధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు.ప్రభుత్వం గతంలో ఎన్నడూ లేని విధంగా ధాన్యం కొనుగోళ్లను వేగవంతం చేశామని తెలిపారు.గడిచిన యాసంగి ధాన్యం కొనుగోళ్లలో అధికారుల సమన్వయంతో



సత్ఫలితలు సాధించామని, అధిక దిగుబడి దృష్ట ఈ వానాకాలం కొనుగోళ్లలోనూ అధికారులు మరింత అప్రమత్తంగా ఉండాలని స్పష్టం చేశారు. ఎటువంటి ఇబ్బందులు వచ్చినా సత్వరం తనను, పౌరసరఫరాల కమిషనర్ ను సంప్రదించాలని అన్నారు. తాము 24 గంటలు అందుబాటులో ఉంటామని రాష్ట్ర ప్రభుత్వం ధాన్యం కొనుగోళ్లను ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. జిల్లా కలెక్టర్లు, పౌర సరఫరాల శాఖాధికారులు క్షేత్ర స్థాయిలో పర్యటిస్తూ కొనుగోలు ప్రక్రియను పర్యవేక్షించాలని తెలిపారు.అన్ని ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో హెల్ప్ లైన్ నెంబర్లు అందుబాటులో ఉంచాలని తెలిపారు రాష్ట్ర సరిహద్దుల్లో చెక్పోస్టులు ఏర్పాటు చేసి పటిష్ట తనిఖీలు నిర్వహించాలని తెలిపారు కొనుగోలు పర్యవేక్షణకు మండల ప్రత్యేక అధికారులకు బాధ్యతలు అప్పగించాలని సూచించారు లక్షల మంది రైతుల జీవన ప్రమాణాలు ముడిపడి ఉన్న అంశం అని కొనుగోలు ప్రకృతిలో ఎలాంటి లోటుపాట్లు రాకుండా సక్రమంగా కొనుగోలు జరిగేలా పర్యవేక్షణ నేను సూచించారు.వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ రెవెన్యూ, పోలీస్, వ్యవసాయ, సహకార, డిఆర్డిఓ మార్కెటింగ్, వ్యవసాయ, తూనికలు కొలతలు శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ధ్యానం కొనుగోలు ప్రక్రియలో రైతులకు ఎలాంటి ఇబ్బంది రాకుండా కొనుగోలు చాలా కీలకమని తెలిపారు. కొనుగోలు కేంద్రాల ప్రారంభించడానికి ప్రజాప్రతినిధులను ఆహ్వానించాలని తెలిపారు. నవంబర్ మొదటివారం నుంచి మన జిల్లాలో కొనుగోలు ప్రారంభమయ్యే అవకాశం ఉన్న దృష్ట్యా ముందస్తుగా కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి సిద్ధంగా ఉండాలన్నారు. అవసరమైన పరికరాలు కొరకు ముందుగానే ఇండెన్ట్ ఇవ్వాలని సూచించారు. రవాణలో సమస్య రాకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని తెలిపారు. అకాల వర్షాలకు నీళ్లు నిలిచే ప్రాంతాలలోధాన్యం కొనుగోలు కేంద్రంలో ఏర్పాటు చేయరాదని, అకాల వర్షాలకు రైతులు ఇబ్బంది పడే అవకాశం ఉందని ఆయన తెలిపారు. కొనుగోలు కేంద్రాలు ఏర్పాటుకు సంబంధించి అందజేసిన చెక్కు లిస్టు ప్రకారం నివేదికలు అందజేయాలని స్పష్టం చేశారు. క్రాప్ బుకింగ్ చేయాలని క్రాప్ బుకింగ్ చేయని పంటలకు వ్యవసాయ అధికారులు ధ్రువీకరణ ఇవ్వాలని తెలిపారు. గత సంవత్సరం అకాల వర్షాలు వల్ల ఇబ్బందులు పడిన ప్రాంతాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలను మార్చాలని ఆయన సూచించారు. రైతులు నాణ్యత ప్రమాణాలు పాటించేలా వ్యవసాయ అధికారులు అవగాహన కల్పించాలని ఆయన సూచించారు. ఈ సమావేశంలో ఎస్పీ కిరణ్ ఖరే, అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ నవీన్ రెడ్డి, పౌరసరఫరాల అధికారి కిరణ్ కుమార్, డిఎం రాములు, డిసిఓ వాల్య నాయక్, వ్యవసాయ అధికారి బాబురావు, డిఆర్డిఓ బాలకృష్ణ, తూనికలు కొలతలు శాఖ అధికారి శ్రీలత, రవాణా శాఖ అధికారి సంధాని తదితరులు పాల్గొన్నారు.

# జూబ్లీహిల్స్ లో మా గెలుపు ను ఎవరూ ఆపలేరు.



నాంపల్లి గాంధీభవన్ ప్రజాబలం ప్రతినిధి:గాంధీ భవన్ లో మంత్రులతో ముఖాముఖీ కార్యక్రమం
కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర భారీ పరిశ్రమలు, ఐటి శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు
ప్రజా వినతులు స్వీకరించి పరిష్కారం కోసం ఆయా శాఖల అధికారులతో మాట్లాడిన మంత్రి
టీపీసీసీ అధ్యక్షులు ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ సూచన మేరకు ప్రతి బుధవారం మంత్రులతో ముఖాముఖీ కార్యక్రమం
మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ
బీజేపీ రాష్ట్ర ప్రభుత్వాలు ఓట్ చోరి చేస్తున్నాయి..
కర్ణాటక లో జరిగిన ఓట్ చోరి పై రాహుల్ గాంధీ ఆధారాలు చూపారు.
పులి ని చూసి నక్క వాత పెట్టుకున్నట్లు ఉంది కేటీఆర్ తీరు.
అసెంబ్లీ ఎన్నికల కు ముందు అధికారంలో ఉంది బిఆర్ఎస్..
ఓటర్ లిస్ట్ లో తప్పిదాలు జరిగింది బిఆర్ఎస్ హాయాం లో ఓట్ చోరి చేసి గెలిచామని కేటీఆర్ చెప్తున్నారు.
నవీన్ యాదవ్ బస్తీ వాసులకు అందుబాటులో ఉంటాడు.
జూబ్లీహిల్స్ లో మా గెలుపు ను ఎవరూ ఆపలేరు.ఓటమిని గ్రహించి... ఒక కారణం ను బిఆర్ఎస్ వెతుకుతుంది.

# జూబ్లీహిల్స్ బిజెపి అభ్యర్థిగా లంక దీపక్ రెడ్డి



హైదరాబాద్ అక్టోబర్ 15 ప్రజాబలం ప్రతినిధి జూబ్లీహిల్స్ బిజెపి అభ్యర్థిగా లంక దీపక్ రెడ్డి పేరు ఖరారు అయింది. జూబ్లీహిల్స్ ఉపఎన్నికకు అభ్యర్థిని బిజెపి ప్రకటించింది. లంకల దీపక్ రెడ్డి పేరును అధిష్టానం ఖరారు చేసింది. ఈ మేరకు పార్టీ వర్గాలు వెల్లడించాయి. 2023 లోనూ జూబ్లీహిల్స్ బిజెపి అభ్యర్థిగా లంకల దీపక్ రెడ్డి పోటీ చేశారు. అనారోగ్య కారణాలతో ఈ ఏడాది జూన్ లో బిఆర్ ఎస్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ కన్నుమూశారు. ప్రస్తుతం హైదరాబాద్ సెంట్రల్ జిల్లా అధ్యక్షుడిగా దీపక్ రెడ్డి ఉన్నారు.

# జర్నలిస్టుల సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యత

## త్వరలో అక్రిడిటేషన్ పాలసీ

## మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

హైదరాబాద్ ప్రజాబలం ప్రతినిధి :– ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం జర్నలిస్టుల సంక్షేమం కోసం నిరంతరం పనిచేస్తుందని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. పాత్రికేయుల కోసం ప్రభుత్వం అమలు చేసే సంక్షేమ కార్యక్రమాలు అర్హులైన జర్నలిస్టులకు అందేలా విధి విధానాలను రూపొందిస్తున్నామని తెలిపారు. బుధవారం నాడు డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ సచివాలయంలో మీడియా అకాడమీ ఛైర్మన్ కె.శ్రీనివాసరెడ్డి, సమాచార పౌరసంబంధాల శాఖ కమీషనర్ సిహెచ్. ప్రియాంక, సిపిఆర్వో మల్సూర్ తో కలిసి అక్రిడిటేషన్ పాలసీపై సుదీర్ఘంగా చర్చించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ అర్హులైన జర్నలిస్టుల గౌరవాన్ని కాపాడేవిధంగా శాస్త్రీయ పద్ధతిలో అక్రిడిటేషన్ పాలసీ ఉండాలని అధికారులను



ఆదేశించారు.వీలైనంత త్వరగా అక్రిడిటేషన్ కార్డులను జారీ చేయడానికి ఈనెల చివరినాటికి పాలసీ విధివిధానాలను కొలిక్కితీసుకురావాలని ఆదేశించారు.

# ప్రజాబలం

## 16 అక్టోబర్ 2025 గురువారం

## ఆరెస్సెస్ చుట్టూ కర్ణాటక రాజకీయాలు

ఒకవైపు ప్రియాంక్ ఖర్గే.. ఇంకోవైపు యతీంద్ర సిద్ధరామయ్య.. ఇద్దరు కాంగ్రెస్ యువ నేతలు ఆల్ ఆఫ్ సడెన్ గా ఆరెస్సెస్ పై విరుచుకుపడడం కర్ణాటక రాజకీయాల్లో హాట్ టాపిక్ అయింది. ఒకరు ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే కొడుకు. ప్రస్తుతం కర్ణాటక ప్రభుత్వంలో మంత్రి. మరొకరు కర్ణాటక సీఎం సిద్ధరామయ్య కొడుకు. ఎమ్మెల్సీగా ఉన్నారు. ఒకరు ఆరెస్సెస్ ను బ్యాన్ చేయాలి.. పబ్లిక్ ఈవెంట్లకు ఎలాంటి పర్మిషన్లు ఇవ్వొద్దంటే.. మరొకరు.. ఆరెస్సెస్, తాలిబాన్ మైండ్ సెట్ ఒకటే అని, హిందూయిజాన్నే మొత్తం తీసుకురావాలనుకుంటోందన్నారు. దీంతో ఒక్కసారిగా అలజడి పెరిగింది. ఉన్నట్లుండి ఈ ఇద్దరూ ఆరెస్సెస్ ను టార్గెట్ చేసుకోవడం వెనుక ఏం జరుగుతోందన్నది కీ ఫ్యాక్టర్ గా మారింది. అసలు కర్ణాటకలో ఆరెస్సెస్ ఉండొద్దు.. ఆ పదమే వినిపించొద్దు.. యూత్ మైండ్ సెట్ పాడు చేస్తున్నారు.. రాజ్యాంగ వ్యతిరేక పనులు చేస్తున్నారంటూ ప్రియాంక్ ఖర్గే కౌంటర్ ఇచ్చారు. సంఘ్ పై విమర్శల వరకు అయితే వివాదం ఉండేది కాదు. ప్రభుత్వ స్థలాల్లో రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ కార్యకలాపాలను నిషేధించాలని కోరుతూ కర్ణాటక ఐటీ మంత్రి ప్రియాంక్ ఖర్గే సీఎం సిద్ధరామయ్యకు లేఖ రాసిన తర్వాత కర్ణాటకలో రాజకీయ వివాదం చెలరేగింది. కర్ణాటక కాంగ్రెస్ లో సంఘ్ వ్యతిరేక రాగాలు. లేఖలో ఏముందంటే.. ప్రభుత్వ పాఠశాలలు, ఆట స్థలాలు దేవాలయాలలో సంఘ్ శాఖలు, సమావేశాలను నిర్వహించడం ద్వారా పిల్లలు, యువతలో విభజన ఆలోచనలను ఆర్ఎస్ఎస్ వ్యాపింపజేస్తోందని ఆరోపించారు. అలాంటి కార్యక్రమాలు రాజ్యాంగ విరుద్ధమని, జాతీయ ఐక్యతా స్ఫూర్తికి వ్యతిరేకమన్నారు. వాటిని పూర్తిగా బ్యాన్ చేయాలని స్వరం పెంచుతున్నారు. పోలీసుల అనుమతి లేకుండా జరిగే సంఘ్ శాఖల్లో దండ ఉపయోగిస్తారని, కర్రసాములు ఉంటాయని, పిల్లలు, యువతపై చెడు ప్రభావాన్ని చూపుతాయన్నారు ప్రియాంక్ ఖర్గే. అందుకే ప్రభుత్వ గ్రౌండ్లలో, బైఠక్ అనో, సాంఘిక్ అనో ఏ సమావేశం పెట్టినా ఆర్ఎస్ఎస్ కార్యకలాపాలను నిషేధించాలన్నారు. ఆ దిశగానే కర్ణాటకలో కథ ముందుకెళ్లింది. సర్కార్ కూడా సంఘ్ కార్యకలాపాలపై అడుగు ముందుకేస్తోంది. కర్ణాటక కాంగ్రెస్ నేతల్లో సంఘ్ వ్యతిరేక స్వరాలు. ప్రియాంక్ ఖర్గే అక్కడితో ఆగలేదు. ఆర్ఎస్ఎస్ ప్రతిపాదించిన ఫండమెంటలిస్టిక్ భావజాలం కారణంగా భారత ప్రధాన న్యాయమూర్తి బిఆర్ గవాయ్ పై షూ విసిరే వాతావరణం ఏర్పడిందన్నారు. రాజ్యాంగం ఆదర్శాలను ? ఐక్యత, సమానత్వం సమగ్రతను ? నిలబెట్టే లక్ష్యంతో పని చేసుకువెళ్దామని, అలాంటి ప్రయత్నాలను నిరోధించే లక్ష్యంతో పని చేసే వ్యక్తులను సంస్థలను అడ్డుకోవాలన్న స్వరాలు కర్ణాటక కాంగ్రెస్ లో పెరుగుతున్నాయి. అయితే కర్ణాటకలో ఆర్ఎస్ఎస్ కార్యక్రమాలను ప్రైవేట్‌గా నిర్వహించుకోవచ్చని, ప్రభుత్వ సంబంధిత స్థలాలు, బహిరంగ ప్రదేశాల్లో మాత్రం అనుమతించొద్దంటున్నారు. సంఘ్ ను తాలిబాన్లతో పోల్చిన యతీంద్ర. అటు మల్లికార్జున ఖర్గే కుమారుడు అలా లేఖ రాయగానే.. ఇలా కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య కుమారుడు, కాంగ్రెస్ నాయకుడు యతీంద్ర సిద్ధరామయ్య రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్‌ను తాలిబన్లతో పోల్చడం పెను దుమారానికి కారణమైంది. తాలిబన్ విదేశాంగ మంత్రి అమీర్ ఖాన్ ముత్తాకి భారత పర్యటన సందర్భంగా యతీంద్ర ఈ కామెంట్ చేయడం చర్చనీయాంశంగా మారింది. మరో కాంగ్రెస్ నాయకుడు బికె హరిప్రసాద్ కూడా ఆర్ఎస్ఎస్ కార్యకలాపాలపై ఆంక్షలు విధించాలని డిమాండ్ చేశారు. సో కర్ణాటక కాంగ్రెస్ లో ఇప్పుడు ఆరెస్సెస్ వ్యతిరేక స్లోగన్స్ పెరుగుతున్నాయి. కోరస్ పెరుగుతోంది. ఉన్నట్లుండి ఎందుకిలా? సంఘ్ గురించి ఏం తెలుసు అని బీజేపీ కౌంటర్. సంఘ్ పై కాంగ్రెస్ నేతలు ఇంతలా ఫైర్ అవుతుంటే.. బీజేపీ ఊరుకుంటుందా.. గట్టిగానే కౌంటర్లు ఇస్తోంది. ఆర్ఎస్ఎస్ నేపథ్యం, ఆ సంస్థ నిర్వహిస్తున్న కార్యకలాపాలు తెలియని వారు మాత్రమే ఇలాంటి కామెంట్లు చేస్తారని కర్ణాటక బిజెపి అధ్యక్షుడు బి.వై. విజయేంద్ర కౌంటర్ ఇచ్చారు. బాధ్యతాయుతమైన పదవిలో ఉన్న ప్రియాంక్ ఖర్గే రాసిన లేఖ ఆయన మూర్ఖత్వాన్ని ప్రదర్శిస్తుందన్నారు. కాంగ్రెస్ రెండు మూడు సార్లు ఆర్ఎస్ఎస్‌ను నిషేధించిందని, కానీ తర్వాత ఆ నిషేధాలను ఉపసంహరించుకుందని విజయేంద్ర అన్నారు. మరి తప్పు లేకపోతే బ్యాన్ ఎందుకు ఎత్తేస్తారని క్వశ్చన్ చేశారు. ఆరెస్సెస్ వ్యతిరేక కామెంట్లు అన్నీ పదవులు కాపాడుకునేందుకు, గాంధీ కుటుంబాన్ని సంతృప్తి పరచడమే లక్ష్యంగా ఉన్నాయంటోంది బీజేపీ. సంఘ్ సేవను ఖర్గే అభినందించారన్న కర్ణాటక బీజేపీ. ఈ డైలాగ్ వార్ సందర్భంగా కర్ణాటక బిజెపి మల్లికార్జున ఖర్గేకు సంబంధించి ఓ ఫోటో షేర్ చేసింది. ఈ ఫోటో 2002 నాటిది. ఇందులో మల్లికార్జున ఖర్గే ఉన్నారు. బెంగళూరులోని నాగవారాలో జరిగిన ఆర్ఎస్ఎస్ కార్యక్రమానికి మల్లికార్జున్ ఖర్గే హాజరైన ఈ పాత ఫోటోను షేర్ చేసింది బీజేపీ. 2002లో కర్ణాటక హోం మంత్రిగా ఉన్నప్పుడు వెళ్లిన సీన్ ను ఎగ్జాంపుల్ గా చూపింది. మీ నాన్న స్వయంగా క్యాంప్ ను సందర్శించి, సామాజిక సేవా కార్యకలాపాలను అభినందించి, పూర్తి సహకారాన్ని అందిస్తే.. ఇవాళ మీరు కాంగ్రెస్ హైకమాండ్‌ను ఆకర్షించేందుకు షో చేస్తున్నారా అని ప్రియాంక్ ఖర్గేను ఉద్దేశించి కామెంట్ పెట్టింది. ప్రజలను హెచ్చరించడానికే తన తండ్రి వెళ్లాడన్న ప్రియాంక్. అయితే ఈ పోస్ట్ పై ప్రియాంక్ ఖర్గే రియాక్ట్ అయ్యారు. బిజెపి వాదన తప్పుడు ప్రచారం అని కొట్టిపారేశారు. శాంతిభద్రతలకు భంగం కలిగించకుండా ప్రజలను హెచ్చరించడానికే తన తండ్రి అప్పటి పోలీస్ కమిషనర్ సాంగ్లియానాతో కలిసి ఆరెస్సెస్ క్యాంప్ సైట్ దగ్గరికి వెళ్లారని పోస్ట్ పెట్టారు. దేశ చట్టానికి కట్టుబడి ఉండాలి లేదా పరిణామాలను ఎదుర్కోవడానికి సిద్ధంగా ఉండాలి అని మల్లికార్జున్ ఖర్గే స్పష్టం చేశారన్న మాటల్ని గుర్తు చేశారు. సో మొత్తంగా కర్ణాటకలో ఇప్పుడు ఆరెస్సెస్ కేంద్రంగా సరికొత్త పొలిటికల్ గేమ్ సడెన్ గా కనిపించడం ఆసక్తికరంగా మారింది. అటు ఖర్గే కుమారుడు, ఇటు సిద్ధరామయ్య కుమారులిద్దరూ సంఘ్ కు వ్యతిరేకంగా ఒకేసారి రాగం ఎత్తుకోవడంతో తెరవెనుక ఏం జరిగి ఉంటుందా అన్న చర్చ జరుగుతోంది

# మావోయిస్టు అగ్రనేత మల్లోజుల వేణుగోపాల్ లొంగుబాటుతో పెద్దపల్లి లో హర్షం

**మహారాష్ట్ర సీఎం ఫడ్నవీస్ ఎదుట మల్లోజుల తోపాటు 60 మంది లొంగుబాటు**
**నాలుగు దశాబ్దాల ఉద్యమాన్ని వీడి జనజీవన స్రవంతి లోకి వచ్చిన మల్లోజుల**
**ఏకే-47 ఆయుధం సీఎం కి ఇచ్చి రాజ్యాంగం బుక్కును అందుకున్న మల్లోజుల**
**మల్లోజులపై వందకు పైగా కేసులు, 6 కోట్ల రివార్డు**
**1980 నుంచి పీపుల్స్ వార్ సాయుధ పోరాటంతో అజ్ఞాతంలోకి వెళ్లిన మల్లోజుల**
**2011లో సోదరుడు మల్లోజుల కోటేశ్వర్ రావు ఎన్ కౌంటర్**

పెద్దపల్లి మావోయిస్టు అగ్రనేత పెద్దపల్లికి చెందిన మల్లోజుల వేణుగోపాల్ రావు అలియాస్ సోను అలియాస్ అభయ్ మహారాష్ట్ర సీఎం ఫడ్నవీస్ ఎదుట లొంగిపోయారు. ఆయనపై వందకు పైగా కేసులు ఆరు కోట్ల రివార్డు ఉంది. 60 మంది అనుచరులతో కలిసి మల్లోజుల వేణుగోపాల్ గడ్చిరోలిలో సీఎం కు ఆయుధాలు అప్పగించి లొంగిపోవడంతో సర్వత్రా హర్షం వ్యక్తం అవుతుంది. ఎన్నో ఏళ్లుగా ఎదురు చూస్తున్న కల నెరవేరిందని పెద్దపల్లిలో కుటుంబ సభ్యులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. మల్లోజుల వేణుగోపాల్ భార్య గడ్చిరోలి దళ సభ్యురాలు తారక్క 2024 డిసెంబర్ 31న లొంగిపోయారు. భార్య భర్తలు ఇద్దరు అజ్ఞాతం వీడి జనజీవన స్రవంతిలో కలువడడంతో మల్లోజుల కుటుంబ సభ్యుల్లో ఆనందం నెలకొంది. మావోయిస్టు ఉద్యమంలో వేణుగోపాలరావు సోదరుడు మల్లోజుల కోటేశ్వరరావు 2011లో ఎన్ కౌంటర్ లో ప్రాణాలు కోల్పోయారు. అజ్ఞాతంలో ఉన్న వేణుగోపాల్ బయటకు రావాలని తల్లి పలుమార్లు మీడియా ద్వారా కోరింది. కానీ నమ్మిన సిద్ధాంతాన్ని వేణుగోపాల్ వీడలేదు. ప్రస్తుతం వేణుగోపాల్ వస్తుండడంతో కాలం చేసిన తల్లిదండ్రుల ఆత్మశాంతికి శాంతి చేకూరుతుందని వేణుగోపాల్ అన్న కుమారుడు తెలిపారు. చివరకు పార్టీలో నెలకొన్న విభేదాలతో అజ్ఞాతం వీడి ఆయుధాలు వదిలి జనజీవన స్రవంతిలోకి రావడంతో కుటుంబ సభ్యులు సంతోషంతో స్వాగతం పలుకుతున్నారు..

# జాతీయ స్థాయిలో ఓబీసీ సంక్షేమ శాఖ ఉండాలని కోరిన ఏకైక తొలి నాయకుడు కేసీఆర్

**ఇండియా, ఎన్డీఏ రెండు కూటములు కలిస్తే బీసీ రిజర్వేషన్ బిల్లు వెంటనే చట్టంగా మారుతుంది.**
**18వ తేదీన బీసీ సంఘాలు నిర్వహించే బంద్‌కు మా పార్టీ మద్దతు ఇస్తుంది.**

**ఈనెల 18వ తేదీన బీసీ సంఘాలు జరపనున్న బందుకు మద్దతు కోరుతూ భారత రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ గారిని కలిసిన బీసీ సంఘాల నేతలు మరియు రాజ్యసభ సభ్యులు ఆర్ కృష్ణయ్య, ఈ సమావేశంలో బీసీ సంఘాల ప్రతినిధులతో పాటు పార్టీ సీనియర్ నేతలు పాల్గొన్నారు**



హైదరాబాద్ ప్రజాబలం ప్రతినిధి ఈ సమావేశంలో కేటీఆర్ మాట్లాడుతూ జాతీయ స్థాయిలో ఓబీసీ సంక్షేమ శాఖ ఉండాలని కోరిన ఏకైక తొలి నాయకుడు కేసీఆర్ బీసీ రిజర్వేషన్ల పైన మా పార్టీ విధానాన్ని చాలా స్పష్టంగా మా పార్టీ చెప్పింది. గతంలో శాసనసభలో రెండుసార్లు రిజర్వేషన్ల కోసం తీర్మానం చేసి పంపించింది. కానీ కాంగ్రెస్ పార్టీ లెక్క ప్రచారం చేసుకోలేదు. కామారెడ్డి డిక్లరేషన్‌లో భాగంగా రిజర్వేషన్లు పెడతామని శాసనసభలో చెప్పినప్పుడు మేము ఆ పార్టీ తరఫున మద్దతు ఇచ్చాము. బీసీ రిజర్వేషన్లకు సంబంధించిన అంశంలో కాంగ్రెస్ పార్టీ వ్యవహరిస్తున్న తీరు మంచిది కాదు. కాంగ్రెస్ పార్టీ బీసీ రిజర్వేషన్ల పైన ఐదు రకాలుగా మాట్లాడుతోంది. రాజ్యాంగ సవరణ ద్వారా, పార్టీ తరఫున రిజర్వేషన్లు ఇస్తామని, ఆర్డినెన్స్ ద్వారా, బిల్లు ద్వారా, మరోసారి రాహుల్ గాంధీ ప్రధానమంత్రి అయిన తర్వాతనే బీసీ రిజర్వేషన్లు వస్తాయని చెప్పారు. ఇన్ని రకాలుగా మాటలు మార్చిన కాంగ్రెస్ పార్టీ చిత్తశుద్ధిని మేము తప్పకుండా ప్రశ్నిస్తూనే ఉంటాము. బీసీ రిజర్వేషన్లకు మా పార్టీ సంపూర్ణంగా మద్దతు ఇచ్చింది. తప్పులు చేసిన కాంగ్రెస్ పార్టీని కచ్చితంగా మా పార్టీ తరఫున నిలదీస్తూనే ఉంటాము. బీసీ రిజర్వేషన్ల విషయంలో బీసీ సంఘాల ప్రతి ప్రయత్నాన్ని మా పార్టీ తరఫున సపోర్ట్ చేస్తాము. బీసీ రిజర్వేషన్ల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉన్నన్ని రోజులు, ఆయన నాయకత్వంలో రానే రావు. కాంగ్రెస్ పార్టీ మెడలు వంచి బలహీన వర్గాలకు ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చేదాకా నిలదీస్తూనే ఉంటాము. బీసీ డిక్లరేషన్లు ఇస్తామని చెప్పిన లక్ష కోట్ల బడ్జెట్ నుంచి మొదలుకొని బీసీ సబ్‌ప్లాన్ వంటి హామీలపైన నిలదీస్తూనే ఉంటాము. కాంగ్రెస్ తెచ్చిన 42% రిజర్వేషన్ కేవలం స్థానిక సంస్థల కోసం తీసుకువచ్చారు కానీ, విద్య, ఉపాధికి సంబంధించిన రిజర్వేషన్ల వాటా మిగిలిన అన్ని రంగాల్లో రావాల్సిన అవసరం ఉన్నది. కాంట్రాక్టులనుంచి మొదలుకొని అన్నింటికి సంబంధించిన వాటిలో 42% వాటా రావాలి అని బీసీ సమాజం డిమాండ్ చేయాలి. కాంగ్రెస్ పార్టీ చేతిలో ఉన్నటువంటి కార్యక్రమాల అమలుపైన మనం నిలదీయాల్సిన అవసరం ఉన్నది. బీసీ సంఘాలకు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలన్నిటి పైన నిలదీయాలని విజ్ఞప్తి చేస్తున్నాను. విద్య, ఉపాధి వంటి 42 శాతం రిజర్వేషన్ అన్ని రంగాల్లో గనక ఇస్తే లక్షల మంది బీసీ బిడ్డలకు లాభం జరుగుతుంది. బీసీ రిజర్వేషన్ల అంశంలో చిత్తశుద్ధి లేని శివపూజలాంటిది. రేవంత్ రెడ్డికి బీసీల అంశంలో ఎలాంటి చిత్తశుద్ధి లేదు. రాహుల్ గాంధీ, మోదీ ఇద్దరూ కలిసి ఒక్క మాట అంటే ఒక్క నిమిషంలో బీసీ రిజర్వేషన్ల అంశం తేలిపోతుంది. ఇండియా, ఎన్డీఏ రెండు కూటములు కలిస్తే బీసీ రిజర్వేషన్ బిల్లు వెంటనే చట్టంగా మారుతుంది. పార్లమెంటులో బిల్లు పెడితే కచ్చితంగా అనుకూలంగా పాస్ అవుతుంది. బీజేపీ నేతలు బీసీ రిజర్వేషన్లకు సంబంధించి ప్రధానమంత్రి నరేంద్ర మోదీ దగ్గరికి తీసుకెళ్తే మేము వచ్చి మద్దతు ప్రకటిస్తాము. ప్రధానమంత్రి స్వయంగా ఓబీసీ కాబట్టి, ఆయనకి బీసీ రిజర్వేషన్ల పైన చిత్తశుద్ధి ఉంటే మంచిది. పార్లమెంటులో బిల్లు పెడితే కచ్చితంగా మా నలుగురు రాజ్యసభ ఎంపీలు ఓటు వేసేది మొదట బీఆర్ఎస్ పార్టీయే. తెలంగాణ ఉద్యమం మాదిరే, సమస్యను ఢిల్లీ దాకా తీసుకువెళ్లి తెలంగాణ సాధించుకున్నట్లుగానే బీసీ రిజర్వేషన్లను సాధించుకుందాం. 18వ తేదీన బీసీ సంఘాలు నిర్వహించే బంద్‌కు మా పార్టీ మద్దతు ఇస్తుంది.

## 'ఇదేమి రాజ్యం.. ఇదేమి రాజ్యం.. కిషన్ రెడ్డి రాజ్యం.. కిషన్ రెడ్డి రాజ్యం. బీసీ సమాజాన్ని మోసం చేస్తున్నారు.. కిషన్ రెడ్డిపై రాజాసింగ్ ఘాటు వ్యాఖ్యలు



హైదరాబాద్ అక్టోబర్ 15 ప్రజాబలం ప్రతినిధి తాజాగా మరోసారి కేంద్రమంత్రి కిషన్ రెడ్డిపై ఎమ్మెల్యే రాజాసింగ్ వివాదస్పద వ్యాఖ్యలు చేశారు. 'ఇదేమి రాజ్యం.. ఇదేమి రాజ్యం.. కిషన్ రెడ్డి రాజ్యం.. కిషన్ రెడ్డి రాజ్యం. తెలంగాణలో ఎన్నికలు జరిగినప్పుడల్లా లేదా ప్రముఖ నాయకుడు వచ్చినప్పుడల్లా, భవిష్యత్తులో ఒక బీసీ తెలంగాణకు ముఖ్యమంత్రి అవుతారని అందరూ అంటారు. తెలంగాణలో ప్రతి ఎన్నికలో ఎన్నికలు గాని ఏ పెద్ద ఎన్నిక గాని వస్తే బీసీలనే మర్చిపోతారు.' అని రాజాసింగ్ ఆరోపించారు.'బీసీలు మన తెలంగాణ భారతీయ జనతా పార్టీ లోపల ఎక్కడున్నారో కొద్ది చెప్తారా కిషన్ రెడ్డి. నేను ఇంతకు ముందు ఎప్పుడూ ఎస్సీలు, బీసీలు, ఎస్టీలు లేదా ఓబీసీల గురించి మాట్లాడలేదు. నేను హిందూత్వం గురించి మాత్రమే మాట్లాడుతాను. కానీ నేను ఈరోజు దాని గురించి మాట్లాడటానికి కారణం మీరు ప్రతి ఎన్నికల్లో బీసీ కార్డును ప్లే చేసి, బీసీ సమాజానికి మీరు మోసం చేస్తారు. అందుకే నేను ఈరోజు చెప్పాల్సి వచ్చింది.' అని కేంద్రమంత్రి కిషన్ రెడ్డిపై రాజాసింగ్ మరోసారి తన మాటల తూటాలను వదిలారు.అయితే తాజాగా నిన్న(మంగళవారం) కూడా కేంద్రమంత్రి కిషన్ రెడ్డిపై ఎమ్మెల్యే రాజాసింగ్ ఆరోపణలు చేశారు. 'కేంద్ర మంత్రి కిషన్ రెడ్డిజీ.. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో మీరు ఎన్ని ఓట్ల తేడాతో ఓడిపోతారు? జూబ్లీ హిల్స్ ప్రజలు మిమ్మల్ని అడుగుతున్నారు. బీఆర్ఎసను గెలిపిస్తారా? కాంగ్రెస్‌ను గెలిపిస్తారా..? అని సోషల్ మీడియాలో మిమ్మల్ని జనాలు అడుగుతున్నారు. జూబ్లీహిల్స్ అసెంబ్లీ సెగ్మెంట్ సికింద్రాబాద్ పార్లమెంట్ పరిధిలోకి వస్తుంది. మీ గౌరవం ప్రమాదంలో ఉందా ?' అని రాజాసింగ్ వ్యాఖ్యలు చేశారు.

## రాహుల్ గాంధీ భారత్ జోడో యాత్రతో కాంగ్రెస్ కు పూర్వవైభవం

## తమిళనాడు మాజీ ఎంపీ జయ కుమార్, పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణా రావు

పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని ఆర్.కే గార్డెన్స్ లో ఏఐసిసి పరిశీలకులు తమిళనాడు మాజీ ఎంపి డా. జయ కుమార్ తో కలిసి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణా రావు మీడియా సమావేశం నిర్వహించారు. ముందుగా పెద్దపల్లి ఆర్ అ బి గెస్ట్ హౌస్ లో ఏ.ఐ.సి.సి పరిశీలకులు డా. జయ కుమార్ ను మర్యాద పూర్వకంగా కలిసిన ఎమ్మెల్యే ఆయనను సత్కరించారు. ఈ సందర్భంగా ఏఐసీసీ పరిశీలకులు మాట్లాడుతూ ఏఐసీసీ నిర్ణయం హర్షించదగ్గదని, రాబోయే భవిష్యత్తు కాలంలో సమర్థ వంతమైన నాయకుని ఎన్నుకోగలుగుతామని చెప్పారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను కిందిస్థాయి నుంచి వివరించి పార్టీ బలోపేతానికి కృషి చేయాలన్నారు. తెలంగాణ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, పిసిసి కమిటీ అధ్యక్షుడు మహేష్ కుమార్ నాయకత్వంతో అమలవు తున్న పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లాలని సూచించారు. పెద్దపల్లి జిల్లాలోని పెద్దపల్లి, రామగుండం, మంథని నియోజకవర్గాలతో పాటు ధర్మపురి నియోజకవర్గం ధర్మారం గ్రామంలో కూడా అభిప్రాయ సేకరణ చేయనున్నట్లు వివరించారు. డిసిసి ఎన్నికకు ప్రతి కార్యకర్త స్వేచ్ఛగా పోటీ చేయవచ్చని, అయితే అభిప్రాయ సేకరణ అనంతరం అర్హులైన ఎంపిక జరుగుతుందని ఆయన వివరించారు. డిసిసి అధ్యక్షుని ఎంపిక దరఖాస్తు కోసం ఈ నెల 22 వరకు చేసుకోవచ్చని చెప్పారు. అనంతరం ఎమ్మెల్యే విజయరమణ రావు మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అమలు చేస్తామని అసెంబ్లీలో తీర్మానం చేసి కేంద్రానికి పంపించడం జరిగిందని తెలిపారు. రాష్ట్రం కేంద్రానికి పంపిన బీసీ బిల్లు కేంద్ర ప్రభుత్వం ఇప్పటివరకు తేల్చకపోవడం సరి కాదన్నారు. అమలు కాని 42% బిసి రిజర్వేషన్ అసెంబ్లీ తీర్మానం చేసిందని చెబుతున్న బిజెపి నాయకులు కేంద్రంలో నాయకత్వం వహిస్తున్న నరేంద్ర మోదీని నిలదీయాలన్నారు. అభిప్రాయ సేకరణతో పెద్దపల్లి జిల్లా డిసిసి ఏర్పాటు పారదర్శకంగా జరుగుతుందని అభిప్రాయపడ్డారు.

పార్టీ డి.సి.సి ఎంపిక ప్రజాస్వామ్య బద్ధంగా ఉంటుందని అన్నారు. రాహుల్ గాంధీ జాతీయ భారత్ జోడో యాత్రతో మార్పు వచ్చిందని కాంగ్రెస్ పార్టీ చేస్తున్న అభివృద్ధి, సంక్షేమాల ని గ్రామీణ స్థాయి ప్రజల్లోకి తీసుకువెళ్లి పార్టీ బలోపేతానికి కృషి చేయాలని పిలుపునిచ్చా రు. ఈ కార్యక్రమంలో ఓబీసీ సెల్ నేషనల్ కో ఆర్డినేటర్ కేతూరి వెంకటేష్, టీపీసీసీ జనరల్ సెక్రటరీ రాజేష్, టీపీసీసీ ప్రోటోకాల్ సెక్రటరీ బసిత్, పార్టీ జనరల్ సెక్రటరీ కాటిపాక రాజేష్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు దాన్నాయక దామోదర్ రావు, ఆరే సంతోష్, మార్కెట్ చైర్మన్లు మినుపాల ప్రకాష్ రావు, ఈర్ల స్వరూప, గండు సంజీవ్, మరియు మండల పార్టీ అధ్యక్షులు కాల్వ శ్రీనివాస్, చిలుక సతీష్, మూల ప్రేమ్ సాగర్ రెడ్డి, సామ రాజేశ్వర్ రెడ్డి, బొజ్జ శ్రీనివాస్, సదయ్య, పట్టణ అధ్యక్షులు భూషణవేణి సురేష్ గౌడ్, వేగోలపు అబ్బయ్య గౌడ్, అనుబంధ సంఘాల అధ్యక్షులు,యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు బొంకూరి అవినాష్, అసెంబ్లీ అధ్యక్షులు ముత్యాల నరేష్, మాజీ కౌన్సిలర్లు, మాజీ సర్పంచ్ లు, ఎంపీటీసీ లు మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# దిశా, దశ మార్చే నవంబర్ నెల

విశాఖపట్టణం, అక్టోబరు 15,నవంబర్ నెల.. ఏపీకి అత్యంత ప్రతిష్టాత్మకంగా మారింది. ఆంధ్రప్రదేశ్ దశ, దిశ మార్చేలా నవంబర్ నెలలో అడుగులు పడనున్నాయి. ఏపీలో పెట్టుబడులు పెట్టేందుకు పలు సంస్థలు ముందుకు వస్తున్న సంగతి తెలిసిందే. అయితే అన్నింటికంటే ముందుగా టీసీఎస్ క్యాంపస్ ఏర్పాటు కోసం ఏపీ ప్రభుత్వంతో ఒప్పందం కుదుర్చుకుంది. విశాఖలో టీసీఎస్ క్యాంపస్ ఏర్పాటు చేయనుంది. నవంబర్ నెలలో విశాఖ వేదికగా టీసీఎస్ కార్యకలాపాలు ప్రారంభం కానున్నాయి. అలాగే కాగ్నిజెంట్ కూడా క్యాంపస్ ఏర్పాటు చేస్తోంది.

ఆంధ్రప్రదేశ్ పారిశ్రామిక రంగ అభివృద్ధిలో నవంబర్ నెల కీలకంగా మారనుంది. నవ్యాంధ్రకు పెట్టుబడులను ఆకర్షించేందుకు ఏపీ ప్రభుత్వం అనుసరిస్తున్న పారిశ్రామిక విధానాలు సత్ఫలితాలను ఇస్తున్నాయి. దీంతో దిగ్గజ సంస్థల చూపు ఏపీ వైపు మళ్లుతోంది. ఈ క్రమంలోనే ప్రముఖ ఐటీ దిగ్గజ సంస్థలు గూగుల్, టీసీఎస్, కాగ్నిజెంట్, యాక్సెంచర్ వంటి సంస్థలు ఏపీలో పెట్టుబడులు పెట్టేందుకు ఆసక్తి చూపుతున్నాయి. అందులో కొన్ని ప్రాజెక్టులు వేగంగా అడుగులు పడుతున్నాయి కూడా. అయితే నవంబర్ నెల ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం దశ, దిశను మార్చేలా కనిపిస్తోంది. రెండు కీలక ప్రాజెక్టులకు నవంబర్ నెలలో శ్రీకారం చుట్టనున్నారు. విశాఖపట్నంలో క్యాంపస్ ఏర్పాటు చేసేందుకు అన్నింటికంటే ము?ందుగా ఆసక్తి చూపించింది టీసీఎస్.. ఆ తర్వాతనే ఒక్కొక్క కంపెనీ ఏపీవైపు, అందులోనూ విశాఖవైపు దృష్టి సారిస్తూ వచ్చాయి. ఈ క్రమంలోనే నవంబర్ నెలలో టీసీఎస్ తన కార్యకలాపాలు ప్రారంభించే అవకాశాలు ఉన్నాయి.విశాఖపట్నంలో టీసీఎస్ క్యాంపస్ ఏర్పాటు చేస్తున్న సంగతి తెలిసిందే. ఎన్డీఏ కూటమి ప్రభుత్వంతో తొలుత ఒప్పందం చేసుకున్నది కూడా టీసీఎస్ కావటం విశేషం. ఇక టీసీఎస్ కోసం రుషికొండ సమీపంలోని ఐటీహిల్స్‌పై భవనాన్ని కూడా ఏపీ ప్రభుత్వం కేటాయించింది. హిల్-3లోని మిలీనియం టవర్స్ లీజు ప్రాతిపదికన కేటాయించింది. ఈ భవనంలో ఉద్యోగులు పనిచేసేలా ఏర్పాట్లు చేస్తున్నాయి. ఈ ఏర్పాట్లు కూడా తుది దశకు చేరుకున్నాయి. నవంబర్ నెలలో విశాఖ వేదికగా టీసీఎస్ కార్యకలాపాలు మొదలుపెట్టనుంది. ఈ విషయాన్ని ఏపీ ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ కూడా తెలిపారు.టీసీఎస్ క్యాంపస్‌లో తొలిదశలో 2 షిఫ్టులలో 2000 మంది ఉద్యోగులు పనిచేస్తారు. ఆ తర్వాత ఉద్యోగుల సంఖ్యను క్రమంగా ఆరు వేలకు పెంచాలనే ఆలోచనలో ఉన్నారు. అందుకు తగ్గట్లుగా మిలీనయం టవర్స్‌లో ఏర్పాట్లు చేస్తున్నారు. మరోవైపు ఈ భవనం నుంచి తాత్కాలికంగా కార్యకలాపాలు సాగిస్తూనే.. టీసీఎస్ శాశ్వత క్యాంపస్ ఏర్పాటు చేయనుంది. రూ.1,370 కోట్లతో 12000 మందికి ఉపాధి కల్పించనుంది. టీసీఎస్ క్యాంపస్ కోసం ఏపీ ప్రభుత్వం ఐటీహిల్-3పై 22 ఎకరాలను కేటాయించింది. ఎకరా 99 పైసలకు చొప్పున కేటాయింపులు చేశారు.మరోవైపు టీసీఎస్ బాటలోనే మరో ఐటీ కంపెనీ కాగ్నిజెంట్ కూడా విశాఖలో పెట్టుబడులు పెట్టనుంది. రూ.1,582 కోట్లతో విశాఖలో కాగ్నిజెంట్ క్యాంపస్ ఏర్పాటు చేసేందుకు ఆసక్తి చూపుతోంది. కాగ్నిజెంట్ క్యాంపస్ ద్వారా సుమారుగా 8000 మందికి ఉద్యోగాలు రానున్నాయి.. ఈ నేపథ్యంలో కాగ్నిజెంట్ సంస్థకు కూడా ఎకరా భూమి 99 పైసలకు కేటాయించాలని ఏపీ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. కాపులుప్పాడ వద్ద 21.31 ఎకరాల భూమి కేటాయించింది. మరోవైపు కాగ్నిజెంట్ టెక్నాలజీ సొల్యూషన్స్ సీఈవో రవి కుమార్ వచ్చే నవంబర్‌లోనే విశాఖపట్నం పర్యటించనున్నారు. ఈ పర్యటనలోనే ఆయన విశాఖ కాగ్నిజెంట్ క్యాంపస్ ప్రారంభంపై నిర్ణయం తీసుకోనున్నారు. ఇవి కాకుండా గూగుల్ డేటా సెంటర్.. రూ.లక్ష కోట్లతో టీసీఎస్ డేటా సెంటర్ ఏర్పాటు కానున్నాయి.

# లిక్కర్ స్కామ్ వైసీపీ వైపు టర్న్ అవుతుందా?

విజయవాడ, అక్టోబరు 15, ఆంధ్రప్రదేశ్ లో కల్తీ మద్యం కేసులో మాజీ మంత్రి జోగి రమేష్ చుట్టూ ఉచ్చు బిగుసుకుంటున్నట్లు కనిపిస్తుంది. జోగి రమేష్ ఈ కేసులో ప్రధాన కారకుడుగా ఏ1 నిందితుడు జనార్థన్ రావు చేసిన ఆరోపణలు ఇప్పుడు ఫ్యాన్ పార్టీని షేక్ చేస్తున్నాయి. తాను వైసీపీ హయాంలోనే నకిలీ మద్యాన్ని తయారు చేశానని జనార్థన్ రావు ఎక్సైజ్ విచారణలో తెలిపారు. అలాగే టీడీపీ అధికారంలోకి వచ్చిన వెంటనే తాను ఆ కార్యక్రమాన్ని మానేశానని చెప్పుకొచ్చారు. అయితే జోగి రమేష్ ఫోన్ చేసి టీడీపీ ప్రభుత్వాన్ని రాజకీయంగా ఇరకాటంలో పెట్టేందుకు తిరిగి నకిలీ మద్యం తయారు చేయాలని చెప్పడంతోనే తాను తిరిగి ఈ పనికి పూనుకున్నానని నిందితుడు జనార్థన్ రావు చెప్పడం వైసీపీని ఇబ్బందుల్లోకి నెట్టేలా కనిపిస్తుంది.ములకలచెరువు మద్యం కల్తీ మద్యం కేసులో జనార్థన్ రావు సంచలన విషయాలు వెల్లడించారు. జనార్థన్ రావు వీడియో ఒకటి బయటకు రావడంతో సంచలనంగా మారింది. మాజీ మంత్రి జోగి రమేష్ ప్రోద్బలంతోనే తాను నకిలీ మద్యం తయారు చేశానని, టీడీపీ అధికారంలోకి రాగానే ఆపానని జనార్థన్ రావు విచారణలో వెల్లడించినట్లు తెలిసింది. తనకు ఈ ఏడాది ఏప్రిల్ నెలలో జోగి రమేష్ ఫోన్ చేసి నకిలీ మద్యాన్ని తయారు చేయాలని కోరినట్లు జనార్థన్ ఎక్సైజ్ అధికారుల విచారణలో తెలిపినట్లు ఆ వీడియోలో జనార్థన్ రావు చెప్పడాన్ని బట్టి చూస్తే జోగి రమేష్ చుట్టూ కల్తీ మద్యం ఉచ్చు ఆయన చుట్టూ బిగుసుకుంటుందని చెప్పొచ్చు. మరొకవైపు జనార్థన్ రావు ఫోన్ పోయిందని చెప్పినా సిమ్ ను యాక్టివ్ చేసే పనిలో ఎక్సైజ్ అధికారులున్నారు.ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నకిలీ మద్యం కేసులో డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నారని మొన్ననే జోగి రమేష్ అన్నారు. కొందరిని ఇరికించే కుట్ర చేస్తున్నారని ఆయన అన్నారు. దానికి తగినట్లుగానే జనార్థన్ రావు కూడా జోగి రమేష్ పేరు చెప్పడంతో ఆయనను విచారించేందుకు ఎక్సైజ్ శాఖ అధికారులు సిద్ధమవుతున్నట్లు సమాచారం. జోగి రమేష్ ను ఎప్పుడైనా అదుపులోకి తీసుకోవచ్చున్న ప్రచారం జరుగుతుంది. 2021లోనే విజయవాడకు సమీపంలోని ఇబ్రహీంపట్నంలో నకిలీ మద్యం తయారు చేశానని జనార్థన్ ఒప్పుకోవడం, జోగి రమేష్ ప్రమేయం ఉందని చెప్పడంతో నకిలీ మద్యం కేసు వైసీపీ వైపు టర్న్ అయ్యే సూచనలు స్పష్టంగా కనిపిస్తుంది. వైసీపీ నేతలు మాత్రం జనార్థన్ రావు వీడియో చూస్తుంటే కుర్చీలో కూర్చోబెట్టి కావాలని చెప్పించినట్లు కనపడుతుందని అంటున్నారు. తమపై బురదను కడుక్కోలేక వైసీపీపైకి నెట్టే ప్రయత్నం చేస్తున్నారని వారు ఆరోపిస్తున్నారు.

చాట్ లీక్... కలకలం

ఆంధ్రప్రదేశ్‌లో నకిలీ మద్యం కేసు మరో సంచలన ఘట్టానికి చేరుకుంది. ఈ కేసులో ఏ1 నిందితుడు జనార్దన్ రావు , మాజీ మంత్రి జోగి రమేష్ మధ్య జరిగిన వాట్సాప్ చాట్ లీక్ అవ్వడంతో ఈ వ్యవహారం కొత్త మలుపు తిరిగింది. ఈ చాట్ ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతూ, రాజకీయ వర్గాల్లో పెను కలకలం సృష్టిస్తోంది.

× చాట్‌లో వెల్లడైన సంచలన విషయాలు

వాట్సాప్ చాట్ ప్రకారం.. వైసీపీ పాలనలో జోగి రమేష్ ఆధ్వర్యంలోనే నకిలీ మద్యం తయారీకి పాల్పడినట్లు నిందితుడు జనార్దన్ రావు అంగీకరించాడు. ఈ చాట్‌లో బయటపడిన కీలక అంశాలు ఇవీ.వ్యాపారం ఆపమని ఆదేశం: టిడిపి ప్రభుత్వం అధికారంలోకి రాగానే, జోగి రమేష్ ఆదేశాల మేరకే నకిలీ మద్యం వ్యాపారం ఆపేశామని జనార్దన్ రావు వెల్లడించారు.తిరిగి ప్రారంభించమని ఆదేశం: ఏప్రిల్ 2025లో జోగి రమేష్ ఫోన్ చేసి, "టిడిపి ప్రభుత్వంపై చెడ్డపేరు తెచ్చేలా మళ్లీ తయారీ మొదలు పెట్టు" అని చెప్పినట్లు చాట్‌లో స్పష్టంగా ఉంది. తంబళ్లపల్లి నియోజకవర్గంలో సూచన: అక్కడి నుంచి మొదలుపెడితే చంద్రబాబు ప్రభుత్వంపై బురద జల్లవచ్చు అని జోగి రమేష్ సూచించినట్టు వివరించారు.వేర్వేరు పేర్లతో గదులు అద్దెకు తీసుకుని, మద్యం తయారీకి యంత్రాలు ఏర్పాటు చేశారు. దీని తర్వాత సాక్షి మీడియా ముందు ఉంచి లీక్ ఇచ్చి రైడ్ చేయించడం, తద్వారా ప్రభుత్వానికి చెడ్డపేరు తెచ్చే ప్లాన్‌ను ఈ చాట్‌లో స్పష్టంగా వెల్లడించారు.జనార్దన్ రావు ఫిర్యాదు ప్రకారం, జోగి రమేష్ చిన్నప్పటి పరిచయాన్ని అడ్డుపెట్టుకుని నమ్మించి మోసం చేశాడని పేర్కొన్నాడు. అలాగే, ఈ వ్యవహారంలో జై చంద్రారెడ్డికి అసలు సంబంధం లేదని స్పష్టం చేశాడు.

× జోగి రమేష్ స్పందన..

ఈ వ్యవహారంపై జోగి రమేష్ మొదట స్పందిస్తూ, జనార్దన్ రావు ఎవరో తనకు తెలియదని, తనపై కుట్ర జరుగుతోందని ఆరోపించారు. ఆ తర్వాత, పరిచయం ఉన్నప్పటికీ స్నేహితుడేమీ కాదని, జనార్దన్ తన ఇంటికి రాలేదని, సంబంధం లేని విషయాలను వెల్లడించాడని తెలిపారు.ఈ కేసును దర్యాప్తు చేయడానికి ఏలూరు రేంజ్ ఐజీ నేతృత్వంలో ఒక ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్) ఏర్పాటు చేయబడింది. సిట్ అధికారులు ఇప్పటికే సీసీ ఫుటేజీలను సేకరించినట్లు సమాచారం. జోగి రమేష్‌పై ఆరోపణలు, అసలు కుట్రదారులు ఎవరు అనే కోణంలో విచారణ కొనసాగుతోంది.

× రాజకీయ పరిణామాలు, ప్రభుత్వం స్పందన

మాజీ మంత్రి జోగి రమేష్ పేరు తెరపైకి రావడం, ప్రభుత్వ ప్రతిష్ఠను దెబ్బతీయడానికి కుట్ర జరిగిందన్న ఆరోపణలు రాజకీయ వర్గాల్లో పెద్ద సంచలనం సృష్టించాయి. ప్రభుత్వం ఈ వ్యవహారంపై కఠినంగా ఉండాలని, ఇందులో ఎవరెవరి ప్రమేయం ఉన్నా తగిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించినట్లు తెలుస్తోంది.నకిలీ మద్యం కేసు రాజకీయంగా పెను దుమారం రేపనుంది. జనార్దన్ రావు?జోగి రమేష్ చాట్ లీక్, ఇతర సాక్ష్యాలు సిట్ దర్యాప్తుకు మార్గం చూపుతున్నాయి. ఈ కేసులో వచ్చే రోజుల్లో రాజకీయ పరిణామాలు, అధికారుల చర్యలు రాష్ట్రంలో ప్రధాన అంశాలుగా మారనున్నాయి.

# ఆల్ ఈజ్ వెల్ కాదే...

విజయవాడ, అక్టోబరు 15, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పదే పదే తాను 1995 ముఖ్యమంత్రిని అని ప్రకటించుకుంటున్నారు. అయితే టీడీపీ కార్యకర్తలు మాత్రం మళ్లీ తమ కథ మొదటికే వచ్చిందని సోషల్ మీడియాలో బాధను వెళ్లగక్కుతున్నారు. టీడీపీ అధికారంలో ఉన్నా, ప్రతిపక్షంలో ఉన్నప్పటికీ కార్యకర్తలకు మాత్రం న్యాయం జరగడం లేదని వారు బహిరంగ వ్యాఖ్యలు చేస్తున్నారు. తమకు పదవుల విషయంలోనూ, ఇతర పనుల అంశంలోనూ అన్యాయం జరుగుతుందని తెలుగు తమ్ముళ్లు ఆక్రోశిస్తున్నారు. ఎమ్మెల్యేలు తమకు లాభం వచ్చిన వారికే అన్ని రకాలుగా ప్రయోజనాలు అందిస్తున్నారని, గత ఐదేళ్లు జెండా పట్టుకుని వైసీపీ ప్రభుత్వంలో తెగించి పోరాటం చేసినా అధికారంలోకి వచ్చిన తర్వాత కూడా పట్టించుకోవడం లేదంటున్నారు. . అనేక మంది తెలుగు తమ్ముళ్లు సోషల్ మీడియాలో ఇదే రకమైన అభిప్రాయాలను వ్యక్తం చేస్తున్నారు. అప్పటికీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేశ్ లు జిల్లాల పర్యటనకు వెళ్లినప్పుడు ఖచ్చితంగా అక్కడ నేతలు, కార్యకర్తల సమావేశం ఏర్పాటు చేస్తున్నారు. కానీ తమ అభిప్రాయాలను చెప్పుకునేందుకు అవసరమై సమయాన్ని ఇవ్వకపోవడంతో తాము నిజాలు వెల్లడించలేకపోతున్నామని కార్యకర్తలు సోషల్ మీడియాలో పోస్టు చేస్తున్నారు. టీడీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత కార్యకర్తలను ప్రాణంలా చూసుకుంటానని ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను పార్టీ నాయకత్వం మర్చిపోయిందని కొందరు తెలుగు తమ్ముళ్లు సూటిగా పార్టీ సోషల్ మీడియా వేదిక ద్వారానే ప్రశ్నిస్తున్నారు. . ఇటీవల కాలంలో ప్రభుత్వం అనేక అంశాల విషయంలో వివాదాలు ఎదుర్కొన్నప్పటికీ టీడీపీ సోషల్ మీడియా యాక్టివ్ గా లేకపోవడం అందుకు నిదర్శనమని చెబుతున్నారు. మెడికల్ కళాశాలలను పీపీపీ పద్ధతిలో చేసిన ప్రకటన విషయంలో గాని, ములకలచెరువు కల్తీ మద్యం కేసులో టీడీపీ కార్యకర్తల నుంచి పార్టీకి అండగా స్పందన లేకపోవడాన్ని గుర్తించాలంటున్నారు. ఇప్పటికీ చంద్రబాబు నాయుడు గతంలో మాదిరిగా అధికారుల నుంచి ఫీడ్ బ్యాక్ తీసుకుని ఆల్ ఈజ్ వెల్ అనుకుంటే వచ్చే ఎన్నికల్లో ఇబ్బందులు పడతామని, గ్రౌండ్ లెవెల్ రియాలిటీని తెలుసుకోవాలనుకుంటే కార్యకర్తల మనోభిప్రాయాన్ని తెలుసుకోవాలని వారు సూచిస్తున్నారు. మరి పార్టీ నాయకత్వం క్యాడర్ గోడు పట్టించుకుంటుందా? లేదా? అన్నది చూడాలి.

# నాగబాబు మౌనం దేనికి సంకేతం



విజయవాడ, అక్టోబరు 15, జనసేన ఎమ్మెల్సీ కొణిదల నాగబాబు ఎప్పుడూ యాక్టివ్ గా ఉంటారు. అయితే గత కొద్ది రోజుల నుంచి ఆయన మౌనంగా ఉంటున్నారు. ఆంధ్రప్రదేశ్ రాజకీయాల గురించి పెద్దగా ప్రస్తావించడం లేదు. ఎక్స్ లోనూ పోస్టు కనిపించడం లేదు. దీనికి ప్రధాన కారణం తన అన్న చిరంజీవిపై అసెంబ్లీలో నందమూరి బాలకృష్ణ చేసిన వ్యాఖ్యలే కారణమని అంటున్నారు. సహజంగా నాగబాబు తన సోదరులు ఎవరిపైనా విమర్శలు వస్తే అసలు ఊరుకోరు. ఆయన వెంటనే కౌంటర్ ఇస్తారు. కానీ కూటమి ప్రభుత్వంలో ఉండటంతో పాటు తాను పార్టీ ఎమ్మెల్సీగా ఉండటంతో నాగబాబు కొంత తనను తాను సంబాళించుకుని సంయమనంతో వ్యవహరిస్తున్నారని అంటున్నారు. నిజానికి చిరంజీవి ఫ్యాన్స్ హైదరాబాద్ లో మీటింగ్ పెట్టినప్పుడు కూడా నాగబాబుకు తెలిసే జరిగిందంటారు. ఆయనను సంప్రదించిన తర్వాతనే చిరంజీవి బ్లడ్ బ్యాంకులో మీటింగ్ వారు పెట్టుకున్నారని, అయితే తాను మాత్రం పెదవి విప్పకుండా కొంత సంయమనం పాటించారని చెబుతున్నారు. అసెంబ్లీలో నందమూరి బాలకృష్ణ మాట్లాడిన దానికి మెగాస్టార్ చిరంజీవి ఒక ప్రకటన చేసి ఊరుకున్నారు. అయితే మెగా ఫ్యాన్స్ మాత్రం ఇప్పటికీ సోషల్ మీడియాలో నందమూరి బాల కృష్ణకు వ్యతిరేకంగా పోస్టులు పెడుతూనే ఉన్నారు. దీనిని కూడా నాగబాబు కానీ, పవన్ కల్యాణ్ కానీ ఎవరూ ఖండించలేదు. అసలు ఆ విషయాన్ని ఇద్దరూ ఇంతవరకూ ప్రస్తావించలేదు. గతంలో బాలకృష్ణ పై నాగబాబు చేసిన విమర్శలు ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. పవన్ కల్యాణ్ అంటే ఉప ముఖ్యమంత్రిగా ఉన్నారు కాబట్టి మౌనంగా ఉన్నారని భావించినా నాగబాబు సైలెంట్ గా ఉండటానికి మాత్రం కారణం రాజకీయ కారణమేనని అంటున్నారు. అయితే మౌనంగా ఉన్నప్పటికీ తన కోపాన్ని సన్నిహితుల వద్ద నాగబాబు ప్రస్తావిస్తున్నట్లు సమాచారం. నాగబాబు విదేశాల నుంచి వచ్చిన చిరంజీవితో భేటీ అయిన సందర్భంలోనూ ఈ ప్రస్తావన రావడంతో చిరంజీవి కూడా ఆ విషయాన్ని వదిలేయాలని సూచించడంతో నాగబాబు మౌనంగా ఉన్నారని అంటున్నారు. అయితే తన అన్న చిరంజీవిపై చేసిన వ్యాఖ్యల నుంచి ఇంకా తేరుకోలేని నాగబాబు మాత్రం ప్రస్తుతం ఏపీ రాజకీయాల విషయంలో మాత్రం పెద్దగా స్పందించడం లేదని ఆయన సన్నిహితులు చెబుతున్నారు.

# ఎమ్మెల్సీలు సేఫ్...

విశాఖపట్టణం, అక్టోబరు 15,వైసీపీ అధికారంలో ఉండగా ఎమ్మెల్సీగా ఎన్నికయిన వారు ఇద్దరు పార్టీ నుంచి సస్పెండ్ అయ్యారు. అయితే వీరిద్దరూ ఏ పార్టీ వైపు ఉన్నారంటే వైసీపీకి మద్దతుదారులుగానే ఉన్నారు. పార్టీ నుంచి సస్పెండ్ అయినప్పటికీ వీరిపై అనర్హత వేటు పడలేదు. దీంతో వీరు సస్పెండ్ అయినా వైసీపీ నేతలుగానే శాసనమండలిలో కొనసాగుతుండటం చర్చనీయాంశమైంది. శ్రీకాకుళం జిల్లాకు చెందిన దువ్వాడ శ్రీనివాస్, తూర్పు గోదావరి జిల్లా అనంతబాబులను గత వైసీపీ హయాంలో ఎమ్మెల్సీ పదవి వరించింది. వారు పార్టీ కోసం చేసిన పనితీరును గమనించి నాడు జగన్ వీరిద్దరికీ ఎమ్మెల్సీ పదవి ఇచ్చారు. దువ్వాడ శ్రీనివాస్ అయితే టెక్కలి సీటు కూడా కేటాయించారు.. రంపచోడవరంలో పట్టున్న నాయకుడిగా పేరున్న అనంతబాబు డ్రైవర్ హత్య కేసులో నిందితుడిగా మారి కొన్నాళ్ల పాటు జైలులో ఉండి బెయిల్ పై బయటకు వచ్చారు. అయితే డ్రైవర్ ను హత్య చేసి ఇంటికి పార్సిల్ చేశారన్న ఆరోపణలను గతంలో టీడీపీ చేసిన విమర్శలు జనంలోకి వెళ్లాయి. ఈ ఘటన కూడా గత ఎన్నికల్లో వైసీపీ ఓటమికి కారణమయిందని చెప్పాలి. అందుకే వెంటనే వైసీపీ నష్టనివారణ చర్యల్లో భాగంగా అనంతబాబును పార్టీ నుంచి సస్పెండ్ చేసింది. అయితే సస్పెండ్ చేసి ఇన్నేళ్లవుతున్నా పదవి మాత్రం పదిలంగానే ఉంది. దీంతో ఆయన అనధికారికంగా వైసీపీ నేతగానే చలామణి అవుతున్నారు. . ఫ్యాన్ పార్టీని షేక్ చేస్తున్నాయా? టెక్కలి నుంచి పోటీ చేసి... ఇక మరొకనేత దువ్వాడ శ్రీనివాస్ గత అసెంబ్లీ ఎన్నికల్లో టెక్కలి నియోజకవర్గంలో వైసీపీ అభ్యర్థిగా పోటీ చేసి టీడీపీ నేత, ప్రస్తుత మంత్రి అచ్చెన్నాయుడు చేతిలో ఓటమి పాలయ్యారు. తర్వాత దువ్వాడ శ్రీనివాస్ కుటుంబంలో విభేదాలు తలెత్తాయి. దువ్వాడ జీవితంలోకి దివ్వెల మాధురి ఎంట్రీతో ఆయన ఫ్యామిలీ ట్రబుల్స్ లో ఇరుక్కున్నారు. ఈ విషయం మీడియాలో హైలెట్ కావడంతో వెంటనే దువ్వాడ శ్రీనివాస్ ను కూడా వైసీపీ సస్పెండ్ చేసింది. అయితే ఆయన కొన్నాళ్ల నుంచి రాజకీయాలకు దూరంగానే ఉంటున్నారు. వ్యాపారాలకు పరిమితమయ్యారు. హైదరాబాద్ లోనే ఎక్కువ సమయం ఉంటున్నారు. ఎమ్మెల్సీ పదవికి మాత్రం రాజీనామా చేయలేదు. అయితే బహిరంగంగా ఇద్దరూ వైసీపీకి మద్దతు పలకపోతున్నప్పటికీ ఇద్దరు ఎమ్మెల్సీలు పరోక్షంగా వైసీపీకి అండగా నిలుస్తుండటం ఇప్పుడు ఏపీ రాజకీయాల్లో చర్చనీయాంశంగా మారింది.

# కూటమి మధ్య ఫిలిం కార్పొరేషన్ రచ్చ

అనంతపురం, అక్టోబరు 15, ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణల మధ్య మరో వివాదం తలెత్తినట్లు కనిపిస్తుంది. ఆంధ్రప్రదేశ్ ఫిలిం డెవలప్ మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్ పదవి విషయంలో మళ్లీ మెలిక పడినట్లే కనిపిస్తుంది. టూరిజం, సినిమాటోగ్రఫీ మంత్రిగా జనసేన నేత కందుల దుర్గేష్ ఉన్నారు. అందులోనూ జనసేన అధినేత పవన్ కల్యాణ్ సినిమా రంగానికి చెందిన వారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి పదిహేడు నెలలవుతున్నప్పటికీ ఇప్పటి వరకూ ఫిలిం డెవలప్ మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్ గా ఎవరినీ నియమించకపోవం రాష్ట్ర రాజకీయాల్లో చర్చనీయాంశమైంది. ఇది ఇద్దరి మధ్య నెలకొన్న వివాదమే కారణమని తెలుస్తోంది. దీంతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఈ నామినేటెడ్ పదవిని హోల్డ్ లో పెట్టినట్లు పార్టీ వర్గాలే గుసగుసలాడుకుంటున్నాయి.అనుకుంటున్నట్లు మరోసారి ఆంధ్రప్రదేశ్ ఫిలిం డెవలప్ మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్ పదవి విషయంలో పవన్ కల్యాణ్, నందమూరి బాలకృష్ణల మధ్య విభేదాలు తలె?తాయని అంటున్నారు. ఆంధ్రప్రదేశ్ ఫిలిం డెవలప్ మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్ పదవికి పవన్ కల్యాణ్ పేరును ఎప్పుడో ఖరారు చేశారు. బహిరంగంగా కూడా చెప్పారు. ప్రముఖ నిర్మాత ఎ.ఎం. రత్నం ఆంధ్రప్రదేశ్ ఫిలిం డెవలప్ మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్ గా అవుతారని ఆయన బహిరంగంగానే వెల్లడించారు. పవన్ కల్యాణ్ ప్రకటన తర్వాత అది కార్యరూపం దాల్చకపోవడానికి నందమూరి బాలకృష్ణ మెలిక పెట్టడమే కారణమన్న వార్తలు పార్టీ వర్గాల్లో హల్ చల్ చేస్తున్నాయి. దీంతో చంద్రబాబు నాయుడు ఆంధ్రప్రదేశ్ ఫిలిం డెవలప్ మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్ నియామకంలో ఆచితూచి వ్యవహరించాలని నిర్ణయించుకున్నట్లు తెలిసింది. బాలకృష్ణ వ్యతిరేకించడంతో... నిర్మాత ఎ.ఎం రత్నం పేరును నందమూరి బాలకృష్ణ వ్యతిరేకించినట్లు తెలిసింది. అదే సమయంలో తాను ఒక పేరును అధినాయకత్వం ముందుంచినట్లు సమాచారం. అయితే పవన్ కల్యాణ్ కు చెందిన జనసేన పార్టీ నేత సినిమాటోగ్రఫీ మంత్రిగా ఉన్నప్పటికీ ఇప్పటి వరకూ ఆంధ్రప్రదేశ్ ఫిలిం డెవలప్ మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్ నియామకం జరగకపోవడం ఈ ఊహాగానాలను బలపరుస్తున్నాయి. అదే సమయంలో నందమూరి బాలకృష్ణ కూడా ఇటీవల అసెంబ్లీలో ఫ్రస్టేషన్ కు లోనయింది అందుకేనంటున్నారు. అదే సమయంలో ఇటీవల జరిగిన మంత్రివర్గ సమావేశంలో లూలూ గ్రూపు విషయంలో తన అభ్యంతరాలను పవన్ కల్యాణ్ కుండ బద్దలు కొట్టినట్లు తెలిసింది. దీంతో ఇటు పవన్ కల్యాణ్, అటు నందమూరి బాలకృష్ణ ఆంధ్రప్రదేశ్ ఫిలిం డెవలప్ మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్ నియామకం విషయంలో పట్టుబట్టడం వల్లనే నియామకం ఇప్పటి వరకూ జరగలేదంటున్నారు. విజయవాడ దుర్గ గుడి దేవస్థానం కమిటీ ఛైర్మన్ పదవిని తన మనిషికే ఇప్పించుకోవడంలో నందమూరి బాలకృష్ణ సక్సెస్ అయ్యార. మరి ఈ విషయంలో ఏం జరుగుతుందో చూడాలి.

# దేశంలోనే పెద్ద రైల్వేస్టేషన్..

అమరావతి, అక్టోబరు 15, చంద్రబాబు సీఎంగా ఉంటే అంతే.. భారీ ప్రాజెక్టులు.. కొత్త కొత్త రంగాలు.. పరిశ్రమల, పెట్టుబడులు.. దీనికైతే కొదవ ఉండదు. విజనరీ అని అందుకే అంటారు. ముందుగానే ఆలోచించుకొని చంద్రబాబు చేస్తోన్న ఈ పనులు ఏపీ రూపురేఖలే మార్చబోతున్నాయి.ఇప్పటికే విశాఖలో గూగుల్ డేటా సెంటర్ తో ఏఐ హబ్ ను ఏర్పాటు చేయబోతున్న చంద్రబాబు ఇప్పుడు దేశంలోనే అతిపెద్ద రైల్వే స్టేషన్ ను కేంద్రం సాయంతో ఏపీలో నెలకొల్పబోతుండడంతో మన అందరికీ గర్వకారణంగా మారింది..భారత రైల్వే చరిత్రలో ఒక నూతన అధ్యాయం రూపుదిద్దుకుంటోంది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రాజధాని అమరావతి సమీపంలో దేశంలోనే అతిపెద్ద రైల్వే స్టేషన్ నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. రాష్ట్ర అభివృద్ధి దిశలో ఇది ఒక కీలకమైన మైలురాయిగా భావిస్తున్నారు.ఈ ప్రతిష్ఠాత్మక రైల్వే స్టేషన్ డిజైన్ అమెరికాలోని న్యూయార్క్ గ్రాండ్ సెంట్రల్ టెర్మినల్, లండన్ సెయింట్ పాంక్రాస్ వంటి ప్రపంచ ప్రసిద్ధ కేంద్రాల నమూనాలో రూపొందించబడుతోంది. ఎయిర్‌పోర్ట్ తరహాలో అత్యాధునిక టెర్మినల్స్, సౌకర్యాలతో స్థాపించనున్న ఈ స్టేషన్ సుమారు 1,500 ఎకరాల విస్తీర్ణంలో నిర్మించబడనుంది. మొత్తం 24 ప్లాట్‌ఫామ్స్, 4 టెర్మినల్స్ ఉండగా, రోజుకు దాదాపు 3 లక్షల ప్రయాణికులు ఈ స్టేషన్ ద్వారా రాకపోకలు సాగించే అవకాశం ఉంది.

ఈ ప్రాజెక్టు కోసం కేంద్ర ప్రభుత్వం రూ. 2,245 కోట్లు కేటాయించింది. రైల్వే మౌలిక సదుపాయాల విస్తరణలో భాగంగా 57 కిలోమీటర్ల బ్రాడ్ గేజ్ లైన్, అలాగే 3.2 కిలోమీటర్ల మేర కృష్ణా నదిపై కొత్త బ్రిడ్జ్ నిర్మాణం ప్రణాళికలో ఉంది. చెన్నై, కోల్కతా, హైదరాబాద్, బెంగళూరు వంటి ప్రధాన మెట్రో నగరాలతో నేరుగా రైల్వే లింకులు ఏర్పాటు చేయడం ద్వారా అమరావతి దేశవ్యాప్తంగా కీలక ట్రాన్సిట్ హబ్‌గా ఎదగనుంది.రాజధాని ప్రాంతంలో ఏర్పడనున్న ఈ ప్రాజెక్టు 2?3 సంవత్సరాల్లో పూర్తి కానుంది. రానున్న కాలంలో ఈ కొత్త రైల్వే స్టేషన్ ప్రాంతీయ రవాణా, వ్యాపార వృద్ధి, ఉపాధి అవకాశాలకు గణనీయమైన ఉత్సాహాన్ని అందిస్తుందని అధికార వర్గాలు అంచనా వేస్తున్నాయి.

# ఏపీకి గేమ్ ఛేంజర్.... ఏఐ హబ్

విశాఖపట్టణం, అక్టోబరు 15, రా చంద్రబాబు నాయుడు నాయకత్వం మరోసారి జాతీయ స్థాయిలో చర్చనీయాంశమైంది. ఢిల్లీలో జరిగిన "భారత్ ఏఐ శక్తి" కార్యక్రమంలో ఆయనకు లభించిన గౌరవం, ప్రశంసలు.. గూగుల్-రైడెన్ ఒప్పందం ద్వారా విశాఖపట్నంలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ హబ్ స్థాపన..ఇవన్నీ కలిపి ఆంధ్రప్రదేశ్‌కు చారిత్రాత్మక మలుపును సూచిస్తున్నాయి.ఐటీ రంగంలో చంద్రబాబు నాయుడుకున్న దూరదృష్టి మరోసారి నిరూపితమైంది. గతంలో హైదరాబాద్‌ను ఐటీ రాజధానిగా తీర్చిదిద్దిన ఆయన, ఇప్పుడు విశాఖపట్నాన్ని ఏఐ రాజధానిగా మలచే దిశగా బలమైన అడుగులు వేశారు.మైక్రోసాఫ్ట్‌ను హైదరాబాద్‌కు తీసుకురావడంలో చూపిన అసాధారణమైన దార్శనికత, ఇప్పుడు గూగుల్ ఏఐ డేటా సెంటర్‌ను విశాఖకు తీసుకురావడంలో స్పష్టంగా ప్రతిఫలించింది.ఏఐ హబ్: ఈ ఒప్పందం ద్వారా ఆంధ్రప్రదేశ్‌లో ఏఐ , డేటా సెంటర్ల అభివృద్ధికి బలమైన పునాది పడుతోంది."భారత్ ఏఐ శక్తి" కార్యక్రమంలో కేంద్ర మంత్రులు నిర్మలా సీతారామన్ , అశ్విని వైష్ణవ్ లు చంద్రబాబు నాయకత్వాన్ని ప్రశంసించడం, ఆయనకు జాతీయ స్థాయిలో ప్రత్యేక గుర్తింపును ఇచ్చింది. ఢిల్లీ వేదిక చంద్రబాబుకు ఒక కీర్తి పీఠంగా మారింది. తెలుగు నేతకు జాతీయ స్థాయిలో లభించిన ఈ అరుదైన గౌరవం, ఆయన అనుభవానికి, విజన్‌కు నిదర్శనం. దేశ భవిష్యత్తు కోసం సాంకేతిక రంగంలో ఆయనకున్న విజన్ మరియు నిబద్ధతను కేంద్ర మంత్రులు కొనియాడారు.నారా లోకేష్ వ్యాఖ్యల ప్రకారం, విశాఖలో స్థాపించబోయే ఈ ఏఐ హబ్ ద్వారా రాష్ట్రానికి బృహత్తర ప్రయోజనాలు చేకూరనున్నాయి. వేల సంఖ్యలో కొత్త ఉపాధి అవకాశాలు సృష్టించబడతాయి, ముఖ్యంగా యువతకు. ప్రపంచ స్థాయి ఆవిష్కరణలకు.. సాంకేతిక అభివృద్ధికి రాష్ట్రం కేంద్రంగా మారుతుంది. రాష్ట్రంలోని యువతకు ప్రపంచ స్థాయి ప్రమాణాలతో కూడిన అవకాశాలు లభించనున్నాయి. ఇది రాష్ట్ర భవిష్యత్తుకు బలమైన బాట.ఈ ఒప్పందం చంద్రబాబు నాయకత్వాన్ని తిరిగి జాతీయ చర్చకు తీసుకురావడమే కాకుండా, రాష్ట్రానికి పెట్టుబడులు.. అభివృద్ధిని ఆకర్షించడంలో కీలకపాత్ర పోషిస్తుంది. రాజకీయంగా ఆయనకు మళ్లీ జాతీయ స్థాయిలో ప్రాధాన్యతను కలిగించే ఘట్టంగా ఇది నిలుస్తోంది.చంద్రబాబు నాయుడు భవిష్యత్తును ఆలోచించే నేతగా మరోసారి నిరూపించుకున్నారు. విశాఖలో ఏఐ హబ్ స్థాపన మరియు ఢిల్లీ వేదికపై ఆయనకు లభించిన 'కింగ్ సైజ్' ఎలివేషన్ ? ఇవన్నీ కలిపి ఆంధ్రప్రదేశ్‌ను దేశ సాంకేతిక పటంలో గేమ్ చేంజర్‌గా మార్చే దిశగా సాగుతున్నాయి. ఇది తెలుగు ప్రజలకు మరియు ఆంధ్రప్రదేశ్ భవిష్యత్తుకు గర్వించదగిన ఘట్టం.

# తేజస్వి యాదవ్ కు కష్టకాలమేనా

పాట్నా, అక్టోబరు 15, (న్యూస్ పల్స్) త్వరలోనే బీహార్ రాష్ట్రంలో శాసనసభ ఎన్నికలు జరగబోతున్నాయి. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్, ఆర్జెడి కలిసి పోటీ చేస్తున్నాయి. ఈ నేపథ్యంలో అక్కడి అధికార పార్టీకి వ్యతిరేకంగా ప్రచారం చేస్తున్నాయి. అధికార పార్టీ తప్పులను ఎక్కడికక్కడ ఎండగడుతున్నాయి. ఎన్నికల్లో గెలిస్తే తాను ముఖ్యమంత్రి అవుతానని తేజస్వి ప్రచారం చేసుకుంటున్నారు. గతంలో ఆయన ఉప ముఖ్యమంత్రిగా పని చేశారు. పైగా తండ్రి లాలూ ప్రసాద్ యాదవ్, తల్లి రబ్రిదేవి ముఖ్యమంత్రులుగా పనిచేసిన అనుభవం ఉండడం తేజస్వి యాదవ్ కు కలిసి వస్తుందని అక్కడ మీడియా ప్రచారం చేస్తోంది.ఇన్ని సానుకూల అంశాలు ఉన్న నేపథ్యంలో తేజస్వి యాదవ్ కు ఒక్కసారిగా షాక్ తగిలింది. అతడి తండ్రి లాలూ ప్రసాద్ యాదవ్ ఏకంగా కోర్టు మెట్లు ఎక్కాల్సి వచ్చింది. ఎందుకంటే లాలూ ప్రసాద్ యాదవ్ మంత్రిగా ఉన్నప్పుడు ఐ ఆర్ సి టి సి స్కాం జరిగింది. ఆ స్కాంలో లాలు కుటుంబ సభ్యుల ప్రమేయం ఉందని దర్యాప్తు సంస్థ అభియోగాలు మోపింది. ఈ నేపథ్యంలోనే ఢిల్లీ రౌస్ అవెన్యూ కోర్టు నోటీసులు జారీ చేసింది. అదే కాదు విచారణకు ఖచ్చితంగా హాజరు కావాల్సిందేనని ప్రత్యేక న్యాయమూర్తి విశాల్ గోగ్నే స్పష్టం చేశారు. దీంతో లాలూ ప్రసాద్ యాదవ్ వీల్ చైర్ లోనే విచారణకు హాజరయ్యారు.ఎన్నికల ముందు ఇలా జరగడంతో ఆర్జేడిలో ఒక్కసారిగా కుదుపు మొదలైంది. ప్రచారంలో దూసుకుపోతున్న ఆ పార్టీకి ఈ వ్యవహారం ఇబ్బందికరంగా మారింది. వాస్తవానికి అధికారంలోకి వచ్చి.. ముఖ్యమంత్రి పీఠాన్ని అధిరోహించాలని తేజస్వి యాదవ్ భావిస్తున్నారు. అందుకు తగ్గట్టుగానే ప్రచారం చేసుకుంటున్నారు. కానీ ఆయన ఒకటి అనుకుంటే.. ఢిల్లీ కోర్టు మరొకటి చేసింది. దీంతో ఆ పార్టీ శ్రేణులు ఒకసారిగా నిర్వేదంలో పడిపోయారు..ఆర్జెడి నాయకులు ఐఆర్సిటిసి స్కాం విషయంలో మాట్లాడేందుకు ఇష్టపడడం లేదు. రాజకీయంగా తమను దెబ్బ కొట్టడానికి కేంద్రంలో ఉన్న బిజెపి ఇలాంటి ప్రయత్నాలు చేస్తోందని.. దర్యాప్తు సంస్థలను వాడుకుంటున్నదని ఆర్జెడి నేతలు ఆరోపిస్తున్నారు. తేజస్వి యాదవ్ కు వస్తున్న ఆదరణను చూసి తట్టుకోలేక ఇలాంటి కుట్రలకు పాల్పడుతున్నారని వారు ఆరోపిస్తున్నారు.. మరోవైపు బిజెపి నేతలు ఈ వ్యవహారంపై స్పందించారు. చట్టం తన పని తాను చేసుకుపోతోందని.. ఇందులో రాజకీయ కుట్రలకు ఎటువంటి అవకాశం లేదని చెబుతున్నారు. విచారణలో అన్ని వాస్తవాలు వెలుగులోకి వస్తాయని స్పష్టం చేస్తున్నారు. కుంభకోణాలకు పాల్పడిన పార్టీకి ఎన్నికల్లో పోటీ చేసే అర్హత లేదని వారు అంటున్నారు. మరోవైపు ఐఆర్సిటిసి స్కాం విషయంలో ఏవైనా సంచలన నిజాలు కనుక బయటికి వస్తే ఎన్నికల్లో పోటీ చేసే అర్హత ఆర్ జె డి కి ఉండదని సోషల్ మీడియాలో ప్రచారం జరుగుతోంది.

# తిరుమల పరకామణి కేసు.. విచారణ ఎందుకు ఆగినట్టు!?

తిరుమల, అక్టోబరు 15, తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) పరికామణి విభాగంలో 2023లో జరిగిన దొంగతనంపై కేసు మళ్లీ దృష్టిలోకి వచ్చింది. అప్పటి ఉద్యోగి రవికుమార్ పాల్గొన్నారని అనుమానంతో టీటీడీ విజిలెన్స్ అధికారులు ఏప్రిల్ 2023లో పోలీసులకు ఫిర్యాదు చేశారు. అయితే అదే ఏడాది సెప్టెంబర్‌లో లోక్ అదాలత్ ముందు రవికుమార్‌తో రాజీ కుదిరింది. ఈ రాజీ నిర్ణయం చట్టపరంగా ఎంతవరకు సబబు అన్న ప్రశ్నలు మొదలయ్యాయి.స్థానిక జర్నలిస్టు శ్రీనివాసులు హైకోర్టులో పిటిషన్ వేసి, ఈ చోరీపై సీఐడీ దర్యాప్తు జరగాలని డిమాండ్ చేశారు. ఆయన వాదన ప్రకారం, పరకామణిలో ఆర్థిక లావాదేవీలు చాలా పెద్దవి కాబట్టి దొంగతనం కేవలం సాధారణ సంఘటన కాదని పేర్కొన్నారు. పిటిషన్ విచారణ తరువాత హైకోర్టు జస్టిస్ రామకృష్ణ, లోక్ అదాలత్ ఇచ్చిన రాజీ ఉత్తర్వులను తాత్కాలికంగా నిలిపివేసి, సీఐడీదే పూర్తిస్థాయి దర్యాప్తు చేయాలని ఆదేశించారు. ముఖ్యంగా ఖజానా రికార్డులు, రాజీ ఒప్పంద పత్రాలు సీజ్ చేయాలని సూచించారు. కానీ ఈ కీలక ఆదేశాలు ఇప్పటివరకు అమలుకాకపోవడంతో సీఐడీ పాత్రపై అనుమానాలు పెరిగాయి.పరకామణి లావాదేవీలు ప్రజల విరాళాలతో నడుస్తున్నందున, ఆ నిధుల భద్రతపై ఉన్నతస్థాయి పర్యవేక్షణ ఉండాల్సిందే. కానీ ఈ ఘటన తరువాత టీటీడీ అంతర్గత వ్యవస్థలో పారదర్శకత ఎంతవరకు ఉందనే ప్రశ్న తలెత్తింది. హైకోర్టు ఆదేశాల అమలులో జాప్యం కొనసాగితే, స్వతంత్ర ఆడిట్ లేదా కోర్ట్రోల్ అధికారి విచారణ అవసరమవుతుందని న్యాయ నిపుణులు సూచిస్తున్నారు. ఇక సీఐడీ తక్షణ చర్యలు చేపడితేనే, దొంగతనం నిజానిజాలు బయటపడే అవకాశముంది.లోక్ అదాలత్ ముందుకు వచ్చిన రాజీ అనేది సాధారణంగా పౌర వివాదాలు లేదా చిన్నారుల హక్కులు లాంటి దావాలలో మాత్రమే అమల్లోకి వస్తుంది. కాని ఇక్కడి విషయం దొంగతనం, పబ్లిక్ ట్రస్ట్ నిధుల దుర్వినియోగం నేపథ్యంలో ఉంది. ఇది క్రిమినల్ నేచర్ కేసు, అంటే రాజీ ద్వారా పూర్తిగా ముగించడం చట్టపరంగా సాధ్యం కాదని న్యాయవేత్తలు స్పష్టం చేస్తున్నారు. హైకోర్టు పరిధిలోకి వచ్చే ఇటువంటి కేసుల్లో, రాజీకి మేజిస్ట్రేట్ ఆమోదం లేదా పబ్లిక్ ప్రాసిక్యూటర్ సూచన తప్పనిసరి. ఈ రెండు శరతులు తీరకపోతే, రాజీ చెల్లుబాటు కాదు.జస్టిస్ రామకృష్ణ తీసుకున్న తాత్కాలిక నిర్ణయం లోక్ అదాలత్ ఉత్తర్వులను నిలిపివేసి, సీఐడీ విచారణను ఆదేశించడం న్యాయపరంగా ప్రజా ప్రయోజన రక్షణ చర్యగా గుర్తించబడింది. ఎందుకంటే ఈ వ్యవహారం ప్రజల విరాళాలకు సంబంధించినది. ఇందులో రాజీ ద్వారా నిందితుడిపై చర్య నిలిపివేయడం పబ్లిక్ ఫండ్ మిస్యూజ్‌ను క్షమించడమే అవుతుంది, ఇది చట్టపరంగా అనుచితం.సీఐడీకి కోర్టు స్పష్టంగా ఖజానా లావాదేవీల రికార్డులు, రాజీ ఆధార పత్రాలు సీజ్ చేయమని ఆదేశించింది. కానీ సీడీ ఆదేశం అమలు చేయకపోవడం న్యాయపరంగా కోర్టు ధిక్కరణ కిందకు వస్తుంది. ఇలాంటి పరిస్థితిలో హైకోర్టు సీఐడీ అధికారులపై కాంటెంప్ట్ ఆఫ్ కోర్టు చర్యలు తీసుకునే అవకాశం ఉంది.

# ఉత్తరభారతంలో పెరుగుతున్న పారిశ్రామిక ప్రముఖులు

ముంబై, అక్టోబరు 15, భారత దేశంలో 2025 సంవత్సరానికి సంపన్నుల జాబితా విడుదలైంది. ఏటా ఫోర్బ్స్ సంస్థ ఈ జాబితాను ప్రకటిస్తుంది.గత కొన్నేళ్లుగా ఈ జాబితాలో ఇద్దరు టాప్ 2లో ఉంటున్నారు. ఇక టాప్ 10లో ఉత్తర భారతీయుల ఆధిపత్యం కొనసాగుతోంది. ముకేశ్ అంబానీ, గౌతమ్ అదానీ వంటి ఉత్తరాది పారిశ్రామిక ప్రముఖులు అగ్రస్థానాల్లో ఉన్నారు. ఇంధన,న్ఫ్రాస్ట్రక్చర్, స్టీల్, టెలికామ్ వంటి రంగాల్లో ఈ వ్యాపారులు దేశ ఆర్థిక వ్యవస్థలో కీలక పాత్ర వహిస్తున్నారు. ఈ ముగ్గురు వ్యాపారులు కలిపి లక్షల కోట్లు విలువ చేసే సంపదను నిర్వహిస్తున్నారు. బిలియనీర్ జాబితాలో మూడో స్థానంలో సావిత్రి జిందాల్, నాలుగో స్థానంలో సునీల్ మిట్టల్, ఐదో స్థానంలో శివ్ నాదార్ వంటి ప్రముఖులు ఉన్నారు.సంపన్నుల జాబితాలో దక్షిణ భారత వ్యాపారులు ఒకరిద్దరే ఉంటున్నారు. టాప్ 20 స్థానాల్లో ఒక్క దక్షిణ భారతీయుడు కూడా లేడు. దీనికి కారణాలు పరిశ్రమలు పరిమితి, పెట్టుబడి వాతావరణం, వ్యవహార సరళి భిన్నత్వం. ముఖ్యంగా పెద్ద పారిశ్రామిక, ఇంధన రంగాలు ఉత్తరాది ప్రాంతాల్లో ఎక్కువగా ఉన్నాయి. దక్షిణాది బ్రాండ్‌లు ఐటీ, మెడికల్, వినోద రంగాల్లో విజయవంతమవుతున్నప్పటికీ, విస్తృత ఆర్థిక శక్తి నిలిచేందుకు పెద్ద పారిశ్రామిక పెట్టుబడులు తక్కువగా ఉండటం వలన ఈ పరిస్థితి నెలకొంది.అయితే ఐటీ హబ్స్, స్టార్టప్‌లు, హెల్త్‌కేర్ వంటి రంగాల్లో దక్షిణాది వ్యాపారులు పెద్ద పురోభాగాన్ని తీసుకున్నారు. కొత్త ఆవిష్కరణలు, డిజిటల్ సేవలు, సాంకేతిక రంగాల్లో వేగంగా ప్రగతిని సాధిస్తున్నారు. ఈ రంగాల్లో పెరుగుదలతో సమీప భవిష్యత్తులో వారి ప్రాధాన్యత మరింత పెరుగుతుందని అంచనా వేస్తున్నారు.ఉత్తర భారత దేశం ఒక వైపు అగ్రి?ఇండస్ట్రీ, ఎనర్జీ,న్ఫ్రాస్ట్రక్చర్ రంగాల్లో గొప్ప నిపుణత కలిగి ఉంది. కొన్ని రాష్ట్రాలు (ఉత్తర ప్రదేశ్, మహారాష్ట్ర, హిమాచల్) భారీ పారిశ్రామిక కేంద్రాలు. రిలయన్స్, అద్దానీ గ్రూప్ వంటి దిగ్గజ సంస్థల కేంద్రాలు ఈ ప్రాంతంలో ఉండటం ఈ ప్రాంత ఆర్థిక శక్తిని ప్రతిబింబిస్తుంది. టెలికామ్యునికేషన్, బటాయిల్, స్టీల్, మైనింగ్ రంగాలు ఉత్తరాదిలో బలంగా ఉన్నాయి.పశ్చిమ భారత ప్రాంతాలు (గుజరాత్, మహారాష్ట్ర) వినియోగ వస్త్రాలు, రసాయనాలు, ఆటోమోటివ్, పవర్ ఉత్పత్తి రంగాల్లో ఆశ్చర్యకరమైన అభివద్ధి సాధించాయి. గుజరాత్ వాణిజ్య కేంద్రం, మహారాష్ట్ర ముంబై ఫైనాన్షియల్ హబ్‌గా ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో ప్రముఖ స్థానం దక్కించుకున్నాయి.ఇస్టర్న్ ప్రాంతం (పశ్చిమ బెంగాల్, ఒడిశా, భువనేశ్వర్) ఇంధన, సహజ వనరుల సేకరణ, త్రైవతి ప్రాసెసింగ్ రంగాల్లో విశేష ప్రగతి సాధించి, భారతదేశ ఆర్థిక విస్తృతిని విస్తరించడంలో సహకరిస్తుంది. ఇక్కడ పారిశ్రామిక సంస్థల పునఃసంస్కరణలు, ఆధునిక దిగుమతులు ప్రాప్తి చెందుతున్నాయి.భారత ఆర్థిక రంగం వివిధ రాష్ట్రాల్లో విభిన్న రంగాలు అధిపతులుగా నిలుస్తూ, దేశ అభివృద్ధికి దోహదపడుతోంది. ఉత్తరాది పరిశ్రమలు, పశ్చిమాది వాణిజ్యం, దక్షిణాది సాంకేతికత, ఇటీవలి స్టార్టప్ సంస్కృతులు భారత ఆర్థిక వృద్ధికి భాగస్వామ్యమవుతున్నాయి. 2025లో భారతదేశపు ధనవంతుల సంపద మొత్తం 1 ట్రిలియన్ డాలర్ల చుట్టూ ఉండగా, గత సంవత్సరం తో పోలిస్తే 9% తక్కువగా నమోదైంది. ఈ తగ్గుదల స్టాక్ మార్కెట్ చిరకాల ఒత్తిళ్లు కారణంగా కలిగింది. ఐటీ, ఇంధన, వాణిజ్య రంగాల్లో రూపాయిలో మిశ్రమ ప్రభావాలు కనిపిస్తున్నాయి.

# నేడు ప్రపంచ ఆహార దినోత్సవం




పపంచ ఆహార దినోత్సవంను ప్రతి సంవత్సరం ప్రపంచం మొత్తం అక్టోబరు 16 తేదిన జరుపుకుంటారు. దీనికి కారణం 1945 సంవత్సరం అక్టోబరు 16వ తేదిన ఐక్యరాజ్యసమితి యొక్క ఆహార మరియు వ్యవసాయక సంస్థ స్థాపించబడింది. ఈ సంస్థను ఆంగ్లంలో ఎఫ్ఏఓ ఎఫ్ఏఓ అంటారు. ఎఫ్ఏఓ అనగా ఫుడ్ అండ్ అగ్రికల్చర్ ఆర్గనైజేషన్. ఈ సంస్థ గౌరవార్థం ఈ సంస్థ ఏర్పడిన అక్టోబరు 16 తేదిని ప్రపంచ ఆహార దినోత్సవంగా నిర్ణయించారు. ఈ దినోత్సవాన్ని ప్రపంచ ఆహార కార్యక్రమంతో సహా ఆహార భద్రతకు సంబంధించిన అనేక ఇతర సంస్థలు విస్తృతంగా జరుపుకుంటున్నాయి. ఈ ప్రపంచ ఆహార దినోత్సవ కార్యక్రమాన్ని మొదటిసారి 1981 లో జరుపుకున్నారు. అప్పటి నుంచి ప్రతి సంవత్సరం ఈ దినోత్సవం రోజున ఆహార భద్రతకు సంబంధించిన ఒక్కో సందేశాన్నిస్తున్నారు.మనిషి ప్రాథమిక అవసరాల్లో అతిముఖ్యమైనది ఆహారము . రుచులు , రకాల్ని పక్కనపెడితె తిండిలేనిదే మనుగడ అనేది ఉండదు . ఆహారలేమితో అనేక రకాల జబ్బులు తప్పవు.ఐరాస ఆహర-వ్యవసాయక సంస్థ (ఎఫ్ఎఓ) వ్యవస్థాపక దినమైన 1945 అక్టోబరు 16 వతేదీని ప్రతి యేటా ప్రపంచ ఆహార దినోత్సవంగా జరుపుకోవాలని నిర్ణయించినది . దీనిని మొదటి సారి 1981 లో జరుపుకున్నారు. ప్రపంచ ఆహార దినోత్సవం నవంబర్ 1979లో జరిగిన సంస్థ యొక్క 20వ జనరల్ కాన్ఫరెన్స్‌లో ఎఫ్ఏఓ యొక్క సభ్య దేశాలచే స్థాపించబడింది. మాజీ హంగేరియన్ వ్యవసాయం మరియు ఆహార మంత్రి డాక్టర్ పాల్ రోమానీ నేతృత్వంలోని హంగేరియన్ ప్రతినిధి బృందం 20వ సెషన్‌లో క్రియాశీల పాత్ర పోషించింది. ఎఫ్ఏఓ కాన్ఫరెన్స్ మరియు డబ్ల్యూఎఫ్పీ ప్రపంచవ్యాప్తంగా జరుపుకునే ఆలోచనను సూచించింది. పేదరికం మరియు ఆకలి వెనుక ఉన్న సమస్యలపై అవగాహన పెంచడం ద్వారా 150 కంటే ఎక్కువ దేశాలలో ఇది ప్రతి సంవత్సరం గమనించబడింది. 1981 నుండి, ప్రపంచ ఆహార దినోత్సవం చర్యకు అవసరమైన ప్రాంతాలను హైలైట్ చేయడానికి మరియు సాధారణ దృష్టిని అందించడానికి ప్రతి సంవత్సరం విభిన్న థీమ్‌ను స్వీకరించింది. ఎఫ్ఏఓ వార్షికోత్సవాన్ని స్మరించుకోవడానికి మరియు ప్రచారం చేయడానికి ప్రతి సంవత్సరం ప్రపంచ ఆహార దినోత్సవ పతకాలను జారీ చేసింది.చాలా ఇతివృత్తాలు వ్యవసాయం చుట్టూ తిరుగుతాయి ఎందుకంటే వ్యవసాయంలో పెట్టుబడి మాత్రమే - విద్య మరియు ఆరోగ్యానికి మద్దతుతో - ఈ పరిస్థితిని మలుపు తిప్పుతుంది. ఆ పెట్టుబడిలో ఎక్కువ భాగం ప్రైవేట్ రంగం నుండి రావాలి , ప్రభుత్వ పెట్టుబడి కీలక పాత్ర పోషిస్తుంది, ప్రత్యేకించి ప్రైవేట్ పెట్టుబడిపై దాని సులభతరం మరియు ఉత్తేజపరిచే ప్రభావాన్ని దృష్టిలో ఉంచుకుని.అనేక అభివృద్ధి చెందుతున్న దేశాల ఆర్థిక వ్యవస్థలలో చోదక శక్తిగా వ్యవసాయానికి ప్రాముఖ్యత ఉన్నప్పటికీ, ఈ కీలక రంగం పెట్టుబడికి తరచుగా కొరతగా ఉంది. ప్రత్యేకించి, వ్యవసాయానికి విదేశీ సహాయం గత 20 సంవత్సరాలలో గణనీయమైన క్షీణతను చూపించింది.1981: ఆహారానికి మొదటి స్థానం1982: ఆహారం మొదట వస్తుంది,1983: ఆహార భద్రత,1984: వ్యవసాయంలో మహిళలు,1985: గ్రామీణ పేదరికం,1986: మత్స్యకారులు మరియు మత్స్యకార సంఘాలు,1987: చిన్న రైతులు,1988: గ్రామీణ యువత,1989: ఆహారం మరియు పర్యావరణం,1990: భవిష్యత్తు కోసం ఆహారం,1991: జీవితానికి చెట్లు,1992: ఆహారం మరియు పోషణ,1993: ప్రకృతి వైవిధ్యాన్ని పెంపొందించడం,1994: జీవానికి నీరు,1995: అందరికీ ఆహారం,1996: ఆకలి మరియు పోషకాహార లోపంతో పోరాటం,1997: ఆహార భద్రతలో పెట్టుబడి,1998: మహిళలు ప్రపంచాన్ని పోషించారు, 1999: ఆకలికి వ్యతిరేకంగా యువత, 2000: ఆకలి నుండి విముక్తి పొందిన సహస్రాబ్ది, 2001: పేదరికాన్ని తగ్గించడానికి ఆకలితో పోరాడండి, 2002: నీరు: ఆహార భద్రతకు మూలం, 2003: ఆకలికి వ్యతిరేకంగా అంతర్జాతీయ కూటమి కోసం కలిసి పని చేయడం, 2004: ఆహార భద్రత కోసం జీవవైవిధ్యం, 2005: వ్యవసాయం మరియు సాంస్కృతిక సంభాషణ, 2006: ఆహార భద్రత కోసం వ్యవసాయంలో పెట్టుబడి, 2007: ఆహార హక్కు, 2008: ప్రపంచ ఆహార భద్రత: వాతావరణ మార్పు మరియు బయోఎనర్జీ యొక్క సవాళ్లు, 2009: సంక్షోభ సమయాల్లో ఆహార భద్రతను సాధించడం, 2010: ఆకలికి వ్యతిరేకంగా యునైటెడ్, 2011: ఆహార ధరలు – సంక్షోభం నుండి స్థిరత్వం వరకు, 2012: వ్యవసాయ సహకార సంఘాలు – ప్రపంచానికి ఆహారం అందించడంలో కీలకం, 2013: ఆహార భద్రత మరియు పోషణ కోసం సస్టైనబుల్ ఫుడ్ సిస్టమ్స్, 2014: కుటుంబ వ్యవసాయం : "ప్రపంచానికి ఆహారం ఇవ్వడం, భూమిని చూసుకోవడం,2015: "సామాజిక రక్షణ మరియు వ్యవసాయం: గ్రామీణ పేదరికం యొక్క చక్రాన్ని విచ్ఛిన్నం చేయడం ", 2016: వాతావరణ మార్పు : "వాతావరణం మారుతోంది. ఆహారం మరియు వ్యవసాయం కూడా తప్పనిసరి", 2017: వలసల భవిష్యత్తును మార్చండి . ఆహార భద్రత మరియు గ్రామీణాభివృద్ధిలో పెట్టుబడి పెట్టండి, 2018: "మన చర్యలు మన భవిష్యత్తు, 2030 నాటికి ప్రపంచ ఆకలిని అంతం చేయడం సాధ్యం", 2019: "మా చర్యలు మా భవిష్యత్తు, జీరో హంగర్ వరల్డ్ కోసం ఆరోగ్యకరమైన ఆహారం", 2020: "ఎదుగు, పోషణ, నిలకడ. కలిసి", 2021: "ఆరోగ్యకరమైన రేపటి కోసం ఇప్పుడు సురక్షితమైన ఆహారం", 2022: "ఎవరినీ వదిలిపెట్టవద్దు", 2023: "నీరు ప్రాణం, నీరు ఆహారం",2024 "మెరుగైన జీవితం మరియు భవిష్యత్తు కోసం ఆహార హక్కు",2025 ప్రపంచ ఆహార దినోత్సవం యొక్క థీమ్ "మంచి ఆహారం మరియు మెరుగైన భవిష్యత్తు కోసం చేతులు కలుపుదాం"అప్పటి నుంచి క్రమం తప్ప కుండా ప్రతి సంవత్సరం ఒక్కో సందేశాన్ని ఇది ముందుకు తెస్తుంది.150కి పైగా దేశాల్లో, ఈవెంట్‌లు ప్రపంచ ఆహార దినోత్సవాన్ని సూచిస్తాయి.

ఇటీవలి సంవత్సరాలలో ప్రపంచవ్యాప్తంగా జరిగిన ఈవెంట్‌ల ఉదాహరణలు జాబితా చేయబడ్డాయి.1945లో ఐక్యరాజ్యసమితి యొక్క ఎఫ్ఏఓ స్థాపించబడిన తేదీని పురస్కరించుకుని ప్రపంచ ఆహార దినోత్సవాన్ని జరుపుకుంటారు. ఇది భారతదేశంలో కూడా అనుసరించబడుతుంది.



# కవితది ఉద్యమ పార్టీయేనా..

హైదరాబాద్, అక్టోబరు 15, కల్వకుంట్ల కవితను బీఆర్ఎస్ నుంచి సస్పెండ్ చేయడంతో భవిష్యత్ కార్యాచరణపై ఆమె తన సన్నిహితులతో చర్చించినట్లు తెలిసింది. తనను బీఆర్ఎస్ లోకి తిరిగి తీసుకోవాలని ప్రయత్నించినా తాను చేరబోనని ప్రకటించిన కవిత ప్రస్తుతం పూర్తి స్థాయి జాగృతి నేతగా మారిపోయారు. ఎమ్మెల్సీ పదవికి చేసిన రాజీనామాను ఆమోదించినా ఆమోదించకపోయినా ఆ పదవి లేనట్లుగానే ఉన్నారు. ఇప్పుడు తెలంగాణ జాగృతిని బలోపేతం చేసుకునేందుకు కార్యవర్గాన్ని నియమించుకుంటూ వెళు తును?నారు. . జిల్లాల వారీగా క్షేత్రస్థాయిలో క్యాడర్ ను రెడీ చేసుకుంటున్నారు. అయితే ఇప్పటి వరకూ ఆమె జాగృతిని రాజకీయ పార్టీగా ప్రకటించలేదు. అలాగే జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక పోటీకి కూడా దూరంగా ఉన్నట్లు కనపడుతుంది.తెలంగాణ జాగృతిలో ముఖ్యమైన నాయకులు ఎన్నికల కోసం ఎదురు చూపులు చూస్తున్నారు. తెలంగాణ జాగృతి నుంచి పోటీ చేసి స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలవవచ్చని వారు అంచనా వేసుకుని కవిత వెంట తిరుగుతున్నారు. అదే సమయంలో తెలంగాణ జాగృతి సంస్థలో పదవులన్నింటినీ మైనార్టీలు, గిరిజనులకే కేటాయిస్తున్నారు. ప్రధాన పదవుల్లో వారినే నియమిస్తుండటంతో కవిత లక్ష్యం వేరేలా ఉందా? అన్న సందేహం తలెత్తుతుంది. ఇంత కాలం వారికి ఏ పార్టీలోనూ రాజకీయ ప్రాధాన్యత దక్కడంలేదని అంటున్నారు. అందుకే తాను ప్రాధాన్యం ఇస్తున్నానని కవిత చెబుతున్నప్పటికీ బీసీ రిజర్వేషన్ల ఉద్యమం కోసం తాను పని చేస్తానని కల్వకుంట్ల కవిత పదే పదే ప్రకటించుకుంటున్నారు. అయితే తెలంగాణ జాగృతి సంస్థను కేవలం ఉద్యమ సంస్థగానే ఉంచుతారా? రాజకీయ పార్టీగా ప్రకటిస్తారా? అన్న చర్చ వారి అనుచరుల్లో ప్రారంభమయింది. ఇప్పటి వరకూ కల్వకుంట్ల కవిత కాంగ్రెస్, బీజేపీలపై విమర్శలు చేస్తున్నారే తప్పించి బీఆర్ఎస్ నాయకత్వంపై మాత్రం ఒక్క మాట కూడా మాట్లాడటం లేదు. అలాగని గత కొద్ది రోజుల నుంచి హరీశ్ రావు, సంతోష్ రావు వంటి వారిపై కూడా విమర్శలకు దూరంగా ఉంటూ వస్తున్నారు. ఈ విషయాలన్నీ బేరీజు వేసుకుని కల్వకుంట్ల కవితకు తిరిగి బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ నుంచి పిలుపు వచ్చే అవకాశముందని అంటున్నారు. రాజకీయ పార్టీగా ప్రకటించి ఉంటే కల్వకుంట్ల కవితపై కొంత నమ్మకం ఉండేదని, అలా కాకుండా ఇంకా ఉద్యమ సంస్థగానే ఉంచడంతో బీఆర్ఎస్ వ్యూహంలో భాగంగానే జరుగుతుందా? అన్న అనుమానాలు మాత్రం అందరిలోనూ కలుగుతున్నాయి.

# రిజర్వేషన్లు తేలిన తర్వాతే ఎన్నికలు

హైదరాబాద్, అక్టోబరు 15, హైకోర్టు బ్రేక్ వేసినా, బీసీ రిజర్వేషన్ల విషయంలో వెనక్కు తగ్గేదే లేదంటోంది తెలంగాణ ప్రభుత్వం. తాజాగా సుప్రీం కోర్టులో స్పెషల్ లీవ్ పిటీషన్ దాఖలు చేసింది. తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఇచ్చిన జీవో నెంబర్ 9పై ఇటీవల హైకోర్టు స్టే విధించిన విషయం తెలిసిందే. పూర్తి ఆర్డర్ కాపీని పరిశీలించిన తరువాత ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఇప్పుడున్న పరిస్థితుల్లో బీసీలకు 42శాతం రిజర్వేషన్లు ఇవ్వకుండా స్థానిక ఎన్నికలకు వెళితే పరువుపోవడం ఖాయమనే అభిప్రాయంలో హస్తం నేతలున్నట్లు సమాచారం. అలా అని స్థానికసంస్థల ఎన్నికలను వాయిదా వేస్తే కేంద్రం నుంచి రావాల్సిన నిధులు విషయంలో నష్టపోతామనే ఆలోచనలో ఉన్నట్లు తెలుస్తోంది.బీసీలకు 42శాతం రిజర్వేన్ల హామిలో భాగంగా అధికారంలోకి వచ్చిన వెంటనే కులగణన సర్వే చేపట్టారు. అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన సర్వే నివేదిక ఆధారంగా రాష్ట్రంలో బీసీలు 57.6శాతం ఉన్నట్లు లెక్కలు తేల్చారు. ఈ లెక్కల ఆధారంగానే 42శాతం రిజర్వేషన్లు కేటాయిస్తూ జీవో9 విడుదల చేశారు. ఇంతా చేసీ ఇప్పుడు హైకోర్టు తీర్పుతో ఆగిపో?తే , చేసిందంతా వృథా అని ప్రభుత్వం భావిస్తున్నట్లు తెలుస్తోంది. ఒక్కమాటలో చెప్పాలంటే ఎన్నికలకు వెళితే రిజర్వేషన్ల తంటా, కాదని వదిలేస్తే నిధుల కొరత. ఇవి రెండూ కాకుండా ముచ్చటా మూడో ఆప్షన్ బెస్ట్ అని భావించింది రేవంత్ సర్కార్. సుప్రీం కోర్టులో స్పెషల్ లీవ్ పిటీషన్ వేయడం ద్వారా హైకోర్టు ఇచ్చిన స్టే ఎత్తివేయడంతోపాటు 42శాతం రిజర్వేషన్లతో ఎన్నికలు నిర్వహించే?ందుకు వ్యూహా?త్మకంగా ముందుకెళుతోంది.ఏం చేద్దాం.. సుప్రీం కో?ర్టులో మళ్లీ ఎదురుదెబ్బ తగలకుండా ఎలా ముందుకెళదామంటూ తాజాగా జూమ్ మీటింగ్ నిర్వహించారు సీఎం, మంత్రులు, పార్టీ ముఖ్యనేతలు. ఈ సమావేశంలో తీసుకున్న నిర్ణయా?ల్లో భాగంగా ఈరోజు పీసీసీ ఛీఫ్ తోపాటు ఇద్దరు మంత్రులు ఢిల్లీ వెళ్లారు. ఇప్పటికే అడ్వకేట్ జనరల్ తోపాటు న్యాయనిపుణులతో చర్చించిన తరువాత హైకోర్టు తీర్పుపై ఆగాల్సిన అవసరం లేదని భావించినట్లు సమాచారం. రాష్ట్రంలో స్థానిక ఎన్నికల నిర్వహణలో సుప్రీం కోర్టుకు వెళ్లడం సరైన నిర్ణయమని న్యాయనిపుణులు ఇచ్చిన సలహాల ఆధారంగా స్పెషల్ లీవ్ పిటీషన్ దాఖలు చేసినట్లు తెలుస్తోంది. ఎస్సీ 15, ఎస్టీ 10 ,బీసీలకు 25 శాతం రిజర్వేషన్లు ఇస్తూ స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించుకోవచ్చని హైకోర్టు స్పష్టం చేసిన విషయం తెలిసిందే. అయితే ఈరోజు స్పెషల్ లీవ్ పిటీషన్ పై సుప్రీం కోర్టు ఎలా స్పందిస్తో చూసిన తరువాత , సుప్రీం తీర్పుపై ఈనెల 16వ తేదిన మంత్రివర్గ సమావేశం ఏర్పాటు చేసి, తదుపరి కార్యచరణపై చర్చించాలని భావిస్తోంది. అన్ని కులాలకు కలపి 50శాతంకు మంచి రిజర్వే?షన్లు దాటరాదని అనేక కేసుల్లో ఇప్పటికే సుప్రీం కోర్టు తెలిపింది. అయితే బీసీలకు రిజర్వేషన్లు పెంచే క్రమంలో కమిషన్ ఏర్పాటు చేయడం, బీసీ లెక్కలు సర్వే ఆధా?రంగా తేల్చడం ఇక్కడి వరకూ పద్ధతి ఫాలో అయిన ప్రభుత్వం , మూడో చిక్కుముడి వద్దే ప్రస్తుతం ఆగిపోంది. అదే కొత్త రిజర్వేషన్ల మొత్తం ఏకంగా 67శాతానికి చేరుతున్నాయి. 50శాతం దాటకూడదని సుప్రీం చెప్పింది. ఈ చిక్కుముడి వీడేందుకు న్యాయసలహాలను తీసుకుని , తమ వాదనలు సుప్రీం సమర్ధించే లెక్కలతో ఈసారి పక్కాగా ముందుకెళుతోంది తెలంగాణ ప్రభుత్వం.ఇదిలా ఉంటే అధికార పార్టీ బీసీ నేతలల్లో మాత్రం స్థానిక ఎన్నికలకు వెళ్లామంటే అది బీసీలకు 42శాతం రిజర్వేషన్లతోనే అనే పట్టుదల కనిపిస్తోంది. లేదంటే ఇంతా చేసి ఇతర పార్టీలకు విమర్శనాస్త్రాలు మనమే ఇచ్చినట్లవుతుందని భావిస్తున్నారు.రిజర్వేషన్లపై ప్రభుత్వం పాట్లు ఇలా ఉంటే, స్థానిక ఎన్నికలు ఆపాల్సిన పనిలేదని, 42శాతంలో బీసీలకు ఇప్పటికే ఉన్న 25శాతం రిజర్వేషన్లు కొనసాగిస్తూ మిగతా 17శాతం జనరల్ కేటాయించి ఎన్నికలు నిర్విహించుకోవచ్చని హైకోర్టు తీర్పులో స్పష్టం చేసిన నేపధ్యంలో ఎన్నికల కమిషన్ ముందుకెళ్లే అవకాశాలు ఎక్కువగా కనిపిస్తున్నాయి. ఇప్పటికే స్థానిక ఎన్నికల నిర్వహణ ఆలస్యం జరుగుతోందనే ఆరోపణలు వెల్లువెత్తున్నాయి. ఇంకా మరిం సాగదీయడం సరికాదని భావించిన ఎన్నికల సంఘం హైకోర్టును సంప్రదించిన తరువాత ఎన్నికల ప్రక్రియ తిరిగి ప్రారంభించే అవకాశాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి.

# జూబ్లీహిల్స్ లో మాస్ నామినేషన్స్...

హైదరాబాద్, అక్టోబరు 15, విశ్వనగరంగా ఎదుగుతున్న హైదరాబాద్ మహా నగరానికి మరో మణిహారంగా రీజినల్ రింగ్ రోడ్డును ఏర్పాటు చేయాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంకల్పించాయి. ఆర్‌ఆర్‌ఆర్ ఉత్తర భాగం సంగారెడ్డి, నర్సాపూర్, తూప్రాన్, జగదేవపూర్, ప్రజ్ఞాపూర్, గజ్వేల్, భువనగిరి మీదుగా చౌటుప్పల్ వరకు ఆరు ప్యాకేజీల్లో 161 కిలోమీటర్ల మేర సాగనుంది. దక్షిణ భాగం చౌటుప్పల్ నుంచి ఆమనగల్, షాద్‌నగర్, చేవెళ్ల మీదుగా సంగారెడ్డి వరకు (189 కిలోమీటర్లు) నిర్మాణం కానుంది. ఉత్తర, దక్షిణ భాగాలు కలిపి 340 కిలోమీటర్ల మేర రీజనల్ రింగ్ రోడ్డు నిర్మాణం కానుంది.రీజినల్ రింగు రోడ్డు నిర్మాణంతో భూములను కోల్పోతున్న రైతులు తీవ్ర ఆందోళన చెందుతున్నారు. రీజనల్ రింగ్ రోడ్డు అలైన్మెంట్‌ను మార్చడంతో పాటు నష్టపరిహారాన్ని కూడా పెంచాలని డిమాండ్‌తో ట్రిపుల్ ఆర్ బాధిత రైతులు ఆందోళన బాట పట్టారు. ముఖ్యంగా..రింగు రోడ్డు అలైన్‌మెంట్‌ను ప్రస్తుత ఓఆర్‌ఆర్ నుంచి సుమారు 60 కిలోమీటర్ల దూరంలోకి మార్చాలని డిమాండ్ చేస్తున్నారు. రైతులు తాము తరతరాల నుంచి సాగు చేసుకుంటున్న భూములు, ఇళ్లను కోల్పోతున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అలైన్మెంట్‌కు సంబంధించిన ఇటీవల హెచ్ఎండిఏ విడుదల చేసిన నోటిఫికేషన్‌పై రైతులు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. హెచ్ఎండీఏ కార్యాలయం ఎదుట బాధిత రైతులు ఆందోళనలు కూడా చేశారు. అయినా ప్రభుత్వం నుంచి ఎలాంటి స్పందన లేదు.జూబ్లీహిల్స్ ఉపఎన్నిక నామినేషన్ల స్వీకరణ 13వ తేదీ నుండి 21వ తేదీ వరకు ఉంది. ఇప్పటికే నామినేషన్ల స్వీకరణ ప్రారంభమైంది. రాష్ట్రానికి ట్రిపుల్ ఆర్ లైఫ్‌లైన్ కానుందని ప్రభుత్వం అంటుండగా, బాధిత రైతులు మాత్రం తమ డెత్‌లైన్‌గా భావిస్తున్నారు. గత అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల్లో.. ట్రిపుల్ ఆర్ అలైన్మెంట్‌ను మార్చడంతో పాటు నష్టపరిహారాన్ని కూడా పెంచుతామని కాంగ్రెస్ నేతలు హామీ ఇచ్చారు. అయితే కాంగ్రెస్ ప్రభుత్వంపై బాధిత రైతులు తీవ్ర ఆగ్రహాన్ని వ్యక్తం చేస్తున్నారు. రీజనల్ రింగు రోడ్డు పరిధిలోని అన్ని గ్రామాల్లో జరుగాల్సిన స్థానిక సంస్థల ఎన్నికల్లో భూనిర్వాసితులంతా పెద్ద ఎత్తున నామినేషన్లు వేసి తమ నిరసనను తెలియజేయాలని ప్రణాళికలు రూపొందించారు. అయితే స్థానిక సంస్థల ఎన్నికలు వాయిదా పడడంతో బాధిత రైతులు తమ వ్యూహాన్ని మార్చుకున్నారు. తమ వాణిని బలంగా వినిపించేందుకు జూబ్లీహిల్స్ ఉప ఎన్నికను వేదికగా ఉపయోగించుకోవాలని నిర్ణయించారు. ఈ ఉప ఎన్నికల్లో భూనిర్వాసితులు నామినేషన్లు వేయడం ద్వారా తమ సమస్య తీవ్రతను రాష్ట్ర,జాతీయ స్థాయి దృష్టికి తీసుకెళ్లాలని లక్ష్యంగా పెట్టుకున్నారు.జూబ్లీహిల్స్ ఉపఎన్నికను వేదికగా చేసుకుని ట్రిపులార్ అలైన్‌మెంట్‌తో ఎండగట్టాలనే యోచనలో రైతులు ఉన్నారు. గతంలో ఫ్లోరైడ్ సమస్యను జాతీయ స్థాయి దృష్టికి తీసుకువెళ్లేందుకు 1996 పార్లమెంట్ ఎన్నికల్లో జలసాధన సమితి.. 480 మంది అభ్యర్థులను బరిలో దింపింది. అసాధారణంగా అభ్యర్థులు బరిలో ఉండడంతో నెల రోజులపాటు ఎన్నిక వాయిదా పడింది. గతంలో పసుపు బోర్డు కోసం బీజేపీ ఎంపీ అర్వింద్ కుమార్‌కు వ్యతిరేకంగా నామినేషన్లు వేశారు. ఇదే స్ఫూర్తితో జూబ్లీహిల్స్ ఉపఎన్నికల్లో 200 మంది బాధిత రైతులు నామినేషన్లు వేసేందుకు సన్నాహాలు చేసుకుంటున్నారు. మరోవైపు కేంద్రంలో ఉన్న బీజేపీ, రాష్ట్రంలోని రేవంత్ సర్కారు తమ ఆవేదన అర్థం కావాలంటే ఎన్నికల్లో పోటీ చేయడమే సరైన నిర్ణయంగా భావిస్తున్నారు. భూనిర్వాసితులు ఏకకాలంలో పెద్ద సంఖ్యలో నామినేషన్లు వేయడానికి సిద్ధమవుతుండటం రాష్ట్ర ప్రభుత్వానికి, ఎన్నికల సంఘానికి ఒక సవాలుగా మారే ఛాన్స్ ఉంది. రైతుల సమస్యపై ప్రభుత్వం ఏ విధంగా స్పందిస్తుంది. ఈ నామినేషన్ల ప్రక్రియను ఎలా ఎదుర్కొంటుందనేది ప్రస్తుతం ఉత్కంఠగా మారింది

# గ్రేడ్ మీ ఏఐ సాఫ్ట్ వేర్ తో పేపర్ కరెక్షన్

హైదరాబాద్, అక్టోబరు 15, పాఠశాలల్లో చదువుకునే విద్యార్థుల ఎగ్జామ్ పేపర్ లు దిద్దడం టీచర్ లకు ఒక పరీక్ష లాగా ఉంటుంది. కానీ ఇప్పుడు ఉపాధ్యాయులతో అవసరం లేదు. ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్(ఏఐ) సహకారంతో దిద్దే సాఫ్ట్‌వేర్ ప్రపంచ వ్యాప్తంగా అందుబాటులోకి వచ్చింది. అత్యాధునిక టెక్నాలజీ అందుబాటులోకి వచ్చిన తర్వాత ఎగ్జామ్ పేపర్లను కూడా ఏఐ దిద్దుతుంది. దేశంలోనే మొట్టమొదటిసారిగా హైదరాబాద్ శివారాంపల్లిలోని గాయత్రి హైస్కూల్లో పైలెట్ ప్రాజెక్టు కింద ఏఐ టెక్నాలజీతో ఎగ్జామ్ పేపర్లను దిద్దుతున్నారు.పాఠశాలల్లో విద్యార్థులు రాసే పరీక్ష పత్రాలను ఇక మీదట ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్(ఏఐ) సహకారంతో దిద్దే సాఫ్ట్‌వేర్ ప్రపంచ వ్యాప్తంగా అందుబాటులోకి వచ్చింది. పాఠశాలల్లో పరీక్ష పేపర్లు దిద్దాలంటే ఉపాధ్యాయులకు తలనొప్పిగా ఉండేది. ఎక్కువ సమయం పరీక్షా పేపర్లను దిద్దడానికే కేటాయించాల్సి వస్తుంది. నెల పరీక్షలు మొదలుకొని క్వార్టర్లీ, హాఫ్ ఇయర్లీ, వార్షిక పరీక్షలకు విద్యార్థులు రాసిన పేపర్లు దిద్దాలంటే ఉపాధ్యాయులు చాలా ఇబ్బంది పడేవారు. ప్రస్తుతం మార్కెట్లోకి అత్యాధునిక టెక్నాలజీ అందుబాటు లోకి వచ్చింది. దీంతో ఉపాధ్యాయుల పనిభారం కూడా తగ్గుతోందంటున్నా పాఠశాల నిర్వాహకులు.

ఇందుకోసం లిలిలి.ఆఖీజీటఎవఎ.జీతి.ఇనీఏ అనే టెక్నాలజీని రూపొందించారు. దీని ద్వారా తరగతిలో ఉండే 50 మంది విద్యార్థుల పరీక్ష పత్రాలను రెండు నుంచి ఐదు నిమిషాలలోపు దిద్ది మార్కులు ఇచ్చే విధంగా 'గ్రేడ్ మీ ఏఐ' సాఫ్ట్‌వేర్ పనిచేస్తుంది.

పరీక్ష పత్రాలను దిద్ది మార్కులు వేయడమే కాకుండా, ఎక్కడ తప్పు జరిగింది. ఎలా సరిదిద్దుకోవాలో కూడా ఈ సాఫ్ట్‌వేర్ సూచిస్తుంది. దీని ద్వారా ఉపాధ్యాయులకు విద్యార్థుల పరీక్ష పత్రాలను దిద్దడం ఈజీగా మారింది. శివారాంపల్లిలోని శ్రీగాయత్రి హైస్కూల్లో 'గ్రేడ్ మీ ఏఐ' ద్వారా పరీక్ష పత్రాలను దిద్దే కార్యక్రమాన్ని పైలెట్ ప్రాజెక్టు గా ప్రారంభించారు. విద్యార్థులకు ఇచ్చిన పరీక్ష పత్రాన్ని ఫొటో తీసి అప్లోడ్ చేయాలి. తర్వాత విద్యార్థులు రాసిన జవాబు పత్రాన్ని ఫొటో తీసి అప్ లోడ్ చేస్తే ఒకటి నుంచి రెండు నిమిషాలలోపు జవాబు పత్రాన్ని కరెక్షన్ చేసి మార్కులు ఇస్తుంది. దాంతో పాటు ఎక్కడ పొరపాటు జరిగింది..

ఎలా సరిదిద్దుకోవాలో కూడా సూచిస్తుంది. ఈ విధానం చాలా బాగుందని శ్రీగాయత్రి హైస్కూల్ యాజమాన్యం అంటుంది.

అమెరికాకు చెందిన ఉదయ్ మెహతా సారధ్యంలో అర్యాంచ్ అనే కంపెనీ పేరుతో 'గ్రేడ్ మీ ఏఐ' సాఫ్ట్‌వేర్‌ను అభివృద్ధి చేశారు. ఈ సాఫ్ట్‌వేర్ ద్వారా పరీక్ష పత్రాలను చాలా సులభంగా తక్కువ సమయంలో, తక్కువ ఖర్చుతో దిద్దవచ్చంటున్నారు.

ప్రపంచ దేశాల్లో ఈ విధానం అందుబాటులో ఉంది. భారతదేశంలో కూడా 'గ్రేడ్ మీ ఏఐ'ను విస్తరిస్తున్నట్లు శ్రీగాయత్రి హైస్కూల్ ప్రతినిధులు తెలిపారు

# సాదా బైనామా ప్రక్రియ వేగవంతం

హైదరాబాద్, అక్టోబరు 15, తెలంగాణలో తెల్లకాగితాలపై జరిగిన భూముల క్రమబద్ధీకరణ ప్రక్రియ మళ్లీ ఊపందుకుంది. 2014కు ముందు జరిగిన ఒప్పందాలకు అధికారిక గుర్తింపు లభించనుంది. అయితే పూర్తి ఆధారాలు లేకపోవడం, విక్రేతల అభ్యంతరాలు, ధరల డిమాండ్ వంటి సవాళ్లను రెవెన్యూ అధికారులు ఎదుర్కొంటున్నారు.తెలంగాణ రాష్ట్రంలో తెల్లకాగితాలపై ( సాదాబైనామా ) జరిగిన భూ కొనుగోళ్లను క్రమబద్ధీకరించే ప్రక్రియ మళ్లీ ఊపందుకుంది. దశాబ్దాలుగా పెద్ద సమస్యలో కొనుగోలు చేసిన భూములకు అధికారిక గుర్తింపు లభిస్తుండటంతో లక్షలాది మంది రైతులు, వారి కుటుంబాలు హర్షం వ్యక్తం చేస్తున్నాయి. అయితే సుదీర్ఘ కాలం క్రితం జరిగిన ఈ లావాదేవీలకు సంబంధించి పూర్తిస్థాయి ఆధారాలు చూపడంలో రైతులు ఎదుర్కొంటున్న సవాళ్లు ఇప్పుడు రెవెన్యూ అధికారుల క్షేత్రస్థాయి విచారణను అత్యంత కీలకంగా మార్చాయి.రాష్ట్రవ్యాప్తంగా సుమారు 10 లక్షల ఎకరాలకు సాదాబైనామా ఒప్పందాలు జరిగినట్లు అంచనా. ప్రభుత్వం 2020 అక్టోబరు నుంచి నవంబరు వరకు దరఖాస్తులను స్వీకరించగా.. 8.90 లక్షల అర్జీలు వచ్చాయి. అదే ఏడాది ఆర్వోఆర్-1971 చట్టం రద్దు కావడంతో న్యాయ వివాదం కారణంగా దరఖాస్తుల పరిశీలన నిలిచిపోయింది. ఈ ఏడాది ఆగస్టులో హైకోర్టు దరఖాస్తుల పరిశీలనకు, క్రమబద్ధీకరణకు అనుమతి ఇవ్వడంతో ఈ ప్రక్రియకు మోక్షం లభించింది.ప్రస్తుతం ఆర్వోఆర్ 2025 చట్టం ప్రకారం క్రమబద్ధీకరణ ప్రక్రియ జరుగుతోంది. దీని ప్రకారం, 2014 జూన్ 2వ తేదీకి ముందు తెల్లకాగితాలపై జరిగిన ఒప్పందాలను మాత్రమే పరిగణనలోకి తీసుకుంటున్నారు. భూ భారతి చట్టం సెక్షన్-6 ప్రకారం సాదాబైనామా క్రమబద్ధీకరణ అధికారాలు ఆర్డీవోకు కల్పించారు. తహసీల్దార్లు క్షేత్రస్థాయి విచారణ నిర్వహించి దస్త్రాన్ని ఆర్డీవోకు పంపాల్సి ఉంటుంది. అర్హత ఉన్న వారికి క్రమబద్ధీకరించి పట్టాలు అందజేస్తారు. ఇందులో భాగంగా, కొనుగోలుదారులకు, విక్రయదారులకు నోటీసులు జారీ చేస్తున్నారు.చాలామంది రైతుల వద్ద ఒప్పంద పత్రం మినహా ఇతర పహాణీలు లేదా శిస్తు రసీదులు వంటి పక్కా ఆధారాలు లేవు. 2016 తర్వాత జిల్లాల్లో జమాబంది నిలిచిపోవడంతో పహాణీల్లోనూ సరైన సమాచారం అందుబాటులో లేకుండా పోయింది. చాలాచోట్ల భూములు కొనుగోలుదారుల ఆధీనంలో ఉన్నా, రెవెన్యూ రికార్డుల్లో మాత్రం విక్రయించిన యజమానుల పేర్లే కొనసాగుతున్నాయి. ఉమ్మడి వరంగల్, ఖమ్మం, నల్గొండ, ఆదిలాబాద్ వంటి జిల్లాల్లో ఈ యజమానులు ఇప్పుడు క్రమబద్ధీకరణకు అభ్యంతరం చెబుతున్నారు.

కొనుగోలు జరిగిన తర్వాత యజమానులు చనిపోయిన కేసుల్లో, వారి కుటుంబ సభ్యులు భూముల క్రమబద్ధీకరణపై అభ్యంతరాలు వ్యక్తం చేస్తున్నారు. భూముల ధరలు భారీగా పెరిగిన కొన్ని ప్రాంతాల్లో, రికార్డుల్లో యజమానులుగా ఉన్న వ్యక్తులు క్రమబద్ధీకరణకు సహకరించడానికి ఎకరాకు కొంత ధర ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నట్లు తెలుస్తోంది. ఈ క్లిష్ట పరిస్థితుల్లో, రెవెన్యూ అధికారులు సాక్షుల వాంగ్మూలం తీసుకోవడం, క్షేత్రస్థాయి పరిశీలన ద్వారా వాస్తవాలను నిర్ధారించడంపైనే ఆధారపడి ఉన్నారు. ఈ క్రమబద్ధీకరణ ప్రక్రియ లక్షలాది మంది రైతులకు అధికారిక హక్కులు కల్పించడంలో ఎంత వరకువిజయవంతమవుతుందోవేచి చూడాలి.

# కొత్త ఇంచార్జ్ రచ్చ

నల్గొండ, అక్టోబరు 15, కాంగ్రెస్ సీనియర్ నేత రాంరెడ్డి దామోదర్ రెడ్డి మరణం తర్వాత సూర్యాపేట నియోజక వర్గ ఇన్‌చార్జ్ పదవి కోసం కాంగ్రెస్‌లో ఆధిపత్య పోరు మొదలైంది. రాంరెడ్డి దామోదర్ రెడ్డి కుమారుడు సర్వోత్తమ్ రెడ్డిని సూర్యాపేట నియోజక వర్గ ఇన్‌చార్జ్‌గా ప్రకటించాలని ఆయన అనుచరులు కోరుతున్నారు. ఆఅఆ అధ్యక్ష ఎన్నికల కోసం ఎఐఅఅ పరిశీలకులు తెలంగాణలో పర్యటిస్తున్నారు. ఈ నేపథ్యంలో సర్వోత్తమ్ రెడ్డిని సూర్యాపేట ఇన్‌చార్జ్‌గా ప్రకటించాలని కోరుతూ రెండు రోజుల క్రితం గాంధీభవన్‌లో ఆయన అనుచరులు ఫ్లెక్సీలు ఏర్పాటు చేశారు.ఇటీవల రాంరెడ్డి దామోదర్ రెడ్డి సంస్మరణ సభలో పాల్గొన్న సీఎం రేవంత్ రెడ్డి ఆ కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ, ప్రభుత్వం అండగా ఉంటుందని హామీ ఇచ్చారు.అయితే సర్వోత్తమ్ రెడ్డి వర్గానికి పోటీగా పటేల్ రమేష్ రెడ్డి అనుచరులు గాంధీభవన్‌లో ఫ్లెక్సీలు ఏర్పాటు చేశారు అసెంబ్లీ ఎన్నికల్లో చివరి నిముషం వరకు సూర్యాపేట టికెట్ కోసం ప్రయత్నించినా పటేల్ రమేష్ రెడ్డికి దక్కలేదు. ఆయన స్థానంలో రాంరెడ్డి దామోదర్ రెడ్డికి టికెట్ దక్కినా ఆయన గెలవలేకపోయారు. రెండుసార్లు ఎంపీ, ఎమ్మెల్యే టికెట్లను త్యాగం చేసిన.. పటేల్ రమేష్ రెడ్డికి ఇన్‌చార్జ్ ఇవ్వాలని అనుచరులు గాంధీభవన్‌లో ఫ్లెక్సీలు ఏర్పాటు చేశారు. ఈ నేపథ్యంలో సూర్యాపేట ఇన్‌చార్జ్‌గా ఎవరిని నియమిస్తారనే అంశం ఆసక్తికరంగా మారింది.

# ఎన్ హెచ్ పై హ్యామ్ పద్ధతిలో రోడ్లు

హైదరాబాద్, అక్టోబరు 15, తెలంగాణ రహదారుల అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం పెద్ద ఊపిరి నింపింది. హ్యామ్ విధానంలో పలు కొత్త జాతీయ రహదారుల నిర్మాణానికి ఆమోదం తెలిపింది. మొత్తం రూ.25,661 కోట్ల వ్యయంతో రాష్ట్రవ్యాప్తంగా 431 కిలోమీటర్ల మేర రహదారులు నిర్మించనున్నారు. ఈ ప్రాజెక్టుల్లో కేంద్రం 40 శాతం, నిర్మాణ సంస్థలు 60 శాతం నిధులు వెచ్చించనున్నాయి.కేంద్రం దేశవ్యాప్తంగా 124 జాతీయ రహదారుల నిర్మాణాన్ని ఆమోదించింది. మొత్తం రూ.3.45 లక్షల కోట్లతో 6,376 కిలోమీటర్ల రహదారుల పనులు చేపట్టే ప్రణాళిక రూపొందించారు. వీటిలో తెలంగాణకు చెందిన ఐదు ప్రధాన మార్గాలకు చోటు దక్కింది.అర్మూర్?జగిత్యాల, జగిత్యాల?మంచిర్యాల్ మార్గాలను నాలుగు లేన్లుగా విస్తరించనున్నారు. అలాగే జగిత్యాల?కరీంనగర్ మధ్య రహదారి విస్తరణ కూడా ఈ జాబితాలో ఉంది. హైదరాబాద్ ట్రిపుల్ ఆర్, హైదరాబాద్?పనాజీ సెక్షన్‌లోని మహబూబ్ నగర్ నుంచి రాయచూర్ వరకు ఉన్న ఎన్‌హెచ్?167 రహదారికి కూడా నిధులు కేటాయించారు.

హైదరాబాద్ రీజనల్ రింగ్ రోడ్ నిర్మాణానికి రూ.15,627 కోట్ల నిధులు మంజూరయ్యాయి. ఈ 160 కిలోమీటర్ల రహదారిని జాతీయ రహదారిగా గుర్తించి ఎన్‌హెచ్?161ఏఏగా నిర్ణయించారు.మహబూబ్ నగర్ నుంచి కర్ణాటక సరిహద్దులోని గూడెబల్లూరు వరకు 80 కిలోమీటర్ల మార్గాన్ని రూ.2,662 కోట్లతో ఫోర్ లేన్‌గా విస్తరించనున్నారు. జగిత్యాల?మంచిర్యాల్ రహదారికి రూ.2,550 కోట్లు, అర్మూర్?జగిత్యాల రహదారికి రూ.2,338 కోట్లు, జగిత్యాల?కరీంనగర్ రహదారికి రూ.2,384 కోట్ల నిధులు కేటాయించారు.ఈ ప్రాజెక్టులు పూర్తయితే రాష్ట్ర రవాణా వ్యవస్థలో పెద్ద మార్పు రానుంది. ముఖ్యంగా హైదరాబాద్ పరిసర రహదారులు విస్తరించడంతో ట్రాఫిక్ ఒత్తిడి తగ్గే అవకాశం ఉంది. పరిశ్రమలు, వ్యవసాయం, పర్యాటక రంగాలకు కూడా ఈ రహదారులు కొత్త అవకాశాలను తెరుస్తాయని నిపుణులు అభిప్రాయపడుతున్నారు.

### ఎర్ర చందనం దుంగలను రవాణా చేస్తున్న కారుకి ప్రమాదం

### నిందితులు పరారీ

పుతలపట్టు నియోజకవర్గం ఎర్ర చందనం తరలిస్తున్న కారు ద్విచక్ర వాహనాన్ని ఢీ కొట్టి పల్టీలు కొట్టి లోయలో పడింది. కారులో 9 ఎర్రచందనం దుంగలు, కారును వదిలి నిందితులు పారిపోయారు. చిత్తూరు జిల్లా బంగారుపాళ్యం మండలం పలమనేరు చిత్తూరు జాతీయ రహదారిపై కాటప్పగారిపల్లె రోడ్డు సమీపంలో బుధవారం ఉదయం ఘటన జరిగింది. డివైడర్ను ఢీ కొట్టి రోడ్డు అటు వైపు కు దూసుకెళ్లడంతో కొరివానిపల్లి నుండి బంగారుపాళ్యం వైపు ద్విచక్రవాహనంలో వెళుతున్న వెంకటస్వామిని ఢీకొనడంతో అతనికి గాయాలు అయ్యాయి. కారు రోడ్డు పక్కన లోయలో పడడంతో కారులో ఉన్న ఎర్రచందనం స్మగ్లర్లు పరార్ అయ్యారు. సంఘటన స్థలానికి చేరుకున్న బంగారుపాళ్యం పోలీసులు ద్విచక్ర వాహనాన్ని, కారు, కారులో ఉన్న ఎర్రచందనం దుంగలను స్వాధీనం చేసుకున్నారు.

# వేములవాడ ప్రణాళికలో గందరగోళం

కరీంనగర్, అక్టోబరు 15, తెలంగాణలో దేవాలయాల పునర్నిర్మాణం అంటేనే రాజకీయాలు, భక్తుల మనో భావాలు ముడిపడి ఉంటాయి. గత ముఖ్యమంత్రి కేసీఆర్.. యాదగిరిగుట్టను యాదాద్రిగా పునర్నిర్మించారు. ఎన్ని ఆటంకాలు ఎదురైనా అన్నింటిని ప్రణాళికాబద్ధంగా అధిగమిస్తూ ముందుకు సాగారు. చివరకు పూర్తి చేశారు. అయితే తాజాగా సీఎం రేవంత్‌రెడ్డి వేములవాడ ఆలయ అభివృద్ధికి పూనుకున్నారు. కానీ యాదగిరి తరహాల్లో కాకుండా అడ్డదిడ్డంగా సాగుతున్నాయి. దీంతో మంచి పేరు వస్తుందనుకున్న కాంగ్రెస్ సర్కార్‌కు ఆదిలోనే ఆటంకాలు తప్పడం లేదు.బీఆర్ఎస్ అధినేత కె.చంద్రశేఖర్‌రావు(కేసీఆర్) హయాంలో యాదగిరిగుట్టను దాదాపు రూ.1,600 కోట్లతో అభివృద్ధి చేశారు. మొత్తం రూపురేఖలే మార్చేశారు. అథారిటీ ఏర్పాటు చేసి, తన అధీనంలోనే పనులు జరిగేలా చూశారు. గుట్ట కింద పుష్కరిణి, కళ్యాణమండపాలు, విల్లాలు లాంటివి కట్టి ఆదునికంగా తీర్చిదిద్దారు. ముఖ్యంగా బాలాలయం నిర్మించి, విగ్రహాలను తరలించి, పూజలు ఆగకుండా పునర్నిర్మాణం చేశారు. ఇది శాస్త్రోక్తంగా అభినందనీయం. ఇదే సమయంలో స్వయంభూపై తన చిత్రాలు, పథకాల ప్రకటనలు పెట్టడం రాజకీయ రంగు పునుముకుంది. భక్తుల సదుపాయాలు కొన్ని చోట్ల లోపించాయి, నాణ్యత సమస్యలు ఇప్పటికే కనిపిస్తున్నాయి. పేదల దేవుడిని ధనికుల స్థలంగా మార్చేశారన్న విమర్శలు వచ్చాయి. ప్రారంభోత్సవాన్ని పార్టీ కార్యక్రమంగా చేశారు, గవర్నర్‌ను అవమానించినట్లు జరిగింది. అయినా, మొత్తంగా చూస్తే సంకల్పం బలంగా ఉండటంతో పని సాఫీగా సాగింది.కేసీఆర్ యాదగిరిగుట్టపై ఫోకస్ పెట్టి, వేములవాడ, భద్రాచలం లాంటి శైవ?వైష్ణవ క్షేత్రాలను పట్టించుకోలేదు. వేములవాడకు ఏటా వంద కోట్లు చొప్పున రూ.500 కోట్లు ఇస్తానని చెప్పాడు. భద్రాచలం రాములవారి కళ్యాణానికి ముత్యాల తలంబ్రాలు తీసుకువెళ్లి మరచిపోయాడు. ఇప్పుడు రేవంత్ ప్రభుత్వం వేములవాడ ఆలయ అభివృద్ధికి రూ.200 కోట్లు కేటాయించింది. ఇది మంచిపరిణామం. ప్రభుత్వానికి ఫ్లస్ అవుతుంది. కానీ అమలులో గందరగోళం ప్రధానం. బాలాలయం కట్టకుండా భీమేశ్వరాలయంలోకి మూర్తులను మార్చడం శృంగేరి పీఠం సలహా పేరిట జరుగుతోంది. కోడె మొక్కులు ఎక్కడ చెల్లించాలని భక్తులు గందరగోళపడుతున్నారు. స్థానికులు, రాజకీయవేత్తలు అభ్యంతరాలు చెబుతున్నారు. ఈవో ఒక మాట, కమిషనర్ మరొకటి, లోకల్ నాయకులు ఇంకోటి ? ఎవరికీ స్పష్టత లేదు. ఇప్పుడు ఎల్ఈడీ స్క్రీన్లు పెట్టి శివయ్య దర్శనం కల్పిస్తామంటున్నారు. గర్భాలయంలో శివయ్యకు పూజలు ఆగవంటున్నారు.అభివృద్ధి పేరిట రోడ్ విస్తరణకు వందకు పైగా భవనాలు కూల్చేశారు. నెలన్నర గడిచినా టెండర్లు లేవు, పనులు మొదలు కాలేదు. శిథిలాల మధ్య వ్యాపారులు తలపట్టుకుని కూర్చున్నారు. ఇది ప్రణాళిక లోపానికి నిదర్శనం.

ముందు కూల్చి, తర్వాత ఆలోచన..

ఆలయ అభివృద్ధి పట్టించుకోవాల్సిన బాధ్యత మంత్రి కొండా సురేఖది. కానీ ఆమె వరంగల్‌పై ఫోకస్ పెట్టింది. మేడారం సమ్మక్క సారలమ్మ భద్రకాళి గుడి సమస్యలపైనే దృష్టి పెడుతున్నారు. దీంతో చివరకు సీఎం రేవంత్‌రెడ్డి కూడా మంత్రి తీరుపై సీరియస్ అయ్యారు.

రేవంత్ ప్రభుత్వం మంచి ఉద్దేశ్యంతో అడుగు వేసింది కానీ, అమలు దిక్కుతెలియకుండా సాగుతోంది. యాదగిరిగుట్టలా స్పష్టత, శాస్త్రోక్తం పాటిస్తే భక్తులు సంతోషిస్తారు. ఇప్పుడు సరిచేసుకుంటే మంచి పేరు వస్తుంది, లేకపోతే మరిన్ని విమర్శలు, ఇబ్బందులు తప్పవు.

# రైలులో మహిళపై అత్యాచారం, దోపిడి

గుంటూరు నుంచి పెద్దకూరపాడు మధ్య రైలులో మహిళపై అత్యాచారం జరిగింది. రాజమహేంద్రవరంలో బాధిత మహిళ సంత్రాగచి ప్రత్యేక ట్రైన్ ఎక్కింది. రైలు గుంటూరుకు చేరుకునేసరికి సదరు బోగీ మొత్తం ఖాళీ అయింది. అక్కడ ఒక వ్యక్తి రన్నింగ్ ట్రైన్ లో మహిళ బోగీలోకి ప్రవేశించి ఎక్కాడు. ఒంటరిగా ఉన్న మహిళపై 40ఏళ్ల వ్యక్తి కత్తితో బెదిరించాడు. హ్యాండ్ బ్యాగ్, సెల్ ఫోన్ లాక్కొని, డబ్బులు లాక్కొని అత్యాచారం చేశాడు. బాధితురాలిపై అత్యాచారం చేసిన వ్యక్తి పెద్దకూరపాడు స్టేషన్ వద్ద దిగి పారిపోయాడు. బాధిత మహిళ చర్లపల్లికి రాగానే నేరుగా సికింద్రాబాద్ జీఆర్పీ పోలీసులకు ఫిర్యాదు చేసింది. రైల్వే పోలీసులు కేసు నమోదు చేసి నిందితుడి కోసం గాలిస్తున్నారు.

# ఘనంగా పోషణ మాసోత్సవం




హుజురాబాద్, అక్టోబర్ 14 హుజురాబాద్ పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల మైదానంలో మంగళవారం పోషణ మాసోత్సవం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఐసీడీఎస్ ఆధ్వర్యంలో పోషణ మాసోత్సవ ప్రాముఖ్యతను తెలియజేశే వివిధ స్టాళ్లను ఏర్పాటు చేశారు. ప్లాస్టిక్ నిషేదంపై అవగాహన కల్పిస్తూ వివిధ వేషదారణల్లో చిన్నారులకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. విద్యార్థులకు వ్యాసరచన, రన్నింగ్ పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ.. పోషణమాసోత్సవాలు సెప్టెంబర్ 17 నుండి అక్టోబర్ 16 వరకు జరుగుతున్నాయని అన్నారు. పిల్లలు, గర్భిణీలు, మహిళలు పౌష్టికాహారం తీసుకోవాలన్నారు. ఇల్లాలు ఆరోగ్యంగా ఉంటేనే ఇల్లు ఆరోగ్యంగా ఉంటుందని అన్నారు. తెలంగాణలో 67 శాతం మంది బియ్యాన్ని మాత్రమే ఆహారంగా తీసుకుంటురాని అన్నారు. ఈ విషయాన్ని ఐసీఎంఆర్ ఇటీవల విడుదల చేసిన రిపోర్టులో పేర్కొందని అన్నారు. మినరల్స్, కొవ్వు పదార్థాల కూడా అవసరమని అన్నారు. అలాగే, ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించాలని సూచించారు. కార్యక్రమ అనంతరం, వ్యాసరచన, ఆటల పోటీలల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో హుజురాబాద్ ఆర్డిఓ రమేష్ బాబు, ఏసీపీ వీ మాధవి, డీడబ్ల్యూవో సరస్వతి, సీడీపీఓ సుగుణ, మున్సిపల్ కమిషనర్ సమ్మయ్య, ప్రభుత్వాసుపత్రి సూపరింటెండెంట్ నారాయణ రెడ్డి, డిప్యూటీ డీఎంహెచ్వో డాక్టర్ చందు, డాక్టర్ మౌనిక, మున్సిపల్ అధికారులు, ఉపాధ్యాయులు, ఐసిడిఎస్ ప్రాజెక్ట్ సూపర్వైజర్లు, అంగన్వాడీ టీచర్లు, ఆశావర్కర్లు, మెప్మా సభ్యులు, మెడికల్, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.




## బదిలీపై వెళ్తున్న జేసీ రాహుల్ మీనాకు ఘన వీడ్కోలు..



రాజమహేంద్రవరం నగరపాలక సంస్థకు కమిషనర్ గా బదిలీపై వెళ్తున్న కాకినాడ జిల్లా జాయింట్ కలెక్టర్ రాహుల్ మీనాకు జిల్లా అధికారి యంత్రాంగం ఘనంగా వీడ్కోలు పలికారు.మంగళవారం రాత్రి కాకినాడ కలెక్టరేట్లో జేసీ రాహుల్ మీనా కు వీడ్కోలు కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ సగిలి, జిల్లా ఎస్పీ జి.బిందు మాధవ్, అసిస్టెంట్ కలెక్టర్ మనీష, జిల్లా స్థాయి అధికారులు అన్ని మండలాల తహశీల్దార్లు ఈ సందర్భంగా రాహు మీనాను ఘనంగా సత్కరించారు. కాకినాడ జిల్లా జాయింట్ కలెక్టర్ గా 16 నెలల పాటు ఉత్తమ సేవలు అందించారని కొనియాడారు.

## అద్దేపల్లి జనార్ధన్ ఇంటికి సిట్ అధికారులు

ఇబ్రహీంపట్నం కల్తీ మద్యం కేసులో సిట్, ఎక్సైజ్ స్థానిక ఇబ్రహీంపట్నం పోలీసులు అద్దేపల్లి జనార్ధన్ ఇంటికి వచ్చారు. జనార్ధన్ కుటుంబ సభ్యులను సిట్ అధికారులు విచారించారు. పలు కోణాలలో ఎంక్వైరీ చేసినట్లు సమాచారం. ఎవరెవరితో సంబంధాలు ఉన్నాయి అనే కోణంలో కూడా విచారణ జరుగుతున్నట్లు సమాచారం. అద్దేపల్లి జనార్దన్, జగన్మోహన్ రావు ఇళ్లలో అధికారుల సోదాలు కొనసాగుతున్నాయి. లాప్ టాప్ లో, కీలక ఆధారాలు సేకరించే పని లో అధికారులు వున్నారు.

## గూగుల్ రాకతో మారనున్న విశాఖ రూపురేఖలు

అమరావతి గతంలో మైక్రోసాఫ్ట్ హైదరాబాద్ రూపురేఖలు మార్చింది.. ఇప్పుడు గూగుల్ పెట్టుబడులతో విశాఖ రూపురేఖలు మార్చబోతుందని మంత్రి లోకేష్ అన్నారు. బుధవారం అయన మీడియాతో మాట్లాడారు.మంత్రి మట్లాడుతూ స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ కింద ఏపీకి పరిశ్రమలు తరలివస్తున్నాయి.. కేవలం డేటా సెంటర్ మాత్రమే కాదు.. ఏఐకి సంబంధించిన అనేక కంపెనీలు విశాఖకు వస్తున్నాయి. గూగుల్ పెట్టుబడి వల్ల లక్ష మందికిపైగా ఉపాధి అవకాశాలు కలగనున్నాయని అన్నారు.సెప్టెంబర్-2024లో గూగుల్ ప్రతినిధులు విశాఖ వచ్చినప్పుడు వారితో సమావేశమయ్యాను.. గూగుల్ ప్రతినిధులకు డేటా సెంటర్ స్థలాన్ని చూపించాం. ఇది జరిగిన నెలరోజుల్లో యూఎస్కు వెళ్లి గూగుల్ క్లౌడ్ నాయకత్వాన్ని కలిశాను.. 2024 నవంబర్లో గూగుల్ ప్రతినిధులు సీఎం చంద్రబాబును కలిశారు. ఇదే అంశంపై ప్రధాని మోదీ, కేంద్రమంత్రి నిర్మలతో సీఎం చంద్రబాబు అనేకసార్లు భేటీ అయ్యారు.. అనేక చర్చల తర్వాత ఇంత పెద్ద పెట్టుబడి సాధ్యమైంది. భారీ పెట్టుబడులపై అన్నిచోట్ల చర్చలు జరుగుతున్నాయని లోకేష్ వెల్లడించారు.

## దేశంలో మావోయిజానికి చోటు లేదు సీఎం ఫడ్నవీస్

గడ్చిరోలి దేశంలో మావోయిజానికి చోటు లేదని మహారాష్ట్ర సీఎం ఫడ్నవీస్ స్పష్టం చేశారు. ఇటీవల పోలీసులకు లొంగిపోయిన మావోయిస్టు నేత మల్లోజుల వేణుగోపాల్ బుధవారం ఫడ్నవీస్ సమక్షంలో ఆయుధాలు సమర్పించి అధికారికంగా జనజీవన స్రవంతిలో కలుస్తున్నట్లు ప్రకటించారు. మల్లోజులతో పాటు దాదాపు 60మంది మావోలు సీఎం సమక్షంలో లొంగిపోయారు. ఈ సందర్భంగా మల్లోజుల దంపతులను సీఎం అభినందించారు. నక్సల్స్ ఫ్రీ భారతే తమ లక్ష్యమని ఫడ్నవీస్ స్పష్టం చేశారు.

## ఐటీడీఏ ముందు దినసరి ఉద్యోగుల అందోళన

ఆదిలాబాద్ ఉట్నూర్ లో దినసరి ఉద్యోగుల చేపట్టిన సమ్మెకు భాజపా నాయకులు మద్దతు ప్రకటించారు. ఆసిఫాబాద్ జిల్లాకు చెందిన దినసరి ఉద్యోగులు 220 మందిని విధుల నుండి ఐటీడీఏ పీవో తొలగించారు. దినసరి విధుల నుంచి తొలగించడంతో ఆగ్రహం చెందిన దినసరి ఉద్యోగులు.,వర్షంలో తడుస్తూ ఐటిడిఏ పిఓ గేటు ముందు ధర్నా చేపట్టారు. తొలగించిన వారిని వెంటనే విధుల్లోకి తీసుకొని వారి సమస్యలు పరిష్కారం చేయాలని డిమాండ్ చేసారు. ఐటీడీఏ పీవో గేటు ముందు పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేసారు.

### ఘనంగా కలాం జయంతి వేడుకలు

జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలోభారత రత్న డాక్టర్ అబ్దుల్ కలాం జయంతి వేడుకలు ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి డి రమేష్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జి ప్రిన్సిపల్ సిహెచ్ ప్రసాద్ విద్యార్థిని ఉద్దేశిస్తూ అబ్దుల్ కలాం నిరుపేద కుటుంబంలో జన్మించి భారతదేశంలో అత్యున్నతమైన పదవి రాష్ట్రపతిగా విద్యావేత్తగా శాస్త్రవేత్తగా అనేక రంగాల్లో భారతదేశానికి సంబంధించినటువంటి మహానీయుడు మిస్సైల్ రంగంలో అనురంగంలో అనుబాంబులు పరీక్షించి తయారుచేసి ప్రపంచ దేశాల్లో దీటుగా తయారుచేసిన శాస్త్రవేత్తగా మిస్సైల్ మ్యాన్ ఆఫ్ ఇండియా పేరు తెచ్చుకున్నటువంటి శాస్త్రవేత్త ఈయన సేవలకు భారతరత్న పురస్కారాన్ని ఇచ్చే సత్కరించింది తెలియజేశారు అధ్యాపకులు అబ్దుల్ గని సదాశివ్. సమ్మయ్య సదానందం. సంధ్య శ్రీనివాస్ .మహేష్. కర్ణ ప్రకాష్ .సనత్ కుమార్ మహేందర్. శ్వేత, రమాదేవి. లైబ్రేరియన్ సునీల్ బోధనీతర సిబ్బంది రాజయ్య విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు

## మంథనిలో ఘనంగా మాజీ రాష్ట్రపతి డాక్టర్ అబ్దుల్ కలాం జయంతి వేడుకలు

### -ఘనంగా నివాళులు అర్పించిన బిఆర్ఎస్ నాయకులు



మంథనిలో మాజీ రాష్ట్రపతి, భారత రత్న డాక్టర్ అబ్దుల్ కలాం జయంతి కార్యక్రమాన్ని బుధవారం బిఆర్ఎస్ నాయకులు ఘనంగా నిర్వహించారు.మంథని మాజీ ఏమ్మెల్యే పుట్ట మధుకర్ ఆదేశాల మేరకు మంథని పట్టణంలోని రాజ గృహాలో మాజీ రాష్ట్రపతి భారత రత్న డాక్టర్ అబ్దుల్ కలాం చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళు లు అర్పించారు. అబ్దుల్ కలాం జయంతి సందర్భంగా మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్ వచ్చే జయంతి వరకు అబ్దుల్ కలాం విగ్రహన్ని మంథని లో పెట్టిస్తాను అని ఫోన్ ద్వారా కార్యకర్తలకు నాయకులకు తెలపటంతో బిఆర్ఎస్ నాయకులు సంతోషం వ్యకం చేశారు.ఈ కార్యక్రమంలో మంథని బిఆర్ఎస్ నాయకులు ఏగోలపు శంకర్ గౌడ్,వేముల లక్ష్మణ్, మున్సిపల్ వైస్ చైర్మన్ ఆరెపల్లి కుమార్, సర్పంచుల ఫోరం మాజీ అధ్యక్షులు కనవేని శ్రీనివాస్ యాదవ్, జంజర్ల శేఖర్.మాజీ ఎంపీటీసీ వేల్పుల గట్టయ్య,మంతెన లక్ష్మణ్,పుప్పాల తిరుపతి, ఆకుల రాజబాబు,గుర్రం సదానందం, అమ్ముకుట్టి మల్లేష్,ఎస్కేబాబా, జంజర్ల మురళి మోహన్,ఇర్ఫాన్. అసిఫ్ ఖాన్,పోలు కనకరాజు, చిలుక సరయ్య,మబ్బు నాగరాజు, బోనాల నరేందర్,దాసరి దర్మేందర్ తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో నలుగురు మృతి




కామారెడ్డి బిక్నూర్ మండలం జంగంపల్లి వద్ద 44 వ జాతీయ రహదారిపై రోడ్డు ప్రమాదం జరిగింది. టిప్పర్ రాంగ్ రూట్ లో వచ్చి స్కూటీ ని ఢీ కొట్టింది. ఘటపలో ముగ్గురు ఆక్కడిక్కడే మృతి చెందారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మరొకరు మృతి చెందారు. భార్యాభర్తలు ఇద్దరు పిల్లలు స్కూటీ పై వెళ్తున్నప్పుడు ఘటన జరిగింది.

## నలుగురు దొంగలు అరెస్టు

వరంగల్ జిల్లా నర్సంపేట మండలంలో నలుగురు నిందితులు ఒక గ్రూప్ గా ఏర్పడి, వీరు చేసే పనులలో సంపాదన లేకపోవడంతో సులువైన మార్గం లో ఎలాగైనా ఎక్కువ డబ్బులు సంపాదించాలనే ఉద్దేశంతో రాత్రి సమయములో దొంగతనాలు చేయాలనీ నిర్ణయించుకొని, నర్సంపేట, చుట్టుపక్కల గ్రామాలలో సోలార్ లైట్ పోలుకి ఉండే బ్యాటరీలు దొంగతనం చేయలని అనుకోని గత కొన్ని రోజుల నుండి చంద్రయ్య పల్లి, దాసరిపల్లి, భాంజిహే రావు పల్లి, ఇటుకాలపల్లీ, ఆకుల తండ, భోజ్య నాయక్ తండ, మాదన్నపేట, నాగుర్ల మహేశ్వరం గ్రామాలలో సోలార్ లైట్ పోలుకి ఉండే మొత్తం . 2,15,000 రూపాయల విలువ గల 38 బ్యాటరీలు దొంగతనం చేశారని, ఈ రోజు తెల్లవారు జామున మళ్లి దొంగతనం చేద్దామని వచ్చి రాజుపేట గ్రా అనుమానాస్పదంగా తిరుగుతుండగా అనుమానం వచ్చి సంపత్, ప్రశాంత్, మహేష్, సాంబరాజు లను అదుపులోకి తీసుకొని విచారించగా సదరు నిందితులు , వారు దొంగిలించిన బ్యాటరీలను వారి ఇంటి వద్ద డంప్ చేసుకొని, అదును చూసి ఇతర జిల్లలో అమ్ముకుంటారని. అలా దొంగతనం చేసి డంప్ చేసిన 38 బ్యాటరీలను వారి నుండి స్వాదినం చేసుకొని వారిని రిమాండ్ కి తరలిస్తున్నామని తరలిస్తున్నామని ఏసిపి రవీందర్ రెడ్డి తెలిపారు

## అల్ఫోర్స్ ఇ-టెక్నో పాఠశాలలో ఘనంగా భారతరత్న డాక్టర్ ఏపిజె అబ్దుల్ కలాం జయంతి ఉత్సవాలు

### ప్రపంచ విద్యార్థుల దినోత్సవ సంబరాలు

కరీంనగర్ భారతరత్న డాక్టర్ ఏపిజె అబ్దుల్ కలాం భారతదేశానికి అందించినటువంటి సేవలు చాలా చారిత్రాత్మకమైనవని, విశిష్టమైనవని వారు చేసిన సేవలు ప్రపంచ వ్యాప్తంగా గుర్తించబడ్డాయని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డా.వి.నరేందర్ రెడ్డి స్థానిక కొత్తపల్లిలోని అల్ఫోర్స్ ఇ-టెక్నో పాఠశాలలో




వారి జయంతిని పురస్కరించుకొని ఏర్పాటు చేసినటువంటి ప్రత్యేక కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై వారు మాట్లాడారు. మేదం మనకి ముందు వారు వారి చిత్రపటానికి ఘనంగా పుష్పాంజలి ఘటించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నేటి యువత అబ్దుల్ కలాం ని స్ఫూర్తిగా తీసుకోవాలని వారి నిర్దేశించినటువంటి మార్గదర్శకాలను తప్పనిసరిగా పాటించినట్లయితే వారు ఎంచుకున్నటువంటి రంగంలో సందేహం లేకుండా విజేతలు అవుతారని చెప్పారు. 11వ రాష్ట్రపతిగా, ఇస్రో శాస్త్రవేత్తగా పేరుగాంచిన వారు భారత దేశ అత్యున్నత పౌర పురస్కారాన్ని సాధించారని అనేక ప్రతిష్టాత్మక అవార్డులను పొందాలని పూర్తిచేస్తూ తన జీవితాన్ని విద్యార్థులకు అంకితమిచ్చానని గుర్తు చేస్తూ వివిధ హోదాలలో విజయాలు సాధించడంతో ప్రధానమంత్రి శాస్త్రీయ సలహాదారులుగా డిఆర్డిఓ ముఖ్య కార్యదర్శిగా నియమింపబడి విజయాలు సాధించారని, ప్రోఖ్రాన్ అణు పరీక్షలలో రాజకీయ సాంకేతిక పాత్ర పోషించి అగ్రదేశాల సరసన మన భారతదేశాన్ని చేర్చాలని చెప్పడంలో ఎటువంటి అతిశక్తి లేదని చెప్పారు. చేశారు ఒక స్టంటును సైతం అభివృద్ధి చేసి ఆరోగ్య రంగానికి తనదైన సేవలను అందించారు. గౌరవ ప్రధాన మంత్రివర్యులు నరేంద్ర మోడీ 2015లో వారి స్మృతిలో ఒక పోస్టల్ స్టాంపు ప్రవేశపెట్టారని గుర్తు చేశారు. కలాం నీ జీవితానికి సలాం కలాం భావి భారతానికి ప్రతీక నాటికలు ఆలోచింప చేయడమే కాకుండా నూతన ఉత్సాహాన్ని నింపాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## సేవా తరుణి ఆధ్వర్యంలో పుస్తకాల పంపిణీ

తొర్రూరు, లయన్ క్లబ్ ఆఫ్ తొర్రూరు సేవా తరుణి అధ్యక్షురాలు లయన్ తుమ్మూరు శ్రీదేవి రెడ్డి ఆధ్వర్యంలో తొర్రూరు డివిజన్ కేంద్రంలోని జడ్పీహెచ్ఎస్ పాఠశాల ఉపాధ్యాయురాలు లయన్స్ క్లబ్ సభ్యురాలు రేణుక రెడ్డి కోరిక మేరకు విద్యార్థిని,విద్యార్థులకు బుధవారం 22 ఎన్ఎంఎంఎస్ పుస్తకాలను అందజేశారు. ఈ సందర్భంగా పాఠశాల ఇన్చార్జి హెచ్ఎం యాక స్వామి మాట్లాడుతూ ఈ బుక్స్ పిల్లలకు చాలా ఉపయోగకరమని, ఆ బుక్స్ ని పూర్తిగా చదవడం వల్ల ప్రభుత్వ కళాశాలలో సీటు సంపాదించుకోవచ్చని,ప్లస్ టు వరకు పూర్తి విద్యను అభ్యసించే అవకాశం, మరియు ప్రతి సంవత్సరం 12 వేల రూపాయలను విద్యార్థికి ప్రభుత్వం అందిస్తుందని తెలిపారు.పుస్తకాలను ఉచితంగా పంపిణీ చేసిన సేవా తరుణి సభ్యులను ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎంఎంఎస్ ఇంచార్జ్ టి.కుమారస్వామి, క్లబ్ సెక్రటరీ లయన్ కూన పద్మావతి, లయన్ రేణుకా రెడ్డి,లయన్ ఉమా రెడ్డి, పాఠశాల ఉపాధ్యాయునీ, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరూ సిపిఆర్ పై అవగాహన ఉండాలి

## గుండెపోటు సమయంలో గోల్డెన్ సెకండ్లు వృథా చేయొద్దు

## జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి

కరీంనగర్ గుండెపోటు సమయంలో అవలంబించవలసిన సిపిఆర్ (కార్డియో పల్మనరీ రెసిసికేషన్) పద్ధతిపై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. ఈనెల 13 నుండి 17 వరకు సిపిఆర్ అవగాహన వారోత్సవాల సందర్భంగా ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో వైద్య సిబ్బందికి సిపిఆర్ పై శిక్షణ నిర్వహిస్తున్నారు. బుధవారం ఈ కార్యక్రమానికి హాజరైన జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గుండెపోటు సంభవించిన సమయంలో మొదటి కొన్ని గోల్డెన్ సెకండ్లు వృథా చేయొద్దని అన్నారు. ఈ సమయంలో సిపిఆర్ చేసినట్లయితే ప్రాణాన్ని రక్షించే అవకాశాలు ఎక్కువగా ఉంటాయని తెలిపారు. ఈ మధ్యకాలంలో వయసుతో నిమిత్తం లేకుండా గుండెపోటు సంభవిస్తుందని, అందువల్ల ప్రతి ఇంట్లోనూ కుటుంబ సభ్యులకు కూడా సిపిఆర్ పై అవగాహన ఎంతో అవసరమని అన్నారు. ప్రతి వ్యక్తికి సరైన పద్ధతిలో సిపిఆర్ విధానం తెలియాలని అన్నారు. ఈ సందర్భంగా సిపిఆర్ సమయంలో చేయవలసిన, చేయకూడని పనులను గురించి వైద్యులు డెమో ద్వారా సిబ్బందికి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కరీంనగర్ ప్రభుత్వ మెడికల్ కళాశాల అడిషనల్ డీఎంఈ తక్యుద్దీన్ ఖాన్, జిల్లా వైద్యాధికారి వెంకటరమణ, సూపరింటెండెంట్ వీరారెడ్డి, ఆర్ఎంవో నవీన, ప్రోగ్రామ్ ఆఫీసర్ సనా, డాక్టర్ నరేష్ పాల్గొన్నారు.

## గాలికుంటు వ్యాధి ఎఫ్ ఎం డీ టీకా కార్యక్రమం ప్రారంభం

## మహదేవపూర్ మండలంలో నెలరోజుల పాటు ఉచిత గాలికుంటు టీకా కార్యక్రమం



జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని మహదేవపూర్ మండల పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో గాలికుంటు వ్యాధి టీకా కార్యక్రమం అక్టోబర్ 15 నుండి నవంబర్ 14, 2025 వరకు కొనసాగనుంది. ఈ కార్యక్రమం జాతీయ జంతు వ్యాధి నియంత్రణ కార్యక్రమం లో భాగంగా అమలవుతోంది. ఈ కార్యక్రమంలో భాగంగా మహదేవపూర్ మండలానికి సుమారు 12 వేల డోసులు సరఫరా చేయబడ్డాయి. ఈ కార్యక్రమ నిర్వహణకి మండలం మొత్తం మీద మూడు టీంలు ఏర్పాటు చేసి వ్యాధి నివారణ టీకాలు వివిధ గ్రామాలలో చేయబడతాయి. వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్ డా. బి. రాజబాపు పర్యవేక్షణలో కార్యక్రమం జరుగుతుంది.గాలికుంటు వ్యాధి చాలా వేగంగా వ్యాపించే వైరల్ వ్యాధి. ఇది పశువుల పాల ఉత్పత్తి, ప్రజనన సామర్థ్యం తగ్గించడమే కాకుండా రైతులకు ఆర్థిక నష్టాలు కలిగిస్తుంది. ప్రతి ఆరు నెలలకు టీకా వేయించడం ద్వారా దీన్ని నివారించవచ్చు. ప్రతి రైతు తన పశువులకు టీకా వేయించి పశు ఆరోగ్యాన్ని కాపాడుకోవాలి. ఎఫ్ ఎం డీ టీకా ఉచితం, సురక్షితం మరియు శాశ్వత నివారణ మార్గం.మనందరం కలిసి మహదేవపూర్ మండలాన్ని పాదముఖ వ్యాధి రహిత మండలంగా మార్చుకుందాంఈ కార్యక్రమంలో జిల్లా లైబ్రరీ చైర్మన్ కోట రాజబాపు సింగిల్ విండో చైర్మన్ చల్ల తిరుపతి రెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్ డా. బి. రాజబాపు పర్యవేక్షణలో రైతులకు వ్యాధి లక్షణాలు, నివారణ చర్యలు, మరియు టీకా ప్రాముఖ్యతపై అవగాహన కార్యక్రమం ఘనంగా కల్పించారు.చల్ల తిరుపతి రెడ్డి మాట్లాడుతూ...పశువుల ఆరోగ్యం గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు బలమైన ఆధారం. ప్రతి రైతు తన పశు వులకు సమయానికి టీకాలు వేయించడం ద్వారా వ్యాధులను నివారించి, ఉత్పత్తి పెంచుకోవాలని అన్నారు.ఈ సందర్భంగా శ్రీ కోట రాజబాపు గారు మాట్లాడుతూ, “ ×ప్రభుత్వం పశు ఆరోగ్యాన్ని అత్యంత ప్రాధాన్యతగా తీసుకుంది. పశువుల ఉత్పత్తి సామర్థ్యం పెంచడం, రైతుల సంక్షేమం కోసం ఇలాంటి టీకా కార్యక్రమాలు నిరంతరం నిర్వహించబడుతున్నాయి. అందరూ సక్రమంగా పాల్గొనాలి అన్నారు. పశు ఆరోగ్యం అంటే రైతు ఆర్థిక ఆరోగ్యం. సమయానికి టీకా వేయించడమే వ్యాధిని ఎదుర్కొనే ఉత్తమ ఆయుధం. ప్రభుత్వం ఉచితంగా అందిస్తున్న ఈ టీకా అవకాశాన్ని ప్రతి రైతు ఉపయోగించుకోవాలి అని పిలుపునిచ్చారు. ప్రారంభోత్సవ కార్యక్రమంలో భాగంగా 185 ఎద్దులు, ఆవులకి మరియు 65 గేదెలకు ఈ వ్యాక్సిన్ వేయడం జరిగింది. శాఖ సిబ్బంది గోపాలమిత్రాలు, మైత్రి మరియు వివిధ గ్రామాల పాడి రైతులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## 23 నుండి పాఠశాలలలో ప్రత్యేక ఆధార్ క్యాంపులు

## 5 నుంచి 15 సం.ల వయసు వారు బయోమెట్రిక్ అప్డేట్ తప్పనిసరి.

## తుగ్గలి తహసిల్దార్ రవి.



తుగ్గలి: గ్రామ,వార్డు సచివాలయాల ఆధ్వర్యంలో ఈ నెల 23 నుండి 30 వరకు రాష్ట్రంలోని పాఠశాలలలో ప్రత్యేక ఆధార్ క్యాంపులను నిర్వహిస్తున్నట్లు తుగ్గలి మండల తహసిల్దార్ రవి తెలియజేశారు.ఈ మేరకు గ్రామ,వార్డు సచివాలయాల శాఖ డైరెక్టర్ మంగళవారం కలెక్టర్లకు ఆదేశాలు ఇచ్చినట్లు ఆయన తెలియజేశారు.5 నుండి 15 సంవత్సరాల మధ్య వయసు గల 8,88,923 మందితో పాటు 15 ఏళ్ల పైబడిన వారు మరో 7.6 లక్షల మంది తప్పనిసరిగా తమ ఆధార్ బయోమెట్రిక్ వివరాలను అప్డేట్ చేసుకోవాల్సి ఉందన్నారు.అటువంటి వారి కోసం పాఠశాలలలో ప్రత్యేక ఆధార్ క్యాంపులు నిర్వహిస్తున్నట్లు తహాసిల్దార్ రవి తెలియజేశారు.కావున ప్రజలందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన తెలియజేశారు.

## బస్సులు నడప వద్దు

## షాపులు తెరవ వద్దు:

### బంద్?కు సహకరించాలని బీసీ జేఏసీ పిలుపు.!

### జాతీయ బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు రాజ్యసభ ఎంపీ ఆర్. కృష్ణయ్య

హైదరాబాద్ బీసీ రిజర్వేషన్ల పై హైకోర్టు ఇచ్చిన స్టేను నిరసిస్తూ ఈ నెల 18న తలపెట్టిన రాష్ట్ర బంద్?ను విజయవంతం చేయాలని తెలంగాణ బీసీ జేఏసీ పిలుపునిచ్చింది.బస్సులు నడప వద్దు విద్యాసంస్థలు తెరవవద్దు వ్యాపార సముదాయాలు స్వచ్ఛందంగా బంద్ చేయాలని కోరింది. గన్ పార్క్ అమరవీరుల స్థూపం వద్ద బంద్?కు సంబంధించిన వాల్ పోస్టర్?ను జేఏసీ చైర్మన్ ఆర్ కృష్ణయ్య , వైస్ చైర్మన్ వీజీఆర్ నారగొని, వర్కింగ్ చైర్మన్ జాజుల శ్రీనివాస్ గౌడ్ , కో చైర్మెన్ రాజారామ్ యాదవ్ కలిసి ఆవిష్కరించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. ఈ బంద్ తో బీసీల సెగ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు తెలిసేలా బీసీలు కదిలిరావలని పిలుపునిచ్చారు. ఆర్టీసీ యాజమాన్యంతో పాటు, విద్యాసంస్థలు, వ్యాపార సముదాయాలు స్వచ్ఛందంగా బంద్ కు సహకరించాలని కోరారు.బంద్ కు మద్దతుగా అన్ని రాజకీయ పార్టీ నాయకులను కలుస్తాము అన్నారు. మద్దతు ఇవ్వని పార్టీలకు బీసీల ఓట్లు అడిగే హక్కు లేదుఅన్నారు. జాతీయ బీసీ సంక్షేమ సంఘం స్టేట్ సెక్రటరీ వద్దేపల్లి హనుమంతు, జేఏసీ నాయకులు గుజ్జ కృష్ణ , గుజ్జ సత్యం, కుందారపు గణేష్ చారి, కుల్కచర్ల శ్రీనివాస్, వేముల రామకృష్ణ , నీల వెంకటేష్, శ్యామ్ కుర్మ , విజయ్, లింగం గౌడ్, జిల్లపల్లి అంజి తదితరులు పాల్గొన్నారు.

# మన ఆరోగ్యం మన చేతులలోనే

### రాతన ఆశ్రమ పాఠశాలలో ప్రపంచ హ్యాండ్ వాష్ దినోత్సవ కార్యక్రమం.

### తుగ్గలి ఎంపీడీవో విశ్వ మోహన్.



తుగ్గలి: మన చేతులలోనే మన ఆరోగ్యం ఉంటుందని తుగ్గలి ఎంపీడీవో విశ్వమోహన్ అన్నారు.బుధవారం రాతన గ్రామ సమీపంలోనే బాలికల గిరిజన ప్రభుత్వ ఆశ్రమ పాఠశాలలో ప్రపంచ హ్యాండ్ వాష్ దినోత్సవ కార్యక్రమం జరిగింది.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో విశ్వమోహన్ వ్యాధుల వ్యాప్తిని నివారించడానికి, మరియు ప్రజల ప్రాణాలను రక్షించడానికి సబ్బుతో చేతులు కడుక్కోవడం యొక్క ప్రాముఖ్యత గురించి బాలికలకు అవగాహన కల్పించారు.విద్యార్థినిలు భోజనం చేసే సమయంలో తప్పనిసరిగా సబ్బుతో చేతులు శుభ్రం చేసుకోవాలని తెలిపారు. దీంతో ముందు జాగ్రత్తగా వ్యాధులు నివారించ బడతాయన్నారు.ముఖ్యంగా చిన్న పిల్లలలో అనవసరమైన మరణాలను తగ్గించవచ్చు అన్నారు. 2008లో మొదటిసారిగా ప్రపంచ హ్యాండ్ వాష్ రోజును జరుపుకున్నామన్నారు.అనంతరం ఎం.ఎల్.హెచ్.పి శివ పార్వతి, ఎం.పి.హెచ్.ఎ శ్రీదేవి లు విద్యార్థినీలు చేతులు ను ఎలా పరిశుభ్రంగా చేసుకోవాలనే విషయాలను తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి శివ,పాఠశాల ఉపాధ్యాయులు,ఆశా కార్యకర్తలు,విద్యార్థినిలు తదితరులు పాల్గొన్నారు.

## సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ పై జరిగిన దాడిని ఖండించిన ఎమ్మార్పీఎస్ నాయకులు...



కొలిమిగుండ్ల మండల కేంద్రంలో బుధవారం నాడు ఎమ్మార్పీఎస్ నాయకులు సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ నాయకులు టి నాగాంజనేయ, గోపాల్ గారి దస్తగిరి మాట్లాడుతూ సుప్రీంకోర్టు జస్టిస్ బి.ఆర్ గవాయిపై జరిగిన దాడిని వారు తీవ్రంగా ఖండించారు. దాడి చేసిన రాజేష్ పై కఠిన చర్యలు తీసుకోవాలని ఎమ్మార్పీఎస్ నాయకులు కోరారు. సుప్రీంకోర్టు జడ్జి దళితుడు కావడం వల్లే అతనిపై దాడి చేశారని వారు అన్నారు. దేశంలో దళితులకు రక్షణ లేకపోవడం అన్యాయమని ఎమ్మార్పీఎస్ నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## వైసీపీ నుంచి టిడిపిలోకి వలసలు

ఆత్మకూరు మండలంలోని నందికుంట గ్రామానికి చెందిన వైసిపి నాయకులు వైసీపీని వీడి టిడిపిలో చేరారు. బుధవారం టిడిపి మండల నాయకులు జహ్రుల్లా ఆధ్వర్యంలో నందికొట్కూరు ఎమ్మెల్యే గిత్త జయసూర్య వైసీపీ కార్యకర్తలు శ్రీనివాసరెడ్డి, మహేశ్వర రెడ్డి, వార్డు మెంబర్లు చిన్న శంకర్ రెడ్డి, వెంకటరామిరెడ్డి లతో పాటు పలువురికి టిడిపి కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం రాష్ట్ర ప్రజలకు చేస్తున్న సంక్షేమం అభివృద్ధిని చూసి వైసిపి పార్టీ నాయకులు టిడిపిలోకి రావడం జరుగుతుంది అన్నారు. టిడిపి పార్టీ అధికారంలో ఉన్నప్పుడే నందికొట్కూరు నియోజకవర్గం అభివృద్ధి జరిగింది అన్నారు.

## షాపింగ్ ఫెస్టివల్ ఏర్పాట్లను పరిశీలించిన కలెక్టర్

విశాఖపట్నం విశాఖ వేదికగా అక్టోబర్ 16 వ తేదీ నుండి 19వ తేదీ వరకు నిర్వహించే ది గ్రేట్ వైజాగ్ షాపింగ్ ఫెస్టివల్ ఏర్పాట్లు చురుకుగా సాగుతున్నాయి.ఈ ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ హరేంధీర ప్రసాద్ అధికారులతో కలసి పరిశీలించారు.కేంద్ర ప్రభుత్వం తగ్గించిన జిఎస్టీతో ప్రజలకు జరిగిన ప్రయోజనాలపై అవగాహన కల్పించేలా ది గ్రేట్ వైజాగ్ షాపింగ్ ఫెస్టివల్ ను ఏర్పాటు చేశారు.

## జాయింట్ కలెక్టర్ గా భావన బాధ్యతల స్వీకరణ

బాపట్ల జిల్లా కు 8 వ జాయింట్ కలెక్టర్ గా భావన బాధ్యతలు స్వీకరించారు.జిల్లా కలెక్టరేట్ కు చేరుకున్న జాయింట్ కలెక్టర్ కు డి ఆర్ ఓ గంగాధర్ గౌడ్, జిల్లా కలెక్టరేట్ మల్లిఖార్జున రావు, బాపట్ల,చీరాల,రేపల్లె ఆర్డీఓలు జాయింట్ కలెక్టర్ కు స్వాగతం పలికారు.అనంతరం జేసీగా భాద్యతలు చేపట్టారు.జిల్లా అభివృద్ధికి తమ వంతు కృషిని అందిస్తామని అన్నారు.

## నాగర్ కర్నూల్ జిల్లా కల్వకుర్తి ఆశ్రమ పాఠశాలలో ధర్నాకు దిగిన విద్యార్థినిలు

నాగర్ కర్నూలు కల్వకుర్తి ఆశ్రమ పాఠాశాలో విద్యార్దినిలు ధర్నాకు దిగారు. వర్కర్స్ సమ్మెతో ఫుడ్ వండే వాళ్ళు లేక పరిసరాలు శుభ్రం చేసే వాళ్ళు లేక ఇబ్బందులు పడుతున్నామని విద్యార్థినిల ఆవేదన. ప్రతినిత్యం ఫుడ్డుకు అరిగోస పడుతున్నామంటున్నారు. పరిసరాలు శుభ్రం చేసే వాళ్ళు లేక దుర్గంధం వెదజల్లుతున్నాయి. ఆశ్రమ పాఠశాలలో కుక్కలు చనిపోయిన పట్టించుకునే వారే లేరుంటున్నారు. డిటిడిఓకు ఫోన్ చేసిన పట్టించుకోవడం లేదు.. విద్య బోధించే ఆధ్యాపకులే మాకు వండి పెడుతున్నారు అంటునన్నారు. పురుగుల అన్నం.. ఉడికి ఉడకని కూరలతో అనారోగ్యాల పాలవుతున్నాం. వాటర్ రావట్లేదు, తరగతి గదుల్లో లైట్లు, ఫ్యాన్లు లేవు.. బాత్ రూంలు సరిగ్గా లేవు. సమ్మెలో ఉన్న వర్కర్స్ సమస్యలు పరిష్కరించి విధుల్లో చేరే విధంగా చూడాలని విద్యార్థినిలె డిమాండ్ చేసారు.

## ఈ నెల 18న గ్రూప్-2 అభ్యర్థులకు నియామక పత్రాల పంపిణీ

:హైదరాబాద్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా గ్రూప్-2 ఎంపికైన అభ్యర్థులకు నియామక పత్రాలు అందజేయనున్నారు. ఈ కార్యక్రమం అక్టోబర్ 18న హైదరాబాద్ లోని శిల్పకళా వేదికలో జరుగనుంది. మొత్తం 782 మంది గ్రూప్-2 అభ్యర్థులు ఈ సందర్భంగా నియామక పత్రాలు స్వీకరించనున్నారు. ఈ కార్యక్రమం సజావుగా జరిగేలా రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు సమీక్షా సమావేశం నిర్వహించారు. అయితే, సర్టిఫికెట్ల పరిశీలనను వేగంగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆయన ఆదేశించారు. అలాగే రెవెన్యూ, హోమ్, జీఏడీ శాఖల సమన్వయంతో ఏర్పాట్లు చేయాలని సూచించారు.

# విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించాలి. ఓఒం మేఘూరెడ్డి.



వనపర్తి అండర్ 14.అండర్ 17 బాల, బాలికలకు నిర్వహించే ఖోఖో ,కబాడీ, వాలీబాల్ చెస్ అథ్లెటిక్స్ క్రీడలను బుధవారం ఎమ్మెల్యే తూడి మేఘూరెడ్డి . ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే విద్యార్థులచే గౌరవ వందనాన్ని స్వీకరించారు అనంతరం ఒలంపిక్ జ్యోతి ప్రజ్వలన చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ 15 మండలాల నుంచి క్రీడల్లో పాల్గొనేందుకు వచ్చిన విద్యార్థులు ఉత్తమ ప్రతిభను కనబరిచి విజేతలుగా నిలవాలని ఎమ్మెల్యే సూచించారు.ఆటల్లో గెలుపు ఓటములు సహజమని ఓటమి చెందిన విద్యార్థులు మరోసారి ప్రయత్నం చేసి విజయం సాధించేందుకు పట్టుదలతో ముందుకెళ్లాలని ఎమ్మెల్యే విద్యార్థులకు సూచించారు.మన రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ఇదే గ్రౌండ్లో తన ఆటపాటలు ఆడారని అలాంటి ఈ క్రీడా ప్రాంగణాన్ని నేడు ఎంతో అత్యాధునిక క్రీడా ప్రాంగణంగా తీర్చిదిద్దేందుకు తాను 50 కోట్ల రూపాయల నిధులను మంజూరు చేశారని ఎమ్మెల్యే పేర్కొన్నారు.అదేవిధంగా ఇదే ఆవరణలో 15 కోట్ల రూపాయలతో జిమ్ము స్విమ్మింగ్ పూల్ నిర్మాణానికి ముఖ్యమంత్రి శంకుస్థాపన చేసినట్టు ఆయన పేర్కొన్నారు.శ్రీనివాసపురం శివారు 55వ సర్వే నెంబర్లు క్రీడా పాఠశాల నిర్మించుకునేందుకు సైతం ఎమ్మెల్యేగా నేను రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్గా శివసేన రెడ్డి, రాష్ట్ర క్రీడల శాఖ మంత్రిగా వాకిటి శ్రీహరి అభ్యర్థుల మేరకు క్రీడా పాఠశాల మంజూరు అయినట్లు ఎమ్మెల్యే తెలిపారు.వనపర్తిలో క్రికెట్ మైదాన నిర్మాణానికి సైతం అనుమతులు ఉన్నాయని త్వరలోనే వాటి పనులు ప్రారంభమవుతాయని ఎమ్మెల్యే తెలిపారు.విద్యార్థులు చదువుతోపాటు క్రీడలపైను ప్రత్యేక దృష్టి సారిస్తే దేశ విదేశాల్లోనూ మన వనపర్తి ప్రతిభను చాటి చెప్పిన వారవుతారని ఎమ్మెల్యే విద్యార్థులకు సూచించారు.విద్యతో పాటు క్రీడలపై దృష్టి సారించిన రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థుల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని వసతి గృహాల్లో కాస్మోటిక్ ఛార్జీలను పెంచిందని అదేవిధంగా నాణ్యమైన ఆహారాన్ని అందించేందుకు తాను సన్న బియ్యం పంపిణీ చేస్తుందని ఎమ్మెల్యే తెలిపారు.

## వైద్య కళాశాల నిర్మాణ పనులు వేగవంతం చేయండి: జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్



**నిర్మల్ ప్రజాబలం ప్రతినిధి:**జిల్లా కేంద్రంలోని వైద్య కళాశాలలో ఆర్అండ్‌బీ పరిధిలో జరుగుతున్న అన్ని నిర్మాణ పనులను వేగవంతంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ సంబంధిత అధికారులను ఆదేశించారు.

బుధవారం కలెక్టరేట్‌లోని తన ఛాంబరులో ఆర్అండ్‌బీ విభాగాధికారులతో కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. వైద్య కళాశాల, నర్సింగ్ కళాశాలలో జరుగుతున్న నిర్మాణ పనుల పురోగతిని సమీక్షించి, ప్రతి విభాగానికి సంబంధించిన వివరాలను కలెక్టర్ అధికారులను అడిగి తెలుసుకున్నారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, విద్యార్థులు త్వరగా వైద్య విద్యను ప్రారంభించేందుకు అవసరమైన అన్ని వసతులు సిద్ధంగా ఉండాలని, పనులన్నీ నాణ్యవంతంగా నిర్ణీత గడువులోపు పూర్తి చేయాలని సూచించారు. ప్రస్తుతం 270 మంది విద్యార్థులకు వసతి కల్పించగల 154 గదుల బాలుర వసతి గృహం, అలాగే 362 మంది బాలికలకు వసతి కల్పించగల 200 గదుల బాలికల వసతి గృహం నిర్మాణంలో ఉన్నాయని అధికారులు వివరించారు. అదేవిధంగా గెస్ట్ హౌస్, ప్రిన్సిపల్, సూపరింటెండెంట్‌ల వసతి గృహాలు, ఇతర విభాగాల నిర్మాణాలు కూడా పురోగతిలో ఉన్నాయని తెలిపారు. నిర్మాణ పనుల నాణ్యతను క్రమం తప్పకుండా పరిశీలిస్తూ ఉండాలని, అవసరమైన సదుపాయాలను సమయానికి పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు.

ఈ సమావేశంలో ఆర్అండ్‌బీ ఇంచార్జి ఈఈ నర్సయ్య, ఇంజనీరింగ్ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## గాలికుంటు వ్యాధి నిర్మూలన టీకాల కార్యక్రమం గోడప్రతులను ఆవిష్కరించిన కలెక్టర్ అభిలాష అభినవ్.



**నిర్మల్ ప్రజాబలం ప్రతినిధి:**జిల్లాలో పశువుల్లో వచ్చే గాలికుంటు వ్యాధి నిర్మూలనకు రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ఉచిత టీకాల కార్యక్రమానికి సంబంధించిన గోడప్రతులను జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ బుధవారం తన ఛాంబర్‌లో ఆవిష్కరించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, అక్టోబర్ 15వ తేదీ నుండి నెల రోజులపాటు జిల్లాలోని అన్ని మండలాల్లో గాలికుంటు వ్యాధి నిర్మూలన టీకాల కార్యక్రమాన్ని విస్తృతంగా నిర్వహించనున్నట్లు తెలిపారు. పశువులకు ఉచితంగా టీకాలు వేసి వ్యాధి వ్యాప్తిని అరికట్టడం ద్వారా పశువుల ఆరోగ్యాన్ని కాపాడడమే లక్ష్యమని పేర్కొన్నారు.

ప్రతి గ్రామంలో ప్రత్యేక పశువైద్య బృందాలు ఏర్పాటుచేసి ఇంటింటికీ తిరిగి పశువులకు టీకాలు అందించాలని, కార్యక్రమం ఎక్కడా లోటుపాట్లకు తావు లేకుండా సమన్వయంతో అమలు చేయాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు. రైతులు, పశు యజమానులు ఈ కార్యక్రమానికి చురుకుగా సహకరించాలని, టీకాలు వేయించుకోవడంలో నిర్లక్ష్యం వహించరాదని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా జిల్లా పశువైద్యాధికారి రాజేశ్వర్, సహాయ పశువైద్యాధికారి బాలిక్ అహ్మద్, తదితరులు పాల్గొన్నారు.

## అంత్యక్రియలకు ఆర్థిక సహాయం అందించిన త్రిష రాజనర్సింహ ఫౌండేషన్



**అందులో నియోజకవర్గం ప్రతినిధి అక్టోబర్ 15 (ప్రజాబలం) సంగారెడ్డి జిల్లా :** పుల్కల్ మండలం ఎస్,ఇటిక్యాల గ్రామానికి చెందిన గజ్జోడ వంశీ, ఆకస్మిక మరణ, విషయం గ్రామ పెద్దల ద్వారా మంత్రి దామోదర్ రాజనర్సింహ దృష్టికి, త్రిష రాజనర్సింహ ఫౌండేషన్ దృష్టికి తీసుకు వెల్లగా, తక్షణ సహాయంగా అంత్యక్రియల కోసం, ఆర్థిక సహాయం అందించడం జరిగింది, అలాగే వారి కుటుంబాన్ని, అన్ని విధాల ఆదుకుంటామని, భరోసా ఇవ్వడం జరిగింది, త్రిష రాజనర్సింహ గ్రామ పార్టీ నాయకుల ద్వారా, బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం అందించడం జరిగింది, ఈ కార్యక్రమంలో ఇటిక్యాల గ్రామ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు, లక్ష్మారెడ్డి, ఉపాధ్యక్షుడు ఎర్రోళ్ల లక్ష్మణ్, ఆత్మ కమిటీ డైరెక్టర్ లింగం, సత్తిరెడ్డి, మధుసూదన్ రెడ్డి, వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు....

## వరిలో చీడపురుగుల నివారణకు సూచనలు

కమాన్ పూర్ వరిలో చీడపురుగుల నివారణకు వ్యవసాయ అధికారులు పలు సూచనలు చేశారు.పాలకుర్తి మండలం కన్నాల గ్రామం లో వ్యవసాయ సహాయ సంచాలకులు(డిస్ట్రిక్ట్ అగ్రికల్చర్ ఆఫీస్) నుండి జక్కుల కాంత రావు తన క్షేత్ర పర్యటన లో పలు సూచనలు రైతులకు చేసారు .పెద్దపల్లి జిల్లా లో వరి ప్రధానమైన పంట,ఈ సంవత్సరం వరి పంటల కు తెగుళ్లు విస్తృతంగా వ్యాప్తి చెందాయి అని , వరి పంట ఈని గొలుసులు బయటకు వచ్చాక గింజ గట్టి పడకుండా తాలుపోయి తెల్లగా నిలబడిపోతుంది మరియు ఆకులు ఎర్రబారుతున్నాయి అని ఈ సమస్య వివిధ చీడపీడల ద్వారా ఏర్పడుతుంది అలాగే మన జిల్లా లో గత మాసం అధిక వర్షాలు కురవడం ప్రస్తుత వాతావరణ పరిస్థితుల ప్రభావం మరియు అధిక యూరియా వాడడం వల్ల ఇట్టి చీడ పీడలు అన్ని పొలాలకు వ్యాప్తి చెందాయి అని ఈ సందర్భంగా ఆయన రైతులకు తెలియజేసారు. మన పాలకుర్తి మండలం లో రైతులు వరిలో ఎండాకు తెగులు, సుడిదోమ వస్తున్నందున రైతులు తమ తమ పొలాల్లో గమనించి వెంటనే సరైన మందులను వ్యవసాయ అధికారులను సంప్రదించి పిచికారి చేసుకోవాలని అందుకుగాను వెంటనే గాలి, ఎండ తగిలేలా పొలం పాయలు తీసి మందును మొక్క యొక్క మొదళ్ళు లో పడేలా పిచికారి చేయాలన్నారు. పైమెట్రీ జైన్ 50% డబ్ల్యూజి120 గ్రాములు/ ఎకరం పొలానికి లేదా ట్రై ఫ్లూమెజోపైరం (పెక్సాలన్ ) 100 మిల్లి లీటర్లు/ ఎకరం పొలానికి పిచికారి చేయాలని ఈ సందర్భంగా వారు సూచించారు.విధిగా వరి పంటలో వచ్చే అగ్గి తెగులును ముందస్తు గుర్తించి నివారణకు ట్రైసైక్లోజోల్ 1.6 గ్రాములు లేదా కాసుగామైసిన్ 2.5 మి.లీ. లీటరు నీటికి కలిపి పిచికారీ చేసుకోవాలి అని సూచించారు.రైతులు ప్రతి సీజన్లో విత్తనాన్ని కొనకుండా తమ క్షేత్రం లోనే వరి విత్తనాలు అభివృద్ధి చేసుకొని వాడుకుంటే, విత్తన పెట్టుబడి మిగలడమే కాకుండ అధిక దిగుబడులు పొందవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి బాలురి శశిధర్ , వ్యవసాయ అధికారి బండి ప్రమోద్ కుమార్ ,వ్యవసాయ సహాయ సంచాలకులు (డిస్ట్రిక్ట్ అగ్రికల్చర్ ఆఫీస్ ,పెద్దపల్లి ) జక్కుల కాంత రావు మరియు వరి సాగు రైతులు మల్కా చంద్రయ్య ,పుప్పాల మల్లేష్ ,భూతగడ్డల మొగిళి ,వంగల సుధాకర్ ,నక్కిరెడ్డి శ్రీనినివాస్ తదితర రైతులు పాలుగున్నరు .

## బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో బీసీ సంఘం నేతల ఆదిపత్య పోరు ఆర్.కృష్ణయ్య వర్గీయుల మద్య ఆదిపత్య పోరు .. ఒకరిపై ఒకరుం చేయి చేసుకున్న వైనం..



**హైదరాబాద్ అక్టోబర్ 15ప్రజాబలం ప్రతినిధి:** బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఆర్.కృష్ణయ్య వర్గీయుల మద్య ఆదిపత్య పోరు బగ్గుమంది. బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో చినుకు చినుకు గాలివానై తారా స్తాయికి చేరుకుని ఒకరిపై ఒకరుం చేయి చేసుకున్నారు.ఆర్.కృష్ణయ్య వర్గీయులయిన బీసీ సంఘము నేతలు గుజ్జ సత్యం, గుజ్జ కృష్ణ బిజెపి రాష్ట్ర అద్యక్షులు ఎన్.రామచంద్ర రావు తో ఫోటోలు దిగే సమయం లో ఆదిపత్య పోరు కొట్టొచ్చినట్లు కనబడింది. బీసీ సంక్షేమ సంఘం జాతీయ కన్వినర్ గుజ్జ కృష్ణ ను సంఘం జాతీయ ఉపాధ్యక్షులు గుజ్జ సత్యం అనుచరుడు ఫోటోలు దిగే సమయం లో గుజ్జ కృష్ణ ను హోదాను మరిచి పక్కకు తోసాడు.జూనియర్ అయ్యి ఉండి ఫోటోలకు ఎలా ముందుకి వెళ్తావు అంటూ ఒక్కరిపై ఒక్కరు అరుస్తూ పక్కకు తోయగా,వెంటనే స్పందించిన గుజ్జ కృష్ణ అనుచరుడు తోసిన వ్యక్తి పై దాడికి పాల్పడం తో పరిస్థితి ఉద్రుతంగా మారి ఒకరిపై ఒప్కరు చేయి చేసుని నానా భీబస్తం సృష్టించారు. వెంటనే స్పందదించిన బిజెపి రాష్ట్ర అద్యక్షుడు రామచంద్రా రావు జోక్యం తో గొడవ సద్దుమణిగింది. ఈ నెల 18 న బంద్ కు మద్దతు ఇవ్వాలని ఆర్ కృష్ణయ్య తో కలిసి బీసీ సంక్షేమ సంఘం నేతలు బిజేపీ రాష్ట్ర కార్యాలయానికి వచ్చారు.రామచంద్ర రావు, ఆర్ కృష్ణయ్య ముందే గొడవ అవ్వడం గమనార్హం

# రాజన్న ఆలయ అభివృద్ధి ప్రధాన ఎజెండా.

**అందరి సలహాలు, సూచనల మేరకు పనులు.**

**19న వేములవాడకు శృంగేరి పీఠాధిపతి రాక.**

**వేములవాడ ఆలయ అభివృద్ధి, విస్తరణ పనులపై సమీక్షా సమావేశం.**

**రాజన్న భక్తులకు ఆలయ ఆవరణలో ఎల్ఈడి స్క్రీన్/ప్రచార రథంలో దర్శనం.**



**వేములవాడ టౌన్, (ప్రజాబలం),** బుధవారం రోజున వేములవాడ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అధ్యక్షతన నిర్వహించిన సమీక్ష సమావేశంలో దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ శైలజ రామయ్యర్, వీటి ఏడిఏ వైస్ చైర్మన్, రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ ఎం. హరిత, రాజన్న రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ మహేష్ బి గీతే హాజరైనారు.

రాజన్న ఆలయ అభివృద్ధి ప్రధాన ఏజెండా అని ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ తెలిపారు. వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయ విస్తరణ, అభివృద్ధి ఈనెల 19వ తేదీన శృంగేరి పిఠాధిపతి శ్రీ శ్రీ విధుశేఖర భారతి స్వామి రాక సందర్భంగా చేయాల్సిన ఏర్పాట్లపై వేములవాడలో సమీక్ష సమావేశం బుధవారం నిర్వహించగా ఇట్టి సమీక్ష సమావేశానికి ముఖ్యఅతిథిగా ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ శైలజ రామయ్య ర్, వీటి ఏడిఏ వైస్ చైర్మన్ కలెక్టర్ ఎం. హరిత, ఎస్పీ మహేష్ బి గీతే తదితరులు కలిసి సమీక్ష సమావేశం నిర్వహించారు.

ఆలయ ఆవరణలో కూల్చివేసిన భవనాలను పరిశీలించారు.

ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ మాట్లాడుతూ రాజన్న ఆలయ అభివృద్ధి, విస్తరణ పనులు భక్తుల విశ్వాసాలు, అభిప్రాయాలు, పండితులు ఇతర ప్రముఖుల సలహాలు సూచనల మేరకు చేస్తున్నామని తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డి ,ఇతర మంత్రులు సహకారంతో పనులు ముందుకు సాగుతున్నాయని వివరించారు. మొదటి దశలో 76 కోట్ల రూపాయలతో ప్రధాన ఆలయ విస్తరణ, అభివృద్ధి, 35 కోట్ల రూపాయలతో అన్న ప్రసాద వితరణశాల, 47 కోట్ల రూపాయలతో ప్రధాన రహదారి విస్తరణ పనులకు శ్రీకారం చుట్టామని తెలిపారు. భక్తుల విశ్వాసాలు, నమ్మకాలక అనుగుణంగా ఆలయ అభివృద్ధి విస్తరణ చేస్తున్నామని స్పష్టం చేశారు. ఆలయ అభివృద్ధికి అందరూ సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఆలయ పనులపై అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షిస్తున్నామని తెలిపారు. ఈనెల 19వ తేదీన శృంగేరి పీఠాధిపతి శ్రీశ్రీశ్రీ విధిశేఖర భారతి స్వామి రానున్నారని ఆయన వెల్లడించారు. ఈ మేరకు చేయాల్సిన ఏర్పాట్లపై సమీక్షించమని పేర్కొన్నారు.





టెండర్లు పూర్తి.

రాజన్న ఆలయ అభివృద్ధి మరియు విస్తరణ నేపథ్యంలో ఆలయ ఆవరణలోని పలు భవనాలు తొలగించామని దేవాదాశాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ శైలజ రామయ్యర్ తెలిపారు. ఆలయ అభివృద్ధికి సంబంధించిన టెండర్లు పూర్తి అయ్యాయని మూడు వారాల్లో పనులు వేగంగా చేపడతామని వివరించారు. రాజన్న ఆలయ విస్తరణ నేపథ్యంలో స్వామివారి దర్శనార్థం ఆలయ ఆవరణలోని రావిచెట్టు వద్ద ఎల్ఈడి స్క్రీన్ ఏర్పాటు చేస్తామని, ఆలయ ధర్మ ప్రచార రథంలో గర్భగుడిలో ఉన్న శ్రీ లక్ష్మీ గణపతి సమేత, శ్రీ పార్వతి రాజరాజేశ్వర స్వామి వారల దివ్య దర్శనం కల్పిస్తామని, శ్రీ స్వామివారి మొక్కుబడి నిమిత్తము టికెట్లు పొందిన భక్తుల కోసం గర్భాలయంలో ఏకాంతంగా జరుగు సేవలలో వారి గోత్రనామాలు చదివి పూజలు నిర్వహించి ఎల్ఈడి మాధ్యమం ద్వారా ప్రసారం చేయబడును అని తెలిపారు. అలాగే శ్రీ భీమేశ్వరాలయంలో వివిధ మొక్కుబడులు చెల్లించేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తామని వెల్లడించారు.

ఇట్టి సమీక్ష సమావేశంలో దేవాదాయశాఖ ధార్మిక అడ్వైజర్ గోవింద హరి, కార్యనిర్వాణాధికారి రమాదేవి, ఆర్కిటెక్ట్ సూర్యనారాయణమూర్తి, అడిషనల్ ఎస్పీ శేషాద్రిని రెడ్డి, ఆలయ ప్రధాన అర్చకులు మరియు ఇన్చార్జి స్థానాచారి నమిలికొండ ఉమేష్, ఆలయ అర్చకులు మరియు ఇతర అధికారులు పాల్గొన్నారు.

# అన్ని రంగాల్లో ఏపీ నెం.1 ఉండాలనేదే కూటమి ప్రభుత్వ లక్ష్యం

# మంగళగిరిలో యుద్ధప్రాతిపదికన అభివృద్ధి పనులు చేస్తున్నాం

**గూగుల్ తో పాటు డీలర్ షిప్ లు కూడా ముఖ్యమే**

**గతంలో కూల్చేందుకు బుల్డోజర్లు, ఇప్పుడు మాత్రం అభివృద్ధి కోసం!**

**మంగళగిరిలో లక్ష్మీ గ్రూప్ ఆధ్వర్యంలో టాటా హిటాచీ డీలర్ షిప్ షోరూం, మెషిన్ కేర్ ఫెసిలిటీని ప్రారంభించిన మంత్రి నారా లోకేష్**









మంగళగిరి: అన్ని రంగాల్లో ఏపీ నెం.గా ఉండాలనేదే కూటమి ప్రభుత్వ లక్ష్యమని, దేశంలోనే మంగళగిరిని అభివృద్ధి పథాన నిలుపుతామని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. మంగళగిరి బైపాస్ ఆత్మకూరులో లక్ష్మీ గ్రూప్ ఆధ్వర్యంలో శ్రీ ధనలక్ష్మి ఆటో ఏజెన్సీస్ ప్రైవేట్ లిమిటెడ్ నూతనంగా ఏర్పాటుచేసిన టాటా హిటాచీ డీలర్ షిప్ షోరూం, మెషిన్ కేర్ ఫెసిలిటీని రిబ్బన్ కట్ చేసి మంత్రి నారా లోకేష్ లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సభలో మంత్రి నారా లోకేష్ మాట్లాడుతూ.. ఇక్కడకు వస్తుంటే రోడ్డుపైన ఒక ఎక్స్ కవేటర్ పెట్టారు. అది చూసినప్పుడు నాకు 2019-24 మధ్య రోజులు గుర్తుకువచ్చాయి. గత ప్రభుత్వంలో శుక్ర, శనివారాలు వస్తే ఈ బుల్డోజర్ ను ఎవరో ఒకరి ఇంటికి పంపేవారు. ఎవరో ఒకరిని ఇబ్బంది పెట్టాలని గత ప్రభుత్వం ప్రయత్నించింది. ప్రజా ప్రభుత్వంలో మాత్రం ఎక్స కవేటర్స్ ను అభివృద్ధి కోసం, అమరావతి పనులు, రోడ్లు అభివృద్ధి చేసేందుకు ఉపయోగిస్తోంది. మంగళగిరి అమరావతికి ముఖద్వారం. అమరావతిలో పనులు చేసే వారు మంగళగిరిలోనే ఉండాలి. సోషల్ ఇన్ ఫ్రాస్ట్రక్చర్, ఎకో సిస్టమ్ మంగళగిరిలోనే ఇప్పుడు సిద్ధంగా ఉంది. 2019 ఎన్నికల్లో 21 రోజుల ముందు మంగళగిరికి వచ్చా. మీ సమస్యలను నేను అర్థం చేసుకోలేకపోయా, నేనేంటో మీకు తెలియదు. 5300 ఓట్ల తేడాతో ఓడిపోయాను. ఐదేళ్లపాటు మీకు అందుబాటులో ఉండి మీ సమస్యలు తెలుసుకున్నా. ప్రభుత్వం కంటే మెరుగైన సేవా కార్యక్రమాలను ఆనాడు నేను చేశాను.

**మంగళగిరిలో యుద్ధప్రాతిపదికన అభివృద్ధి పనులు చేస్తున్నాం**

2024 ఎన్నికల్లో మంగళగిరిలో పోటీ చేయవద్దని నన్ను చాలా మంది కోరారు. అయినా ఇక్కడి నుంచే పోటీచేసి గెలుస్తానని చెప్పా. 53వేల ఓట్ల మెజార్టీతో గెలిపించాలని ఆనాడు కోరా. ఏకంగా నన్ను 91వేల ఓట్ల మెజార్టీతో గెలిపించి నన్ను శాసనసభకు పంపించారు. ఈ రోజు సీఎం గారు, డిప్యూటీ సీఎం గారు, సహచర మంత్రులను కలిసి మంగళగిరి పని అంటే కాదు అని చెప్పేవారే లేరు. ఇంటి పట్టాలు, వంద పడకల ఆసుపత్రి, స్మశానాల అభివృద్ధి, కమ్యూనిటీ భవనాలు, భూగర్భ డ్రైనేజీ, తాగునీరు వంటి అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాం. మంగళగిరిలో యుద్ధప్రాతిపదికన అభివృద్ధి పనులు చేస్తున్నాం. ఇది బుల్డోజర్ ను మంచి కార్యక్రమాలకు వినియోగిస్తున్నాం. జెమ్స్ అండ్ జ్యూయలరీ పార్క్ ను మంగళగిరిలో ఏర్పాటుచేస్తాం. ఎంత పని ఒత్తిడి ఉన్నా ముందు మంగళగిరికే ప్రాధాన్యత ఇస్తాను. గూగుల్ ఎంత ముఖ్యమో డీలర్ షిప్ కూడా నాకు అంతే ముఖ్యం.

**గూగుల్ తో పాటు డీలర్ షిప్ లు కూడా ముఖ్యమే**

డీలర్ షిప్ వల్ల ఎంతోమందికి ఉద్యోగాలు కల్పిస్తున్నారు. ప్రతి ఉద్యోగం ఎంతో ముఖ్యం. గూగుల్ లాంటి సంస్థ వస్తే సరిపోదు. వారు భవన నిర్మాణాలు చేయాలంటే ఎకో సిస్టమ్ కావాలి. ఇదే ఎక్స్ కవేటర్, బుల్డోజర్ కూడా అవసరం. దానికి సర్వీస్ సెంటర్ కావాలి. చంద్రబాబు గారిని చూసే నేను ఇది నేర్చుకున్నా. ఐదేళ్లలో 20 లక్షల ఉద్యోగాలు కల్పిస్తామని హామీ ఇచ్చాం. డీలర్ షిప్ ల వల్ల కూడా ఉద్యోగాల కల్పన జరుగుతుంది. మొత్తం ఎకో సిస్టమ్ వస్తే మేం ఇవన్నీ సాధించగలగుతాం. ఇతర డీలర్ షిప్ లను కూడా మంగళగిరి ఏర్పాటుచేస్తే మా యువతకు ఉద్యోగాలు వస్తాయని కంభంపాటి గారిని కోరుతున్నా. లక్ష్మీ గ్రూప్ ను చూస్తూ పెరిగాను. ఎంతో నిబద్ధత గల సంస్థ. టీడీపీ ఎంతోమంది ఎదుగుదలకు తోడ్పడింది. కంభంపాటి గారు దాదాపు 6వేల మందికి ఉద్యోగాలు కల్పించారు. సంస్థ మరింత వృద్ధిలోకి రావాలని కోరుకుంటున్నాను. దేశంలోనే

**మంగళగిరిని నెం.1గా అభివృద్ధి చేస్తాం**

మంగళగిరి ప్రజలకు అందుబాటులో ఉంటా. దేశంలోనే మంగళగిరి నియోజకవర్గాన్ని నెం.1 అభివృద్ధి చేస్తాం. వచ్చే నెలలో భూగర్భ డ్రైనేజీ పనులు కూడా ప్రారంభిస్తాం. టాటా హిటాచీ ఎండీ సందీప్ సింగ్ మద్దతు ఏపీకి ఉండాలని కోరుకుంటున్నాను. కంపెనీలు ఏపీకి రావడం వెనుక అనేక మంది కృషి ఉంది. అన్ని రంగాల్లో ఏపీ నెం.1 ఉండాలనేదే మా లక్ష్యం అని అన్నారు. అనంతరం ఎక్స్ కవేటర్లను కొనుగోలు చేసిన పలువురు కష్టమర్లకు మంత్రి నారా లోకేష్ చేతుల మీదుగా తాళాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో లక్ష్మీ గ్రూప్ ఫౌండర్ అండ్ ఛైర్మన్ కంభంపాటి రామ్మోహన్ రావు, టాటా హిటాచీ ఎండీ సందీప్ సింగ్, లక్ష్మీ గ్రూప్ ఎండీ కె.జయరాం, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ జి.భరత్ భూషణ్, ఆపరేషనల్ డైరెక్టర్ కె.వెంకట శివరామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.


ఓం శ్రీ గణేశాయ నమః ఓం నమః శివాయః

శ్రీ పంచభూత లింగేశ్వరస్వామి దేవాలయం

# 47-15, యాద అశోక్ గుప్త గల్లీ, శ్రీ ద్వాదశ జ్యోతిర్లింగాల సత్రం ఎదురుగా, పీడీఆర్ మాల్ ఎదురువీధిలో, యూనియన్ బ్యాంక్ సమీపంలో, లక్సారోడ్, వారణాశి-01

తెలుగువారి శివాలయం - కాశీ

కాశీలోని శ్రీ పంచభూత లింగేశ్వర స్వామి దేవాలయంలో కార్తీకమాసం అక్టోబరు 21 - నవంబరు 20 వరకు 30 రోజులపాటు తమ గోత్ర నామాలతో

రుద్రాభిషేకము

వందలాది సంవత్సరాల అతి పురాతన, శక్తివంతమైన మహిమలు గల మన తెలుగువారి ఆధ్వర్యంలో 300కు పైగా శివలింగ ప్రతిష్టలు జరిగి నిత్య పూజాధికారాలు జరుగుతున్న కాశీ పుణ్య క్షేత్రంలోని శ్రీ పంచ భూత లింగేశ్వర స్వామి దేవాలయంలో ప్రతి సంవత్సరం మాదిరిగానే ఈసారి కూడా కార్తీక మాస 30 రోజులపాటు ప్రత్యేక రుద్రాభిషేకం ఏర్పాటు చేస్తున్నాము.

పూజాద్రవ్యముల నిమిత్తం రుసుము రూ. 1,500/- గా నిర్ణయించడమైనది. పూజ సామాన్లు మొత్తం ఆలయ కమిటీ వారు సమాకూర్చగలరు

ఆసక్తి గల భక్తులు వెంటనే రుసుము చెల్లించి తమ దంపతుల పేర్లు, గోత్రం తెలిపిన యెడల వాట్సాప్ గ్రూప్ ఏర్పాటు చేసి రెగ్యులర్‌గా వీడియో, ఫోటోలు పంపించగలము.

రుద్రాభిషేకంలో పాల్గొను వారు రూపాయలు ఈ క్రింది ట్రస్ట్ అకౌంట్ కు పంపగలరు.

In favour of
SRI KASHI ASHRAY TRUST
Bank : Karur Vysya Bank
A/c No : 1456145000000012
IFSC : KVBL0001456
Branch: Dilsukhnagar.

SRI KASHI ASHRAY TRUST

Devotees can send their Donations to TRUST Google Pay No: 90147 94483

యాద అశోక్ గుప్త
ఛైర్మన్: శ్రీ పంచభూత లింగేశ్వర స్వామీ దేవాలయము - కాశీ
సెల్: 92468 22788

రూపాయలు పంపిన తర్వాత వివరాలు 92468 22788 నెంబర్ కు తెలపగలరు. రసీదు కొరియర్ లో పంపగలము.



## ఏపీలో రేపు ప్రధాని నరేంద్ర మోదీ పర్యటనపై ముఖ్యమంత్రి చంద్రబాబు టెలికాన్ఫరెన్స్

**మంత్రులు, నంద్యాల, కర్నూలు జిల్లా కూటమి ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, నేతలతో మాట్లాడిన సీఎం**

**ప్రధాని పర్యటనను విజయవంతం చేయాలని నేతలకు పిలుపు**

**టెలీకాన్ఫరెన్స్‌లో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ...**

**రేపు ప్రధానమంత్రి నరేంద్రమోదీ శ్రీశైలం, కర్నూలు పర్యటనలను గ్రాండ్ సక్సెస్ చేద్దాం. డబుల్ ఇంజిన్ సర్కార్ విధానాలతో రాష్ట్రానికి అనేక ప్రయోజనాలు చేకూరుతున్నాయి.**




కేంద్ర సహకారంతో అనేక పాలసీలు, సంక్షేమ కార్యక్రమాలతో రాష్ట్రానికి పెద్దఎత్తున లాభం చేకూరుతోంది.
ఏపీలో గూగుల్ ఏఐ డేటా హబ్ ఏర్పాటు చేసేందుకు ఢిల్లీలో నిన్న గూగుల్ సంస్థతో ఒప్పందం చేసుకున్నాం. ఇది చారిత్రాత్మక నిర్ణయం.
1998లో మైక్రోసాఫ్ట్ హైదరాబాద్ రాకతో ఐటీ ఎకో సిస్టం ఏర్పడి.. నాలెడ్జి ఎకనామీకి పునాది పడింది.
ఏపీకి గూగుల్ డేటా హబ్ రావటంలో ప్రధాని మోదీ, కేంద్రమంత్రులు నిర్మలా సీతారామన్, అశ్వనీ వైష్ణవ్ చొరవ ఉంది.
గూగుల్ రావడానికి ఐటీ మంత్రి లోకేష్ ప్రధాన పాత్ర పోషించారు.
అధికారంలోకి వచ్చిన వెంటనే గూగుల్ ప్రతినిధులతో సంప్రదించి రాష్ట్రానికి వచ్చేలా చేశారు.
అతిపెద్ద ఏఐ డేటా హబ్ ఏర్పాటుకు 15 బిలియన్ డాలర్ల పెట్టుబడితో గూగుల్ ముందుకు వచ్చింది
దేశంలోనే ఇది అతిపెద్ద విదేశీ ప్రత్యక్ష పెట్టుబడి పెట్టుబడి.
విభజనతో ఎదుర్కోన్న ఇబ్బందుల కంటే గత పాలకులు చేసిన విధ్వంసంతో రాష్ట్రం తీవ్రంగా నష్టపోయింది.
పాలనా పరంగా అనేక తప్పులు చేశారు...వాటిని సరి చేయడానికే చాలా సమయం పట్టింది.
యోగాంధ్ర, అమరావతి రీస్టార్ట్ లాంటి కార్యక్రమాలను విజయవంతం చేశాం.
ఇప్పుడు ప్రధాని మోదీ పాల్గోనే సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్ కార్యక్రమాన్ని కూడా విజయవంతం చేద్దాం అని పిలుపునిస్తున్నాను
జీఎస్టీ 2.0 సంస్కరణలతో ఒక్కో కుటుంబానికి రూ.15 వేలు ఆదా అవుతుంది.
నెక్స్ జెన్ సంస్కరణలపై నెల్లాళ్లుగా విస్తృత ప్రచార కార్యక్రమం నిర్వహిస్తున్నాం
రాయలసీమకు పెద్ద ఎత్తున పరిశ్రమలు తీసుకొస్తున్నాం.
సీమ జిల్లాలు ఉద్యావన పంటలకు కేంద్రంగా మారాయి.
రాష్ట్రంలో పోర్టులు, రైల్వేల కనెక్టివిటీ ద్వారా సంపద సృష్టి జరుగుతుంది.
గత పాలకులు సీమలోని సాగునీటి ప్రాజెక్టులకు కనీసం 2 వేల కోట్లు కూడా ఖర్చు చేయలేదు
రాయలసీమ టూరిజం డెస్టినేషన్‌గా మారుస్తాం.
తిరుపతి, శ్రీశైలం, గండికోట లాంటి ప్రాంతాలను పర్యాటకంగా అభివృద్ధి చేస్తున్నాం
హెల్తీ, వెల్తీ, హ్యాపీ ఏపీ సాధనే లక్ష్యంగా మనం అంతా పనిచేయాలి
రేపు కూడా ప్రధాని రూ.13 వేల కోట్ల విలువైన ప్రాజెక్టుల శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేస్తారు.
కర్నూలులో జీఎస్టీపై ప్రధాని సభకు సభకు వచ్చే వారికి ఇబ్బందులు లేకుండా ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంది.
గ్రామ స్థాయి నుంచి మూడు పార్టీల నేతలు సమన్వ.యంతో ఈ సభను విజయవంతం చేయాలి
కూటమి నేతలంతా కలిసి ఓ మోడల్ స్టేట్‌గా రాష్ట్రాన్ని అగ్రస్థానంలో నిలపాలి.
ప్రధాని మోదీ రాకతో శ్రీశైల క్షేత్రానికి ఒక మహర్ధశ రాబోతోంది.
తిరుమల తర్వాత జ్యోతిర్లింగం, శక్తిపీఠం ఉన్న క్షేత్రంగా శ్రీశైలం అభివృద్ధి చేస్తాం
టెలికాన్ఫరెన్సులో గూగుల్ సంస్థను ఏపీకి తేవటంలో సీఎం, మంత్రి నారా లోకేష్ కృషి ప్రశంసనీయమన్న మంత్రులు, నేతలు.

# జూబ్లీహిల్స్ లో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు విస్తృత ప్రచారం



**ఖమ్మం ప్రతినిధి అక్టోబర్15 (ప్రజాబలం)** జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు విస్తృతంగా ప్రచారం చేపడుతున్నార వెంగళరావు నగర్ పరిధిలో 120,129 బూత్ లలో ఓటర్లను కలుస్తూ ఓట్లు అభ్యర్థిస్తున్నారు.. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ గారిని గెలిపించాలని అభ్యర్ధించారు..ప్రతి వార్డును సందర్శించి ప్రజలతో మాట్లాడారు కాంగ్రెస్ తోనే అభివృద్ధి సాధ్యమని,జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని భారీ మెజారిటీతో గెలిపించాలని ఓటర్లను కోరారు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాటకు కట్టుబడి ఉందని సంక్షేమం అభివృద్ధిని చేసి



# నిర్మాణ పనులు మరింత వేగవంతం చేయాలి

## జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**ప్రజాబలం మంచిర్యాల నియోజకవర్గ రిపోర్టర్ అక్టోబర్ 15 :** మంచిర్యాల జిల్లాలోని హాజీపూర్ మండలం గుడిపేట లో చేపట్టిన ప్రభుత్వ వైద్య కళాశాల భవన నిర్మాణ పనులను మరింత వేగవంతం చేసి త్వరగా పూర్తిచేసే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. బుధవారం గుడిపేటలో నిర్మితమవుతున్న ప్రభుత్వ వైద్య కళాశాల భవన నిర్మాణ పనులను పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... జిల్లాలోని ప్రజలకు మరింత వేగవంతమైన వైద్య సేవలను అందించేందుకు వైద్యులు,సిబ్బంది సంఖ్యను పెంపొందించేందుకు ప్రభుత్వ వైద్య కళాశాలను ఏర్పాటు చేసేందుకు 216 కోట్ల రూపాయల నిధులతో నిర్మాణం చేపట్టడం జరుగుతుందని తెలిపారు.ఈ క్రమంలో భవన నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేసే విధంగా అధికారులు సమన్వయంతో కృషి చేయాలని తెలిపారు.అనంతరం జిల్లా కేంద్రంలోని కాలేజ్ రోడ్డులో నిర్మిస్తున్న ప్రభుత్వ ఆసుపత్రి నిర్మాణ పనులను పరిశీలించి పనులను వేగవంతం చేసి త్వరగా పూర్తి చేసే విధంగా గుత్తేదారుల సమన్వయంతో చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.







# విజయవంతంగా ముగిసిన ఉచిత శిశు హృదయ (పెడియాట్రిక్ కార్డియాక్) స్క్రీనింగ్ శిబిరం

## ఐ ఏ పి అధ్యక్షులు డాక్టర్ కూరపాటి ప్రదీప్ కుమార్



**ఖమ్మం ప్రతినిధి అక్టోబర్ 15 (ప్రజాబలం)** ఖమ్మం చిన్న పిల్లల్లో గుండె సంబంధిత సమస్యలు రోజురోజుకి పెరుగుతున్నాయి అందుకని ఏఐజి హాస్పిటల్స్ బంజారా హిల్స్ హైదరాబాద్ వారి సహకారంతో ఇండియన్ అసోసియేషన్ పెడియాట్రిక్ (ఐ ఏ పి) ఖమ్మం వారి ఆధ్వర్యంలో ఉచిత శిశు హృదయ (పెడియాట్రిక్ కార్డియాక్) స్క్రీనింగ్ శిబిరం ఐఎంఏ హాల్లో ఏర్పాటు చేశామని నిర్వాహకులు తెలిపారు జననానికి సంబంధిత హృదయ సమస్యలు హృదయ స్పందనలో తేడాలు , హృదయంలో రంధ్రాలు శ్వాస సమస్యలు , శ్వాసనాళ ఇన్ఫెక్షన్లు ఉన్న పిల్లలు ఏడుస్తున్నప్పుడు చర్మం నీలిరంగు అవడం వంటివి పై ఉచిత 2 డి ఏకో కో స్క్రీనింగ్ చేయించుకోవడానికి వచ్చిన పిల్లల తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు పుట్టినప్పుడు తీవ్రమైన గుండె సమస్యలు ఉన్న శిశువులకు వెంటనే శస్త్రచికిత్స చేయించుకోవడం అలాగే గతంలో శస్త్రచికిత్స జరిగిన పిల్లలకు అవసరమైన సలహా సూచనలు అందించారు ప్రతి బిడ్డకీ ఆరోగ్యకరమైన హృదయ స్పందన అవసరం ఎంతైనా ఉందన్నారు ఈ కార్యక్రమంలో హెచ్ ఓ డి మరియు సీనియర్ కన్సల్టెంట్ పీడియాట్రిక్ కార్డియాక్ సర్జన్ డాక్టర్ చిన్నస్వామి రెడ్డి కన్సల్టెంట్ పీడియాట్రిక్ కార్డియాక్ డాక్టర్ దసన్న లింగ స్వామి ఇండియన్ అసోసియేషన్ పెడియాట్రిక్ అధ్యక్షులు డాక్టర్ కె ప్రదీప్ కుమార్ సెక్రెటరీ డాక్టర్ ఎ. భారత కుమార్ ట్రెజరర్ డాక్టర్ సాయి భార్గవ లు పాల్గొన్నారు



# జిల్లాలోని పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు అందించాలి

## జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్




**ప్రజాబలం మంచిర్యాల జిల్లా ప్రతినిధి అక్టోబర్ 15 :** జాతీయ పశు వ్యాధుల నివారణ కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వం నిర్వహిస్తున్న ఉచిత గాలికుంటు వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమంలో జిల్లాలోని పశువులకు టీకాలు అందించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. బుధవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలో గల కలెక్టర్ ఛాంబర్ లో జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారి శంకర్, ఇతర అధికారులతో కలిసి గాలికుంటు వ్యాధి నివారణ టీకాల సంబంధిత గోడప్రతులు, కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఈ నెల 15వ తేదీ నుండి నవంబర్ 14వ తేదీ వరకు ప్రతి గ్రామంలో పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో ఉచితంగా గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు అందించడం జరుగుతుందని,4 నెలలు దాటిన ప్రతి పశువుకు ఈ టీకాలు అందించాలని తెలిపారు.కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పశు సంరక్షణలో భాగంగా ఈ కార్యక్రమం చేపట్టడం జరిగిందని,2 లక్షల 42 వేల పశువులకు టీకాలు అందించడం జరుగుతుందని తెలిపారు. ఇందు కొరకు జిల్లాలో 35 బృందాల ద్వారా 94 మంది పశుసంవర్ధక శాఖ ఉద్యోగులు టీకాలను అందిస్తారని తెలిపారు.వ్యాధి కారణంగా పశువులలో పాల ఉత్పత్తి గణనీయంగా తగ్గుతుందని, పునరుత్పత్తి,పని సామర్థ్యం తగ్గడంతో పాడి రైతులకు నష్టం జరుగుతుందని, దీనిని నివారించేందుకు ప్రతి పశువుకు టీకాలు అందించాలని తెలిపారు.టీకాలు వేసిన ప్రతి పశువుకు గుర్తింపు చెవిపోగు వేసి వివరాలను భారత్ పశుధన్ యాప్ లో నమోదు చేయాలని తెలిపారు.గ్రామ పెద్దలు,రైతులు తమ పశువులకు టీకాలు వేయించి వాటి సంరక్షణకు కృషి చేయాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# వానకాలం ధాన్యం కొనుగోళ్ల పై కలెక్టర్లతో మంత్రి సమీక్ష




**ప్రజాబలం ప్రతినిధిమేడ్చల్-మల్కాజిగిరి జిల్లా అక్టోబర్ 15:**రాష్ట్ర ప్రభుత్వం ధాన్యం కొనుగోళ్లను ప్రతిష్టాత్మకంగా తీసుకుంటుందని అందుకుఅవసరమైన చర్యలన్ని సకాలంలో తీసుకోవాలని రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖామంత్రి కెప్టెన్ ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు.

డాక్టర్ బి.ఆర్.అంబెద్కర్ సచివాలయంలో వానాకాలం ధాన్యం కొనుగోళ్ల పై కలెక్టర్లతో వ్యవసాయ శాఖామంత్రి తుమ్మల నాగేశ్వరరావు,ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణా రావు,వ్యవసాయ శాఖా కార్యదర్శి రఘునందన్ రావు,పౌర సరఫరఫరాల శాఖా కమిషనర్ స్టీఫెన్ రవీంద్ర తదితరులు పాల్గొన్నారు.




ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ ధాన్యం దిగుబడిలో తెలంగాణా ఆల్ టైం రికార్డ్ సాధించిందన్నారు. స్వతంత్ర భారతదేశంలోనే ఈ వానాకాలంలో అత్యధికంగా 148.03 లక్షల మెట్రిక్ టన్నుల దిగుబడి

ధాన్యం కొనుగోలులోనూ సరికొత్త రికార్డ్, అధిక దిగుబడి, అధిక కొనుగోళ్ల నేపద్యంలో అధికార యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలన్నారు. ఆయా జిల్లాల కలెక్టర్లు,పౌర సరఫరాల శాఖాధికారులు క్షేత్ర స్థాయిలో పర్యటిస్తూ పర్యవేక్షించాలన్నారు.

ధాన్యం కొనుగోలులో గత అనుభవాలను దృష్టిలో పెట్టుకొని క్షేత్ర స్థాయిలో అధికారులు అప్రమత్తంగా ఉంటూ కొనుగోలు కేంద్రాల వద్ద రైతులకు కనీస సౌకార్యాలు కలిపించచి కొనుగోలు చేసిన ధాన్యాన్ని తరలించేందుకు ఏర్పాటు చేసుకున్న రవాణా వసతి పై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. రైతులు ఎక్కడ కుడా నిరీక్షించకుండా చర్యలు తీసుకోవాలని, మౌలిక సదుపాయాల కల్పన అంశంలో అత్యవసరం అనుకుంటే అదనపు ఖర్చులకు వెనకాడ వద్దని మంత్రి సూచించారు. ధాన్యం కొనుగోలు వివరాలను సత్వరమే నమోదు చేయాలని, నమోదు అయిన కొనుగోళ్లకు 48 గంటలలో చెల్లింపులు జరిగేలా చూడాలని, ధాన్యం కొనుగోళ్ల విషయంలో మిల్లర్లతో సమన్వయం చేసుకోవాలని మద్దతు ధరతో పాటు బోనస్ చెల్లింపులకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని మంత్రి స్పష్టం చేసారు. త్వరితగతిన ధాన్యం కొనుగోళ్లలో తెలంగాణా ముందుందని, ఇది రైతుపక్ష పాత ప్రభుత్వ మని రైతులకు ఎక్కడ కుడా అసౌకర్యం కలుగ కుండా ఆయా జిల్లాల కలెక్టర్లు,పౌర సరఫరా శాఖాధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. మా ప్రభుత్వం ఏర్పడ్డాక ధాన్యం కొనుగోళ్లను వేగవంతం చేశామని, గడిచిన యాసంగి ధాన్యం కొనుగోళ్లలో అధికారుల సమన్వయంతో సత్ఫలితలు సాధించామన్నారు. అధిక దిగుబడి దృష్ట ఈ వానాకాలం కొనుగోళ్లలోనూ అధికారులు మరింత అప్రమత్తంగాఉంటూ, ఏవైన సమస్యలు ఎదురైతే సత్వరం తనను, పౌరసరఫరాల కమిషనర్ ను సంప్రదించాలని తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్సులో మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా నుండి జిల్లా కలెక్టర్ మను చౌదరి, అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి, జిల్లా సివిల్ సప్లై డిఎం సుగుణబాయి, అధికారి శ్రీనివస్ రెడ్డి, జిల్లా వ్యవసాయాధికారి చంద్రకళ, జిల్లా కో ఆపరేటివ్ అధికారి వెంకట్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## కర్నూల్ జిల్లా ప్రధాని సభకు తరలి వెళ్లిన తెలంగాణ ఆర్టీసీ బస్సులు



హైదరాబాద్ అక్టోబర్ 15బీకర్నూలు జిల్లాలో16 న జరుగుతున్న ప్రధానమంత్రి నరేంద్ర మోడీ మహాసభకు తెలంగాణ రాష్ట్రం నుండి ప్రత్యేక బస్సులను పంపినట్లు బర్కత్ పురా డిపో మేనేజర్ మంజుల తెలిపారు. బుధవారం డిపో ఆవరణలో ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ ఆర్టీసీ పైఅధికారుల ఆదేశానుసారం నగరం లోని 16 డిపో ల నుండి దాదాపు 20 బస్సుల చొప్పున కర్నూలు జిల్లాకు ప్రత్యేకంగా పంపినట్టు తెలిపారు. అంతేకాకుండా నగరంలోని ఆయా డిపోల నుండి ఆర్టీసీ బస్సులను అక్కడికి పంపినట్లు అధికారులు వెల్లడించారు.

# రిటైర్డ్ ఉద్యోగుల పెండింగ్ బకాయిల విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ

## భారీ ఎత్తున పెన్షనర్ల ప్రదర్శన ధర్నా









**ఖమ్మం అక్టోబర్ 15 (ప్రజాబలం బ్యూరో)** 30 సంవత్సరములు పైగా ప్రభుత్వ సర్వీసులో సేవలు అందించి రిటైర్ అయిన ప్రభుత్వ ఉద్యోగుల పట్ల రాష్ట్ర ప్రభుత్వం తీవ్ర నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ న్యాయబద్ధంగా రావలసిన ప్రయోజనాలను బకాయిలను విడుదల చేయకుండా వారిని తీవ్ర మానసిక ఆందోళనకు గురి చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వ విధానాలు నిరసిస్తూ ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం జిల్లా శాఖ ఆధ్వర్యంలో కలెక్టర్ కార్యాలయం వద్ద నిరసన ప్రదర్శన ధర్నా నిర్వహించారు.

ఈ ధర్నా శిబిరాన్ని ప్రారంభిస్తూ జిల్లా అధ్యక్షులు కళ్యాణం కృష్ణయ్య మాట్లాడుతూ గత 18 నెలలుగా రిటైర్ అయిన ఉద్యోగుల జిపిఎఫ్ గ్రాచుటీ కమ్యూ టేషన్ సరెండర్ లీవ్ తదితర ఆర్థిక బకాయిలను విడుదల చేయకపోవడంతో జిల్లాలో కొంతమంది రిటైర్డ్ ఉద్యోగులు ఆవేదన చెంది మరణించారు. వారి మరణానికి బాధ్యులు ఎవరని ఆయన ప్రశ్నించారు. 2024 మార్చి తదుపరి ఉద్యోగ విరమణ చేసిన వారికి పెన్షనరీ ప్రయోజనాలు రాకపోవటంతో ఆవేదన చెంది జీవితాన్ని చాలిస్తున్నారు..

జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం సుబ్బయ్య మాట్లాడుతూ ముఖ్యమంత్రి బకాయిల చెల్లింపు కోసం ఏడు వందల కోట్లు విడుదల చేస్తామని ప్రకటించి మాట నిలుపుకోలేదని దానితో అనేక చెల్లింపులు నిలిచిపోవడంతో వేలాదిమంది రిటైర్డ్ ఉద్యోగులు ఆర్థిక మానసిక సమస్యలతో సతమత వ మ వ త ం న్నా ర ని తెలిపారు. జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఉన్న సబ్ ట్రెజరీ కార్యాలయాన్ని ఖమ్మం నగరానికి మార్చాలని ఎన్నిసార్లు విజ్ఞప్తి చేసిన చర్యలు తీసుకోకపోవడంతో ఖమ్మం నగరం నుండి పెన్షనర్లు సబ్ ట్రెజరీ కార్యాలయానికి రాలేక ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. జిల్లా కార్యదర్శి తాళ్లూరి వేణు మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రిలోని వెల్నెస్ సెంటర్లో మందులన్నీ లభించడం లేదని అన్ని రకాల పరీక్షలు నిర్వహించడం లేదని దానితో అనేకమంది ప్రైవేట్ ఆసుపత్రులను ఆశ్రయించవలసి వస్తుందని జిల్లా కలెక్టర్ మంత్రివర్యులు జోక్యం చేసుకొని వెల్నెస్ సెంటర్ను ఆధునికరించాలని తెలిపారు. భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 21 ప్రకారం గౌరవంగా జీవించే హక్కును పెన్షనర్లకు కల్పించాలని అదేవిధంగా సీనియర్ సిటిజన్స్ గౌరవంగా జీవించే హక్కును కాలరాయొద్దని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి మరియు మానవ హక్కుల కమిషన్ 2007 ప్రకారం వృద్ధుల హక్కులను పరిరక్షించాలని తెలిపారు. రిటైర్డ్ ఉద్యోగుల హక్కులను కాపాడాలని తెలిపారు. పంచాయతీ రాజ్ మాజీ సంఘ నాయకులు వెంకటపతి రాజు మాట్లాడుతూ రిటైర్డ్ ఉద్యోగుల హక్కులను ప్రభుత్వం ఉల్లంఘించవద్దని వారికి ధర్మబద్ధంగా రావలసిన ప్రయోజనాలను వెంటనే కల్పించాలని తెలిపారు. సీనియర్ నాయకులు ఎన్ కృష్ణమోహన్ మాట్లాడుతూ ప్రభుత్వం ఇవ్వవలసిన ఐదు డి ఏ లను మరియు పిఆర్సి ప్రయోజనాలను కల్పించాలని. గత ప్రభుత్వం పై ఉద్యోగ పెన్షనర్లకు ఉన్న వ్యతిరేకతతోనే నేడున్న ప్రభుత్వాన్ని బలపరిచామని ఈ విషయం గుర్తుంచుకొని ఉద్యోగస్తులను పెన్షనర్లను ఇబ్బందులకు గురి చేయవద్దని తెలిపారు. ధర్నా శిబిరం నుండి జిల్లా కలెక్టర్ కార్యాలయం పెన్షనర్లు ప్లకార్డులతో ప్రదర్శన నిర్వహించారు ఎస్ టి ఓ కార్యాలయాన్ని ఖమ్మం నగరానికి మార్చాలని వెల్నెస్ సెంటర్ను ఆధునికరించాలని. జిల్లా మెడికల్ బోర్డులో గల సమస్యలు పరిష్కరించాలని రిటైర్డ్ ఉద్యోగులకు రావలసిన ప్రయోజనాలను వెంటనే విడుదల చేయాలని. 5 పెండింగ్ డీఏలను విడుదల చేయాలని పిఆర్సి ప్రయోజనాలను కల్పించాలని డిమాండ్ చేస్తూ ప్రదర్శనగా జిల్లా కలెక్టర్ వరకు వెళ్లి జిల్లా కలెక్టర్ కి వినతి పత్రాన్ని అందించారు ఈ కార్యక్రమంలో జిల్లాలోని సత్తుపల్లి కల్లూరు వైరా పెనుబల్లి ఏనుకూరు తల్లాడ వైరా మధిర కూసుమంచి నేలకొండపల్లి తదితర మండలాల నుండి వందలాది మంది పెన్షనర్లు ఈ ప్రదర్శన ధర్నాలో పాల్గొన్నారు. జిల్లా ఉపాధ్యక్షులు ఆర్ దుర్గా దేవి సమస్యలను పాట రూపంలో వినిపించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు కళ్యాణం కృష్ణయ్య కార్యదర్శి ఎం సుబ్బయ్య జిల్లా కార్యదర్శి తాళ్లూరు వేణు ఉపాధ్యక్షులు టి జనార్ధన్ ఆర్థిక కార్యదర్శి డీకే శర్మ. ఆర్గనైజింగ్ కార్యదర్శి పిసాంబశివరావు వై కాజా మొయినుద్దీన్ పి రాజారావు కూతురు కృష్ణమూర్తి చెల్లి బాబురావు రాయల వెంకటనారాయణ. బసవరావ్. యు వెంకటేశ్వర్లు. ఆదినారాయణ హనుమంతరావు రమేష్ రమణ యాదవ్ తదితరులు పాల్గొన్నారు

# వరి ధాన్యం సేకరణ ప్రక్రియ పకడ్బందీగా నిర్వహించాలి

## రాష్ట్ర పౌరసరఫరాలు, నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి





**ప్రజాబలం మంచిర్యాల జిల్లా ప్రతినిధి అక్టోబర్ 15 :** 2025-26 ఖరీఫ్ సీజన్ వరి ధాన్యం సేకరణ ప్రక్రియ పకడ్బందీగా నిర్వహించాలని రాష్ట్ర పౌరసరఫరాలు, నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి అన్నారు. బుధవారం హైదరాబాద్ నుండి రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణ రావు, పౌరసరఫరాలు, వ్యవసాయ, రవాణా,ఎఫ్.సి.ఐ. శాఖల కమిషనర్లతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, పౌరసరఫరాలు, మార్కెటింగ్, సహకార, గ్రామీణ అభివృద్ధి, వ్యవసాయ, రవాణా,పోలీస్ శాఖల అధికారులతో ఖరీఫ్ సీజన్ వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియ పై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి మాట్లాడుతూ... రాష్ట్రంలో ఖరీఫ్ 2025-26 సీజన్ వరి ధాన్యం కొనుగోలు కొరకు అవసరమైన ఏర్పాటు చేయాలని తెలిపారు. వానాకాలంలో 66 లక్షల 80 వేల ఎకరాలలో ప్రతిపాదిత వరి సాగు జరిగిందని, దాదాపు 148 లక్షల మెట్రిక్ టన్నుల పంట దిగుబడి వచ్చే అవకాశం ఉందని, 80 లక్షల మెట్రిక్ టన్నుల అంచనా ధాన్యాన్ని కొనుగోలు చేయడం జరుగుతుందని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా 8 వేల 342 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని,రైతులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఏర్పాట్లు చేయాలని తెలిపారు. వరి ధాన్యం ఏ గ్రేడ్ రకానికి క్వింటాలుకు 2 వేల 389 రూపాయలు, సాధారణ రకానికి క్వింటాలుకు 2 వేల 369 రూపాయలుగా మద్దతు ధర నిర్ణయించడం జరిగిందని, సన్న రకం వడ్లకు మద్దతు ధరతో పాటు క్వింటాలుకు 500 రూపాయల బోనస్ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ప్రభుత్వం నిర్దేశించిన మద్దతు ధర,సన్న రకం వడ్ల బోనస్, కొనుగోలు కేంద్రాల వివరాలపై రైతులకు అవగాహన కల్పించాలని తెలిపారు. వరి ధాన్యం కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేసే సమయంలో లోతట్టు ప్రాంతాలలో ఉండకుండా చూసుకోవాలని, ప్రతి కొనుగోలు కేంద్రంలో త్రాగునీరు,నీడ ఇతర కనీస వసతులు కల్పించాలని, అవసరమైన గన్ని సంచులు, టార్పాలిన్లను అందుబాటులో ఉంచాలని, సరిపడా హమాలీలు ఉండేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. సన్న రకం,దొడ్డు రకం వరి ధాన్యాలను వేరువేరుగా కొనుగోలు చేసి నిబంధనల ప్రకారం వేరు వేరు గన్నీ సంచులలో సంబంధిత రైస్ మిల్లులకు తరలించాలని తెలిపారు. ప్యాడి క్లీనర్లు,తేమ శాతం పరికరాలు,హస్క్ రిమూవర్ లు, తూకం యంత్రాలను అందుబాటులో ఉంచాలని, తూనికలు కొలతల శాఖ అధికారులతో ధ్రువీకరించుకోవాలని తెలిపారు. వరి ధాన్యం తరలింపుకు అవసరమైన గన్నీ సంచులు సరిపడా అందుబాటులో ఉంచుకోవాలని తెలిపారు. వ్యవసాయ విస్తరణాధికారుల ఆధ్వర్యంలో హార్వెస్టర్ వాహనంలో బ్లోయర్ యాక్టివ్ మోడ్ లో ఉండి ఆర్.పి.ఎం.18- 20 ఉండేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. రైస్ మిల్లర్ల నుండి సి.ఎం.ఆర్. కు సంబంధించిన బ్యాంకు గ్యారంటీలు, ఒప్పందాలు సిద్ధం చేసుకోవాలని, కలెక్టరేట్ భవనంలో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసి రైతులకు కొనుగోలు సమయంలో తలెత్తే ఇబ్బందులపై ఫిర్యాదులు స్వీకరించాలని, హెల్ప్ లైన్ నెంబర్ ను ప్రతి కొనుగోలు కేంద్రంలో ప్రదర్శించాలని తెలిపారు. వాతావరణ సూచనలు పాటిస్తూ కొనుగోలు కేంద్రాల వద్ద అకాల వర్షాలకు దాన్యం తడవకుండా టార్పాలిన్లను ఏర్పాటు చేయాలని తెలిపారు. సంబంధిత శాఖల సమన్వయంతో ధాన్యం సేకరణ ప్రక్రియ సజావుగా సాగేలా అధికారులు పర్యవేక్షించాలని తెలిపారు. మీడియాలో వచ్చే ప్రతికూల వార్తలకు వెంటనే స్పందించాలని, రిజైండర్లు జారీ చేసి తగు చర్యలు తీసుకోవాలని తెలిపారు. రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి మాట్లాడుతూ...

గత రెండు సంవత్సరాలుగా అన్ని శాఖల సహకారంతో వరి ధాన్యం సేకరణ ప్రక్రియ ఎలాంటి ఇబ్బందులు లేకుండా నిర్వహించడం జరుగుతుందని, కనీస మద్దతు ధర చెల్లించి రైతులకు లబ్ధి చేకూర్చడం జరుగుతుందని తెలిపారు. ధాన్యం కొనుగోలుకు సంబంధించిన ప్రతి అంశాన్ని పరిగణలోకి తీసుకోవాలని, గన్ని సంచులు, టార్పాలిన్లు, రవాణా తదితర సౌకర్యాలు కల్పించాలని,పత్తి, మొక్కజొన్న, సోయా సాగు చేసిన రైతులకు కూడా కొనుగోలు సమయంలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని తెలిపారు. జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ... ప్రభుత్వ ఆదేశాల ప్రకారం జిల్లాలో కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి రైతుల వద్ద నుండి నిబంధనల మేరకు దాన్యం కొనుగోలు చేసేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. కొనుగోలు కేంద్రాలకు వచ్చే రైతులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా కనీస మౌలిక వసతులు కల్పించడంతో పాటు నిర్ణీత వ్యవధిలో చెల్లింపులు జరిగే విధంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) పి.చంద్రయ్య, జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి బ్రహ్మారావు,జిల్లా వ్యవసాయ అధికారి సురేఖ, పౌరసరఫరాల శాఖ జిల్లా మేనేజర్ శ్రీకళ,సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఆపరేషన్ సింధూర్లో పాల్గొన్న కెప్టెన్ మడికంటి కిషోర్ రెడ్డి కి సన్మానం చేసిన నున్నా రవికుమార్





**ఖమ్మం ప్రతినిధి అక్టోబర్ 15 (ప్రజాబలం)** ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలో గొల్లగూడెం వాసి కెప్టెన్ మడికంటి కిషోర్ రెడ్డినీ ఘనంగా సన్మానించిన భారతీయ జనతా పార్టీ నాయకులు .ప్రధాని నరేంద్ర మోడీ అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకున్న ఆపరేషన్ సిందూర్ విజయవంతం కావడానికి కీలక భూమిక పోషించిన వాయుసేనలో కెప్టెన్ గా పనిచేసిన ఖమ్మం జిల్లా వాసి సుదీర్ఘకాలం వాయుసేనలో పనిచేస్తూ ఉన్నత పదవులు అధిరోహించి నావల్ ఎయిర్ ఆర్మ్ గా కమీషన్డ్ ఆఫీసర్ ఎదగడం మన ఖమ్మం జిల్లాకి గర్వకారణం. విశిష్ట సేవా పురస్కారానికి నామినేట్ అయి, 2007 నుండి వాయుసేనలో కొనసాగుతూ ఉత్తమ సుప్రీం కమాండర్ గా భారత రాష్ట్రపతి చేతుల మీదుగా అవార్డు అందుకోవడం జరిగింది, ఈ సందర్భంగా వారిని భారతీయ జనతా పార్టీ జాతీయ నాయకులు తమిళనాడు కర్ణాటక రాష్ట్రాల సహా ఇంచార్జ్ పొంగులేటి సుధాకర్ రెడ్డి ఫోన్ ద్వారా మాట్లాడి అభినందనలు తెలియజేయడం జరిగింది, ఈ కార్యక్రమంలో ఖమ్మం జిల్లా బీజేపీ ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షుడు కోటమర్తి సుదర్శన్, యువ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు నల్లమాస శ్రీనివాస్,మండల నాయకులు సత్తి నాగరాజు ఉపేందర్ రెడ్డి వేగినాటి రాంబాబు మరియు ముఖ్య నాయకులు పాల్గొన్నారు

# మృతుని కుటుంబానికి బి ఆర్ ఎస్ పార్టీ మర్పల్లి మండల అధ్యక్షులు శ్రీకాంత్ రెడ్డి ఆర్థిక సహాయం



**వికారాబాద్ నియోజకవర్గం ప్రతినిధి అక్టోబర్ 15 ( ప్రజాబలం ) వికారాబాద్ జిల్లా:** మర్పల్లి / మర్పల్లి మండల పరిధిలోని లిపట్లూర్లిగ్రామానికి చెందిన లిప్యాట రమేష్ఆకస్మికంగా మరణించడం జరిగింది ఇట్టి విషయం తెలుసుకున్న బి ఆర్ ఎస్ పార్టీ మర్పల్లి మండల అధ్యక్షులు లిశ్రీకాంత్ రెడ్డివారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు మృత్యుని కుటుంబానికి లి5000/- రూపాయలులిఆర్థిక సహాయం పంపడం తో పట్లూర్ మాజీ సర్పంచ్ లిఇందిర అశోక్ గ్రామ పార్టీ అధ్యక్షులు అశోక్ మండల మైనారిటీ అధ్యక్షులు షఫీ మరియు టిఆర్ఎస్ పార్టీ నాయకులు మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి ఆర్థిక సహాయం అందించారు ఈ కార్యక్రమంలో చాపల నాగేష్, జోగిని గోపాల్, కొండయ్య వాండ్ల తిరుపతి,, వన్నల నారాయణ, ప్యాట నర్సిములు, బోయిని లాలు,కొండయ్య వాండ్ల శ్రీనివాస్ తదితరులు పాల్గొని కుటుంబ సభ్యులను పరామర్శించారు.



# సామాజిక తెలంగాణ కోసం మాట్లాడడం తప్పా?

## తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత

**హైదరాబాద్ అక్టోబర్ 5 ప్రజాబలం ప్రతినిధి::** సామాజిక తెలంగాణ కోసం మాట్లాడడం తప్పా? అని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత ప్రశ్నించారు. మాజీ సిఎం కెసిఆర్ ఫోటో లేకుండానే జాగృతి జనం బాట పేరుతో యాత్ర చేస్తానని తెలిపారు. తన దారి తాను చూసుకుంటున్నానని అన్నారు. ఈ సందర్భంగా ఆమె మీడియాతో మాట్లాడుతూ.. తమ దారులు వేరే అయినప్పుడు తన లైన్ తాను తీసుకోవడం కరెక్ట్ అని దుర్మార్గుల నుంచి చెట్టును కాపాడేందుకు తీవ్ర ప్రయత్నాలు చేశానని తెలియజేశారు. జాగృతి మొదటి నుంచి స్వతంత్రంగా పని చేసిందని, కెసిఆర్ నుంచి ఒక్క ఆలోచన తీసుకోలేదని చెప్పారు. బిఆర్ఎస్ నుంచి తన సస్పెన్షన్ కారణాలను విశ్లేషించుకున్నానని, ఏదో తప్పు మాట్లాడినట్టు చూపించి కుట్ర చేసి బయటకి పంపారని ఆవేదన వ్యక్తం చేశారు. నిజామాబాద్ నుంచి యాత్ర ప్రారంభం అవుతుందని..4 నెలల పాటు కొనసాగుతుందని కవిత పేర్కొన్నారు.

# వినియోగదారుల సంక్షేమ సంఘం నూతన కమిటీ నియామకం.

## నాణ్యత ప్రమాణాలు పాటించకపోతే ఫోరంలో కేసులు వేస్తాం.

## తెలంగాణ రాష్ట్ర వినియోగదారుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు తొగరి కరుణాకర్.



**వేములవాడ టౌన్, (ప్రజాబలం),** వినియోగదారుల సంక్షేమ సంఘం వేములవాడ నూతన కమిటీ నియామకం బుధవారం రోజున జరిగింది. ఈ సందర్భంగా వేములవాడ నియోజకవర్గ అధ్యక్షులుగా గుడిసె ప్రవీణ్, న్యాయ సలహాదారులుగా సీనియర్ న్యాయవాది బొడ్డు గంగరాజు, ఉపాధ్యక్షులుగా న్యాయవాది ముత్యం రాము గౌడ్, ప్రధాన కార్యదర్శిగా గొల్లపల్లి వేణు, కోశాధికారిగా గున్నాల నరేష్, సంయుక్త కార్యదర్శిగా దూస రాజేందర్, కార్యవర్గ సభ్యులుగా గద్దపాక గౌరీ శంకర్లను రాష్ట్ర అధ్యక్షులు తొగరి కరుణాకర్ నియామకం చేశారు. ఈ సందర్భంగా నియామక పత్రాలను గుడిసె ప్రవీణ్ కు కమిటీ సభ్యులకు అందజేయడం జరిగింది. అనంతరం వేములవాడ అధ్యక్షులు గుడిసె ప్రవీణ్ మాట్లాడుతూ వేములవాడ నియోజకవర్గంలో ఉన్న పలు సూపర్ మార్కెట్లు, సూపర్ మార్టూరు, గడువు ముగిసిన సరుకులను విక్రయించకూడదని, నాణ్యమైన వస్తువులను విక్రయించాలని తెలిపారు. అలాగే పలు పెట్రోల్ బంకులలో వినియోగదారులకు ఉండాల్సిన సౌకర్యాలు, పెట్రోల్ పోయడంలో తక్కువ ప్రామాణికతతో పోయడం వల్ల వినియోగదారులను మోసం చేసినట్లే అవుతుందన్నారు. ఇతరత్రా వ్యాపార నిర్వాహకులు నకిలీవస్తులు విక్రయించకుండా, నాణ్యమైన వస్తువులనే ప్రజలకు అమ్మాలని సూచించారు. నాణ్యత ప్రమాణాలు లేనివి విక్రయించినట్లయితే సంబంధిత అధికారుల దృష్టికి తీసుకువెళ్లి తగిన చర్యలు తీసుకునేలా ఉద్యమం చేస్తామని తెలిపారు. అలాగే ఎవరైనా వస్త్ర వ్యాపారులు ప్రభుత్వ అనుమతులు లేకుండా ఆఫర్లు, లక్కీ స్కీములు పెట్టి వినియోగదారులను మోసం చేసినట్లు మా దృష్టికి వస్తే తక్షణమే స్పందించి తగిన శాఖా పరమైన చర్యలు తీసుకునే విధంగా ఉద్యమిస్తామని పేర్కొన్నారు. బంగారం విక్రయదారులు ధరలు పెరుగుతున్న తరుణంలో ఎప్పటి రేటు అప్పుడే నిర్ణయించి వినియోగదారునికి విక్రయించాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో వినియోగదారుల సంక్షేమ సంఘం తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు తొగరి కరుణాకర్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నిమ్మ శెట్టి రాజు, రాష్ట్ర కోశాధికారి నందగిరి చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీలకు ఎంపికైన వేములవాడ మైనార్టీ గురుకుల విద్యార్థి.



**వేములవాడ టౌన్, (ప్రజాబలం),** వేములవాడ పట్టణంలోని మైనార్టీ గురుకుల పాఠశాల మరియు కళాశాల కు చెందిన రోమల శ్యాం కుమార్ ఇంటర్ మొదటి సంవత్సరం చదువుతున్నాడు ఈ నెలలో అనగా 12/10/2025 రోజున జరిగిన ఉమ్మడి కరీంనగర్ జిల్లాస్థాయి ఎస్ జి ఎఫ్ అండర్ 17 ఇయర్స్ రాజన్న సిరిసిల్ల జిల్లా కొదురుపాక లో జరిగిన టోర్నమెంట్ కం సెలక్షన్లలో అత్యంత ప్రతిభ కనబరిచి తన జట్టును జిల్లా స్థాయిలో రెండవ స్థానంలో నిల్పడంలో అత్యంత కీలక పాత్ర పోషించి ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయి పోటీలకు రోమాల శ్యాం కుమార్ ఎంపికైనట్లు ప్రిన్సిపల్ లక్ష్మీనారాయణ తెలిపారు. ఈనెల 16వ తేదీ నుండి 18వ తేదీ వరకు పటాన్చెరువు సంగారెడ్డి జిల్లాలో జరిగే రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీలకు ప్రాతినిధ్యం వహిస్తున్నట్లు పిఈటి షాబానా, ఫిజికల్ డైరెక్టర్ అక్కనపల్లి దేవయ్యలు తెలిపారు. రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీలకు విద్యార్థి ఎంపిక కావడం పట్ల మైనార్టీ గురుకుల విద్యాలయం అధ్యాపక బృందం మరియు పాఠశాల ఉపాధ్యాయ, ఉపాధ్యాయేతర సిబ్బంది హర్షం వ్యక్తం చేశారు.

## క్యాట్ ఫలితాలలో శ్రీ చైతన్య స్కూల్ విద్యార్థులు ప్రతిభ




**వేములవాడ (ప్రజాబలం దినపత్రిక) అక్టోబర్ - 15**రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించిన క్యాట్ పరీక్షల్లో వేములవాడకు చెందిన శ్రీ చైతన్య స్కూల్ విద్యార్థులు తమ ప్రతిపను చాటి క్యాట్ సెకండ్ లెవెల్ కి సెలెక్ట్ అయ్యారు. ఈ సందర్భంగా చైతన్య స్కూల్ ప్రిన్సిపాల్ సుదేష్ కుమారి మాట్లాడుతూ మా పాఠశాల విద్యార్థులు రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించిన క్యాట్ ఫలితాల్లో ఉత్తీర్ణత సాధించడం పాఠశాలకే గర్వకరణం అని విద్యార్థుల ప్రతిభ ముందుకు సాగేందుకు అన్ని విధాల వారికి సహకరిస్తామని వారన్నారు. ఈ కార్యక్రమంలో ఏజీఎం ముద్రకోలా రాజు, కోఆర్డినేటర్ ప్రవీణ్, డీన్ అంజయ్య, అరుణ్, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## హుస్నాబాద్ లో బ్లాక్ కాంగ్రెస్ ముఖ్య కార్యకర్తల సమావేశం

## పాల్గొన్న ఏఐసీసీ పరిశీలకురాలు జ్యోతి రాథోలే, మంత్రి పొన్నం ప్రభాకర్

హైదరాబాద్ కు చెందిన ఐపీఎస్ అధికారి పురాన్ ఉన్నత అధికారుల వేధింపులు భరించలేక ఆత్మహత్య చేసుకున్నారు. మృతుడి భార్య ఐఏఎస్ అధికారిని మృతదేహం మార్చురీ లో ఉంచి వారం రోజులుగా న్యాయం కోసం పోరాటం చేస్తున్న కేంద్ర ప్రభుత్వం స్పందించకపోవడం విచారకరమని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. బుధవారం నాడు అయన హుస్నాబాద్ లో జరిగిన బ్లాక్ కాంగ్రెస్ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఏఐసిసి పరిశీలకురాలు జ్యోతి రాథోలే తో కలిసి పాల్గొన్నారు.

మంత్రి మాట్లాడుతూ ఎనిమిది మంది అధికారుల పేర్లు రాసి ఆత్మహత్య చేసుకుంటే కంటి తుడుపు చర్యగా కేవలం రాష్ట డిజిపిని మాత్రమే తొలగించారు. బిఆర్ఎస్, బిజెపి కలిసి జూబ్లీహిల్స్ ఎన్నికల్లో ఓట్లు గల్లంతు చేసే సన్నాహానికి పాల్పడుతున్నారు, దీనిపై ఎన్నికల కమిషన్ కు ఫిర్యాదు చేస్తాం. ఎవరు ఎన్ని కుట్రలు చేసినా జూబ్లీహిల్స్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయం సాధిస్తుంది. రాజకీయ లబ్ధి కోసం కేటీఆర్, హరీష్ రావు బిఆర్ఎస్ అభ్యర్థి సునీతను ఎన్నికల ప్రచారంలో కన్నీరు కారుపిస్తూ ప్రచారం చేయిస్తున్నారని అన్నారు.

# రాజన్న ఆలయంలో రాతి కట్టడాలే నిర్మించాలి.

# చారిత్రక కట్టడాలకు... నిలయం రాజన్న

## అభివృద్ధిలో భాగంగా... కాంక్రీట్, సిమెంటు కట్టడాలు వాడితే సహించేది లేదు.

## భక్తుల మనోభావాలకు భంగం కలిగించవద్దు.

## శైలజ రామయ్యర్ కు వినతిపత్రం అందించిన బీఆర్ఎస్ పట్టణ శాఖ.



**వేములవాడ టౌన్, (ప్రజాబలం),** సుప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి సన్నిధిలో జరుగుతున్న అభివృద్ధిలో భాగంగా ఇప్పుడు నిర్మించే నిర్మాణాలన్నీ రాతి కట్టడంలో మాత్రమే ఉండాలని, సిమెంట్ కాంక్రీట్ కట్టడాలు ఉంటే ఆలయ చరిత్రకు భంగం కలగడమే కాకుండా, సుదూర ప్రాంతాల నుండి వచ్చే భక్తుల మనోభావాలకు భంగం కలిగించిన వారు అవుతారని వేములవాడ బి.ఆర్.ఎస్ పట్టణ శాఖ పేర్కొంది. ఇందులో భాగంగా బుధవారం ప్రిన్సిపల్ సెక్రెటరీ శైలజ రామయ్యర్ కు వినతిపత్రం అందించారు. అనంతరం బి ఆర్ ఎస్ శ్రేణులు మాట్లాడుతూ యాదాద్రి పుణ్యక్షేత్రం తరహాలోనే, రాజన్న క్షేత్రంలో కూడా కృష్ణ శిలలు నల్ల రాతి కట్టడాలు వాడాలని ఈ విధంగా కట్టడాలు నిర్మిస్తే వచ్చే భక్తులకు ఆలయంలో ఎంతో హాల్లాదకరమైన వాతావరణం ఏర్పడుతుందని, భక్తి భావం పెంపొందుతుందన్నారు. స్థానిక ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ మీడియాలో ఇటీవల మాట్లాడుతూ 60 నుంచి 70 పిల్లర్లు సిమెంటు, కాంక్రీట్ తో కూడిన కట్టడాలు నిర్మిస్తామని అంటున్నారని, దీనివల్ల ఆలయ ప్రాశస్త్యం చరిత్ర దెబ్బ తినడమే కాకుండా భక్తుల మనోభావాలను దెబ్బతీసిన వారు అవుతారని, ఆలయంలో మాత్రం రాతి కట్టడాలు నిర్మించాలని బి ఆర్ ఎస్ పార్టీ తరఫున డిమాండ్ చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు మాజీ కౌన్సిలర్ విమర్శెట్టి విజయ్, మారం కుమార్, సిరిగిరి చందు, జోగిని శంకర్, గోలి మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# రాజన్న ఆలయ అభివృద్ధి కి మద్దతుగా హైకోర్టులో కేవియట్ పిటిషన్ దాఖలు.



**వేములవాడ టౌన్, (ప్రజాబలం),** దక్షిణ కాశీగా ప్రసిద్ధి పొందిన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయ పునర్నిర్మాణం, అభివృద్ధి పనులు చట్టబద్ధంగా, భక్తుల సౌకర్యార్థం జరుగుతున్నాయని తెలుపుతూ ఎవరు ఈ పనులను అడ్డుకునేందుకు కోర్టును ఆశ్రయించిన ముందుగా తమ వాదనలు వినిపించే అవకాశం కల్పించాలన్న అభ్యర్థనతో హైకోర్టులో కేవియట్ పిటిషన్ దాఖలు చేయబడింది. ఈ కేవియట్ పిటిషన్ ను వోజ్జల వంశీకృష్ణ దాఖలు చేయగా, ఆయన తరపున సీనియర్ హైకోర్టు న్యాయవాది వేములవాడ నివాసి తీగల రాంప్రసాద్ గౌడ్ వ్యవహరిస్తున్నారు.

వేములవాడ రాజన్న ఆలయం అభివృద్ధి, పునరుద్ధరణ కార్యక్రమాలు దేవాదాయ ధర్మాదాయ శాఖ పర్యవేక్షణలో జరుగుతున్నాయని, ఇట్టి పనులు ఆలయ విస్తరణ, భక్తులకు సౌకర్యాల పెంపు, మరియు భక్తుల సౌలభ్యం దృష్ట్యా అవసరమని వంశీకృష్ణ తెలిపారు. అలాగే ఆలయ పునరుద్ధరణ సమయంలో ఉత్సవమూర్తులను శ్రీ భీమేశ్వర స్వామి ఆలయానికి తాత్కాలికంగా తరలించడం, ఆగమ శాస్త్ర ప్రకారంగా సముచిత మేనని, ఈ నిర్ణయం భక్తుల విశ్వాసాన్ని కాపాడే దిశగా ఉందని ఆయన పేర్కొన్నారు.

ఈ సందర్భంగా వోజ్జల వంశీకృష్ణ మాట్లాడుతూ కొంతమంది వ్యక్తులు భక్తులను తప్పుదోవ పట్టిస్తూ అభివృద్ధి పనులను అడ్డుకునే ప్రయత్నాలు చేస్తున్నారని, రాజన్న భక్తుల శ్రేయస్సు కోసం జరుగుతున్న ఈ అభివృద్ధి పనులు సాఫీగా కొనసాగడానికి కేవియట్ పిటీషన్ దాఖలు చేశామని, ఎవరైనా రాజన్న ఆలయ అభివృద్ధిని కి వ్యతిరేకంగా కోర్టుకు వెళితే, మాకు వినిపించే అవకాశం లభించాలని మాత్రమే మా ఉద్దేశం అని తెలిపారు.

ఈ కేవియట్ పిటిషన్ దాఖలతో భవిష్యత్తులో ఎవరు ఆలయ అభివృద్ధి పనులను సవాల్ చేస్తూ హైకోర్టులో పిటిషన్ వేస్తే కోర్టు ముందుగా వోజ్జల వంశీకృష్ణకు నోటీసు జారీ చేసి, ఆయన వాదనలు విన్న తర్వాత ఎటువంటి ఉత్తర్వులు జారీ చేయవలసి ఉంటుంది.

## బీసీ రిజర్వేషన్ల కోసం రాజ్యాంగ సవరణ చేయాలి

## తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు మేకపోతుల నరేందర్ గౌడ్



**హైదరాబాద్ అక్టోబర్ 15 ప్రజాబలం ప్రతినిధి:** విద్యా, ఉద్యోగ, స్థానిక ఎన్నికలలో 42 శాతం రిజర్వేషన్లను అమలు చేసి 9వ షెడ్యూల్లో అమలు చేసి పార్లమెంట్ లో రాజ్యాంగ సవరణ చేయాలని ఓబీసీ మేధావుల ఫోరం వ్యవస్థాపక చైర్మెన్ ఆళ్ల రామకృష్ణ, తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు మేకపోతుల నరేందర్ గౌడ్ డిమాండ్ చేశారు. బషీర్ బాగ్ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. బీజేపీ, కాంగ్రెస్ జాతీయ పార్టీలు అన్నిటితో మద్దతు కూడగట్టి భారత రాజ్యాంగాన్నీ సవరించే విధంగా కృషి చేయాలన్నారు.రాష్ట్ర ప్రభుత్వం సుప్రీంకోర్టును ఆశ్రయించినప్పటికీ రాష్ట్ర హై కోర్టు స్టే విధించడం సరికాదన్నారు.మహారాష్ట్ర, బీహార్, కర్ణాటక, మద్రాస్ హైకోర్టులు ఇచ్చిన తీర్పులు ఇక్కడ అవగత మవుతున్నాయి స్పష్టం చేశారు. తమిళనాడు రిజర్వేషన్లు 9వ షెడ్యూల్ చేర్చారని గుర్తు చేశారు. రిజర్వేషన్లను పార్లమెంట్ లో సమావేశపరిచి లోకసభ, రాజ్యసభ ల్లో బిల్లును పాస్ చేసి రాష్ట్రపతితో సంతకం చేపట్టి అమలు చేపట్టాలన్నారు.. ఈ సందర్భంగా కార్య చరణ ప్రణాలికను ప్రకటించారు. 23-10-2025,రోజున రాజ్ భవన్ ముట్టడి,25-10-2025, ప్రజా సంఘాలు, బీసీ సంఘాలు, ఎస్సీ. ఎస్టి,సంఘాలతో భవిష్యత్తు కార్యాచరణ, ప్రణాళిక,కోసం రౌండ్ టేబుల్ సమావేశం,26-10-2025,ఉస్మానియా విశ్వవిద్యాలయం ఆర్ట్స్ కళాశాల ముందు ప్రదర్శన,28-10-2025 న రాష్ట్ర బీజేపీ కార్యాలయం ముట్టడి, కేంద్ర మంత్రుల ఇళ్ల ముట్టడి కార్యక్రమం,తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో పెద్దఎత్తున చేపడుతామన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎర్ర శ్రీహరి గౌడ్, గిరగాని భిక్షపతి, కడబోయిన మల్లేష్ యాదవ్ రాష్ట్ర కార్యదర్శి, ఎర్రం సంజీవ రాష్ట్ర కార్యదర్శి, దొంగ్లి శ్రీనివాస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు,పులియ గారి సరితా అంబాదాస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు, జ్యోతి గౌడ్ మహిళ కార్యదర్శి, సంతోషి మాత బీసీ మహిళా సంఘం రాష్ట్ర అధికార ప్రతినిధి కలల్ నర్సింలు గౌడ్ బీసీ సంక్షేమ సంఘ%శీ% రాష్ట్ర నాయకులు తదితరులు పాల్గొన్నారు

Edited ,Printed Published & Owned by A.SRAVANTHI ,Printed at: SRAVANTHI ENTER PRISES 1-9-18/A,Ramnagar,Hyderabad - 500020, T.S
and Published at 5-2-518,Osmangunj ,Risala Abdulla,Hyderabad -95 Editor; A.SRAVANTHI, RNI NO ; TELTEL/2005/16755 Cell ; 92921 04449
Email;prajaabalamnews@gmail.com